VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★ ★ ★ Regd No. 203

విశాలాంధ్ర

203922

సంపు. 22 సంచిక 146 | విజయవాడ 10—8—72 గురువారం | 6 పేజీలు 15 పై.

విశాలాంధ్ర

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4_70	రు. 5_00
3 నెలలకు	14_00	15_00
6 నెలలకు	28_20	30_00
సంవత్సరమునకు	56_40	60_00

దినపత్రిక 15 పైసలు
ఆదివారంసంచిక 20 పైసలు
చందా వివరాలు

స్వాతంత్ర్యయోధుల పింఛను పథకంక్రింద 75వేల దరఖాస్తులు

న్యూఢిల్లీ, ఆగస్టు 9

స్వాతంత్ర్యయోధుల పింఛనుపథకంక్రింద ఇంతవరకు 75 వేల దరఖాస్తులు వచ్చాయని నేడు లోక్‌సభలో హోంశాఖస్టేట్ మంత్రి శ్రీ కె. సి పంత్ తెలియచేశారు.

ఇందులో 2500 దరఖాస్తులను ఇంతవరకు ఆమోదించటంజరిగిందని ఆయన చెప్పారు.

అనావృష్టిదుర్భిక్షకరువునివారణచర్యలకు అధికతరప్రాధాన్యత

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు విజ్ఞప్తి

ధరల అదుపుకు ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 9

ధరల పెరుగుదలను అరికట్టేందుకు, అనావృష్టి పరిస్థితులను నివారించేందుకు అధికతర ప్రాధాన్యతను యివ్వాలని, భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆహార ధాన్యాల, కాయధాన్యాల, పంచదార, ఖాద్యతైలాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

అధిక ధరలు, అనావృష్టి సమస్యలపై ఐక్య కార్యాచరణకు పూనుకోవలసిందిగా అన్ని వామపక్ష, ప్రజాతంత్ర పార్టీలకు, శక్తులకు పిలుపు యిచ్చారు.

శ్రీ రాజేశ్వరరావు నిన్న విడుదల చేసిన ప్రకటనలో యింకా యీ విధంగా తెలియ చేశారు:

ఇప్పటికే దుర్భర జీవన పరిస్థితులతో సతమతమవుతున్న సామాన్య మానవుడు, అత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో మరింత క్రుంగిపోతున్నాడు. ఈ ధరల పెరుగుదల జాతీయ ఆర్థిక వ్యవస్థకే తీవ్ర ప్రమాదంగా పరిణమిస్తున్నది

ఈ ద్రవ్యోల్బణ పరిస్థితులు యాదృచ్ఛికంగా జరిగిన పేమీ కావు. అత్యవసర వినిమయ వస్తువుల ఉత్పత్తిని తమ అదుపులో పెట్టుకున్న గుత్త పెట్టుబడిదారులను నిరోధించేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోక పోయిన దుష్ఫలితంగానే ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉత్పత్తి పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా లోటు బడ్జెట్ విధానాన్ని అనుసరించడం మూలంగానే ఈ ద్రవ్యోల్బణ పరిస్థితుల ప్రమాదం ఏర్పడింది

వ్యాంకులనుఅవలంబిస్తున్న గుత్తపెట్టుబడిదారీ, భూస్వామ్య అనుకూల పరపతి విధానం మూలంగానూ, ప్రభుత్వం అనుసరిస్తున్న లోటు బడ్జెట్ విధానం ఫలితంగానూ చట్టావ్యాపారులనిరాటంకంగా రంగంలోకిప్రవేశించారు వీరిపైకూడాప్రభుత్వంకావాలనేఎలాంటి చర్యలు తీసుకోలేదు ధరల పెరుగుదల, అనేక రాష్ట్రాలలో కరువుపరిస్థితులలో ఇప్పటికే తీవ్రంగా పరిణమించిన పరిస్థితులు వీటితో మరింత తీవ్రతరమయ్యాయి

తన వినాశకర విధానానికి ప్రభుత్వం వెంటనే స్వస్తిచెప్పి ద్రవ్యోల్బణ పరిస్థితులను అరికట్టేందుకు, అనావృష్టి ఫలితంగా ఏర్పడిన సమస్యలను పరిష్కరించేందుకు అధిక ప్రాముఖ్యత యివ్వాలి. ఇందుకుగాను ప్రభుత్వం వెంటనే యీ క్రింది చర్యలు చేపట్టాలి:

ఆహార ధాన్యాలు, పంచదార, కాయధాన్యాలు, ఖాద్యతైలాలు వగైరా టోకు వ్యాపారాన్ని వెంటనే జాతీయం చేసి పై వస్తువులను, బట్టలను ప్రభుత్వ అధీనంలోని సహకార చౌకడిపోల ద్వారా అమ్మించాలి పట్టణ ప్రాంతాల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ చౌక డిపోలద్వారా పై వస్తువులను అమ్మించాలి.

పంచదార, జౌళి మిల్లులను జాతీయం చేయాలి

దొంగడబ్బును వెలికి తీసేందుకు తీవ్రమైన చర్యలు తీసుకోవాలి. వంద రూపాయల నోట్లు, అంతకంటే పెద్ద నోట్ల చలామణీని రద్దు చేయాలి

రిజర్వుబ్యాంక్, తదితరజాతీయబ్యాంకులు ఉత్పత్తి పెంపుదలకు అనుగుణమైన పరపతి విధానాన్ని అవలంబించాలి.

కరువు బాధిత ప్రాంతాలకు వెంటనే ఆహార ధాన్యాలను తదితర అత్యవసరవస్తువులను పంపించి ప్రభుత్వ సంస్థల ద్వారా వాటిని ప్రజలకు సరఫరా చేయాలి.

కరువు పరిస్థితి ఉన్న ప్రాంతాల్లో పన్నులు, అప్పులు వసూళ్లను ఆపాలి

కరువు నివారణ సహాయక కార్యక్రమాలను వెంటనే ప్రారంభించి వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు ఉపాధి పొకర్యాలు కల్పించాలి

కరువు ప్రమాదాన్ని శాశ్వతంగా తొలగించేందుకు దీర్ఘకాల ఇరిగేషన్ కార్యక్రమాలను రూపొందించాలి.

వామపక్ష ప్రజాతంత్ర పక్షాలకు విజ్ఞప్తి

ద్రవ్యోల్బణం, కరువు పరిస్థితుల సమస్యపై అన్ని వామపక్ష, ప్రజాతంత్ర పార్టీల సమైక్యపై సంయుక్త కార్యాచరణ ప్రారంభించాలని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.



విజయవాడలో

అగ్నిప్రమాద బాధితులకు దుప్పట్ల పంపిణీ

కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ రాజశేఖరరెడ్డిచే కార్యక్రమం ప్రారంభం

విజయవాడ, ఆగస్టు 9

విజయవాడలో అగ్ని ప్రమాదాలకు గురైనవారికి దుప్పట్లను అందజేసే సహాయ కార్యక్రమాన్ని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యులు శ్రీ నీలం రాజశేఖరరెడ్డి ఆగస్టు 7 వ తేదీన ప్రారంభించారు.

పట్టణ కమ్యూనిస్టు సమితి 36 వ వార్డులో యీ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

ఈ సందర్భంగా జరిగిన సభకు పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ చెన్ను తిరుమలరావు అధ్యక్షత వహించారు

శ్రీ రాజశేఖరరెడ్డి ప్రసంగిస్తూ విజయవాడలో పేదప్రజలు నివసించే ప్రాంతాలలో కనీస అవసరాలు కూడ లేకపోవటం శోచనీయమైన విషయమని అన్నారు

పేద ప్రజలు, కమ్యూనిస్టుపార్టీ ఆందోళన జరిపిన ఫలితంగానే అగ్ని ప్రమాదాలకు గురైన వారికి ప్రభుత్వం సిమెంట్ రేకులు యిచ్చేందుకు నిర్ణయించిందన్నారు

ఒక్క సోషలిస్టు సమాజంలో మాత్రమే ప్రజలకు ఏ విధమైన కష్టాలు ఉండవు నోషలిజాన్ని సాధించాలంటే ఎన్నో కష్టాలతో కూడిన దీర్ఘకాలిక పోరాటం జరపాలి అని ఆయన పిలుపు యిచ్చారు

నాయుడుపేటలో అగ్నిప్రమాదానికి గురైన

మిగతా 2వ పేజీలో)

రాజమండ్రి మున్సిపాల్టీకి అప్పు

మంత్రి మాణిక్యరావు హామీ

రాజమండ్రి, ఆగస్టు 9

మంచినీటి సరఫరా పథకాలను పూర్తి చేయడానికి అవసరమైన డబ్బు అప్పుగా రాజమండ్రి మున్సిపాలిటీకి రాష్ట్రప్రభుత్వం అందచేస్తుందని మునిసిపల్ పాలనాశాఖ మంత్రి శ్రీ మాణిక్యరావు నేడిక్కడ చెప్పారు.

తనకు జరిగిన సన్మానసభలో మాట్లాడుతూ ఆయన పై విధంగా హామీ ఇచ్చారు

అయితే రాజమండ్రి మునిసిపాలిటీ పన్నులను వసూలు చేయకపోతే, అది తన ఆదాయాలను పెంచుకోలేదని అయనన్నాడు.

రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలు మంచినీటి సరఫరా పథకాలను మూడేళ్ళలోగా పూర్తిచేయటం జరుగుతుందని, అందుకు దాదాపు రు. 20 కోట్లు ఖర్చు అవుతుందని మంత్రి మాణిక్యరావు అన్నారు.

స్థానిక సంస్థల ఆర్థిక పరిస్థితిని బాగుపరచేందుకు రు. 3. కోట్ల 22 లక్షలతో 22 పథకాలను రూపొందించామని చెబుతూ స్థానిక సంస్థల అధికారుల వైఖరిలో మార్పు రాకపోతే పథకాలు జయప్రదంగా అమలు జరుగబడవని ఆయన చెప్పారు.

గాంధీపురం, ప్రకాశంనగర్, స్వరాజ్‌నగర్‌లను కూడా రాజమండ్రి మునిసిపాలిటీలో చేర్చుకోకపోతే ఆ మునిసిపాలిటీ ఆర్థిక పరిస్థితి బాగుపడదని [illegible] అన్నారు.

ఆగస్టు 14 న అసెంబ్లీ సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 9

ఆగస్టు 3 వ తేదీన నిరవధికంగా వాయిదా పడిన ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆగస్టు 14 వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు తిరిగి సమావేశ మవుతుంది. శాసనమండలి సమావేశం కూడా అదేరోజు ప్రారంభ మవుతుంది

స్వాతంత్ర్యదిన రజతోత్సవాలను జరుపుకునేందుకు శాసనమండలి, శాసనసభల సంయుక్త సమావేశం 14వతేదీ అర్ధరాత్రి 12 గంటలకు అసెంబ్లీ భవనంలో జరుగుతుంది.

ప్రాంతీయ భాషలలో యు. పి. యస్. సి. పరీక్షలు

న్యూఢిల్లీ, ఆగస్టు 9

యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షలలో బాగా అభివృద్ధి చెందిన ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టే అవకాశంపై న్యాయ మంత్రిత్వశాఖతో హోంమంత్రిత్వశాఖ సంప్రదిస్తున్నది.

ఈ సమాచారాన్ని లోక్‌సభలో హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ రామనివాస్ మిర్ధా తెలియజేస్తూ పార్లమెంటు తీర్మానంప్రకారం ఇంతవరకు యు. పి. ఎస్. సి పరీక్షలలో ప్రాంతీయ భాషలను ప్రవేశ పెట్టటం సాధ్యం కాలేదన్నారు. కొన్ని రాష్ట్రాలలో ప్రాంతీయ భాషలను హైయ్యర్ -ఎడ్యుకేషన్‌లో కూడా ప్రవేశపెట్టకపోవడమే యిందుకు కారణమన్నారు.

కొత్త యత్నం



దశలవారీగా ఆకాశవాణిని పునర్వ్యవస్థీకరించాలన్న విషయం పరిశీలనలో వుందని కేంద్ర సమాచార - బ్రాడ్‌కాస్టింగ్ శాఖామంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ అన్నారు.

—నేషనల్ హెరాల్డ్ సౌజన్యంతో

ఉత్తర ప్రదేశ్ గ్రామంలో 10 మంది హరిజనుల సజీవ దహనం

లోక్‌సభలో సభ్యుల ఆగ్రహావేశాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 9

మొరదాబాద్ జిల్లా మాచారియా గ్రామంలో మే 11 వ తేదీన 10 మంది హరిజన మహిళలను, పిల్లలను సజీవంగా దహనం చేసిన ఘటనపై ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రకటన పట్ల నేడు లోక్‌సభ సభ్యులు తీవ్ర ఆగ్రహావేశాలను ప్రకటించారు.

ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన తప్పుదారి పట్టించేదిగా వున్నదని సభ్యులు అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రకటనను లోక్‌సభలో హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ రామ్‌నివాస్‌మిర్ధా తెలియచేసినప్పుడు కాంగ్రెసు సభ్యుల శ్రీ.బి. పి మౌర్య ఆ ప్రకటనను సవాల్ చేశారు రాష్ట్ర ప్రభుత్వ ప్రకటనసరైనదైనా తను చెప్పేది అబద్ధమైనా రాజీనామా చేసేందుకు సిద్ధమేనని శ్రీ మౌర్య అన్నారు రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన పూర్తిగా తప్పుదారి పట్టించేదిగా వుందన్నారు

శ్రీ మిర్ధా ఒక ప్రకటన చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుండి అందిన సమాచారాన్ని ఉటంకించారు. హరిజనులు ఎక్కువగా నివసించే గ్రామంలో యాదృచ్ఛికంగా జరిగిన అగ్నిప్రమాదంలో ఒక అబ్బాయి, ముగ్గురు బాలికలు చనిపోయారని. గాయాలతో మరో యువతి ఆస్పత్రిలో చనిపోయిందని మంత్రి అన్నారు.

అగ్ని ప్రమాదానికి లోనైన వారికి వెంటనే ఎక్స్‌గ్రేషియో చెల్లించడం జరిగిందని, వారు ఇండ్లు కట్టుకొనేందుకు కూడ రాష్ట్రప్రభుత్వం సహాయం చేసిందన్నారు.

శ్రీ మిర్ధా ప్రకటనను జనసంఘ సభ్యులు కచ్వాయ్ కూడ సవాల్ చేస్తూ వాస్తవాన్ని తెలుసుకునేందుకు కేంద్రం దర్యాప్తు జరిపించాలని కోరారు. మంత్రి సమాచారాన్ని దాచిపెడుతున్నారనికూడ ఆయన విమర్శించారు.

ఈ ఘటనపై విభ్రాంతిగొలిపే సమాచారాన్ని తెలియజేస్తానని చెప్పిన శ్రీ బూటాసింగ్ (కాం) కు స్పీకర్ అనుమతివ్వలేదు. ప్రభుత్వాన్ని ప్రశ్నలు అడగవలసినవారి జాబితాలో శ్రీ బూటాసింగ్ పేరు లేదని అందువల్ల ఆయను అనుమతివ్వటంలేదని స్పీకర్ శ్రీ థిల్లాన్ ప్రకటించారు.

కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం తప్పుడు

(మిగతా 2వ పేజీలో)

వీరనగరం

హానోయ్, ఆగస్టు 9

ఉత్తర వియత్నాం అంతటా హైఫాంగ్ "వీర నగరం"గా ప్రఖ్యాతి చెందింది అని టాస్ విలేకరి పెట్రోవ్ వ్రాస్తున్నారు.

ఈ నెలలో నగరంపై రెండు అమెరికా విమానాలను కూల్చివేసిన ఘటనను ఆయన వివరించారు "హైఫాంగ్ పౌరుల ప్రతిఘటనా చాకచక్యం. ఆ సాహసం, ఆ స్పర్ధ నిశ్చయాలు. పోరాటం, ఉత్పత్తుల్లో నిమగ్నమైన దేశ ప్రజలకు ఆదర్శమైనాయి" అని తెలిపారు. ఈ రోజుల్లో హైఫాంగ్ వెళ్ళినవారెవరైనా అమెరికా సైనిక సిబ్బంది ఆటవిక ఘోరాలను. నేరాలను చూడవచ్చు కూలిపోయిన ఇళ్ళు, పేలిపోయిన స్కూళ్ళు, ధ్వంసమైన ఆస్పత్రులు, ఆర్థిక కేంద్రాలు. ఉత్తర వియత్నాంలోకెల్లా పెద్ద రేవు నగరమైన హైఫాంగ్‌లో మందు పాతరలు వేశారు కాని అటువంటి పరిస్థితుల్లో కూడా ఆ 'వీరనగరం' తన ప్రజల సాధారణ జీవితాన్ని రక్షించుకుంటోందని పెట్రోవ్ వ్రాశారు.

కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సమావేశం

ఆగస్టు 24 నుంచి 28 వరకు

న్యూఢిల్లీ, ఆగస్టు 9

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి ఢిల్లీలో ఈ నెల 24 నుంచి 28 వరకు సమావేశమవుతుంది కార్యవర్గ సమావేశం ఆగస్టు 18 నుంచి 22 వరకు జరుగుతుంది.

అలీనదేశాల విదేశాంగ మంత్రుల సభ ప్రారంభం

దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వ ప్రాతినిధ్యం నిర్ణయం వాయిదా

జార్జిటౌన్, అగస్టు 9

దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వ ప్రతినిధులకు పూర్తి సభ్యత్వ స్థానం ఇచ్చే "వివాదాస్పదమైన" సమస్యను [illegible] ప్రారంభంలోనే చర్చించింది.

దాదాపు 81 దేశాల మహాసభ ఈ చర్చ [illegible] ఇప్పటివరకు [illegible] ప్రభుత్వాన్ని గుర్తించిన [illegible] యుగోస్లావియా, [illegible] ప్రతినిధులు ప్రసంగించారు. [illegible] ప్రతినిధుల [illegible] పూర్తి సభ్యుల స్థాయికి పెంచాలని [illegible] హాంకాంగ్ టిస్సాన్ [illegible] ప్రభుత్వ ప్రతినిధివర్గం [illegible] జరుగుతూంటున్నది [illegible] గించలేదు.

ఈ ప్రతినిధులకు పూర్తి సభ్యత్వస్థాయి ఇచ్చేందుకు సింగపూర్,మలేషియా, ఇండోనేషియాలు తీవ్ర వ్యతిరేకత తెలిపాయి.

భారత్ వైఖరి

నిన్నటి సభలో వియత్నాంపై తన వైఖరిని భారత్ ప్రకటించలేదు. దీనిపై భారత్ విధానం అందరికీ తెలిసినదే. ఇక్కడి అన్నటిని [illegible] అభిప్రాయం బట్టి భారత్ వ్యవహరిస్తుంది.

అంతకు ముందు బహరిన్, 'యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్' (పర్షియా జలసంధి రాజ్యాల సమాఖ్య) ను సభ్యులుగా మహాసభ చేర్చుకుంది. ఒమాన్‌సుల్తానేట్‌కు పరి

(మిగతా 2 వ పేజీలో)

మైత్రీ ఒప్పందం ప్రాశస్త్యత

—శ్రీమతి గాంధీ

న్యూఢిల్లీ, ఆగస్టు 8

భారతదేశం అత్యంత క్లిష్ట సమస్యలను ఎదుర్కొంటున్న సమయంలో భారత-సోవియట్‌మైత్రీ ఒప్పందంపై సంతకాలు జరిగాయని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ తెలియ చేశారు.

భారత - సోవియట్ మైత్రీ ఒప్పందం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా "టాస్" విలేకరికి యిచ్చిన ఇంటర్వ్యూలో శ్రీమతి గాంధీ పై విధంగా తెలియచేశారు.

ప్రస్తుతం సంబంధాలు తొలగిపోయాయని,ఉపఖండంలో శాంతియుత పునర్నిర్మాణానికి దేశం కృషిచేయవలసి వుందని శ్రీమతి గాంధీ అన్నారు.

ఆర్థిక, సాంకేతిక రంగాలలో భారతదేశం సాధించిన అభివృద్ధి సోవియట్ యూనియన్‌తో వాణిజ్య, సాంస్కృతిక సంబంధాల విస్తృతం సాధనానికి అవకాశాలను కల్పించిందని అన్నారు. భారత-సోవియట్ మైత్రీ ఒప్పందం ఈ సంబంధాలు మరింత మెరుగుపడడానికి దోహదపడిందని అన్నారు.

భారత - సోవియట్ స్నేహసహకారాలు మరింత పటిష్టం కాగలవని, అవి మిగతా ప్రపంచానికి ప్రయోజనాలను చేకూర్చగల ఆకాంక్షను శ్రీమతిగాంధీ వ్యక్తపరిచారు,

సోవియట్ - భారత్ స్నేహ సహకారాలలో నూతన దశ

మైత్రీ ఒప్పంద వార్షికోత్సవం సందర్భంగా సోవియట్ నాయకుల సందేశాలు

మాస్కో, ఆగస్టు 9

భారత-సోవియట్ మైత్రీ ఒప్పందం ఆసియాలోనూ, ప్రపంచ వ్యాపితంగానూ శాంతిని సుస్థిరం చేయడంలో ముఖ్యమైన అంశం అని సోవియట్ నాయకులు మైత్రీ ఒప్పందం వార్షికోత్సవాల సందర్భంగా యిచ్చిన సందేశాలలో నేడు అభిభాషించారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిద్ బ్రెజ్నేవ్, సోవియట్ అధ్యక్షులు నికోలాయ్ పోద్గోర్నీ, సోవియట్ ప్రధాని కొసిగిన్‌లు యిచ్చిన సందేశాలను సోవియట్ వార్తాసంస్థ టాస్ నేడు ప్రకటించింది.

ఈ మైత్రీ ఒప్పందంతో, యిన్నాళ్ళూ పటుతరం అవుతూ, అభివృద్ధి చెందుతున్న సోవియట్‌భారత స్నేహ సహకారం నూతన దశకుచేరుకొన్నదని తెలిపారు.

ప్రముఖంగా పత్రికలలో ప్రచురణ

మైత్రీ ఒప్పందం సందర్భంగా సోవియట్ నాయకులు భారత రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరికి, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీకి పంపిన సందేశాలను మాస్కోలోని అన్ని పత్రికలు మొదటి పేజీలో ప్రముఖంగా ప్రచురించాయి.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "ప్రావ్దా" ఒప్పందంపై ఒక వ్యాసాన్ని వ్రాసింది.

ఈ ఒప్పందం, ఆసియాలోని శాంతికాముక ప్రగతిశీల శక్తులు సంఘటితపడేందుకు దోహదపడింది, అలాగే ఉభయదేశాలమధ్య స్నేహ సంబంధాలు యింకా సుదృఢమై విస్తరించడానికి దోహదపడిందని వ్రాసింది.

ముఠా, జట్లు, హమాలీ కార్మికుల ప్రదేశ్ కన్వెన్షన్ వాయిదా

విజయవాడ, ఆగస్టు 9

విజయవాడలో అగస్టు 14, 15 తేదీలలో జరుపదలచిన ముఠా, జట్లు, హమాలీ కార్మికుల ప్రదేశ్ కన్వెన్షన్ అనివార్య కారణాలవల్ల వాయిదా వేయబడిందని, సాధ్యమయినంత త్వరలో మరలా తేదీలు నిర్ణయించబడి, అందరికి తెలియచేయబడునని, ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ ఉప్పలపాటి రామచంద్రరాజు నేడు ప్రకటించారు.

సోవియట్ భారత మైత్రీ మహోత్సవం

మాస్కో, ఆగస్టు 9

సోవియట్ - భారత్‌మైత్రీ మహోత్సవం నేడిక్కడ ప్రారంభం అయింది.

ఈ ఉత్సవం సోవియట్ అంతటా జరుగుతుంది ఉభయదేశాల మైత్రీ ఒప్పంద వార్షికోత్సవం నాడు యీ మహోత్సవం ప్రారంభంకావడం విశేషం

భారత స్వాతంత్ర్య [illegible] ఉత్సవాలను కూడా సోవియట్ అంతటా జరుపుతున్నారు

Sulekha MEANS QUALITY
INDIA'S HIGHEST SELLING INK

Sulekha
EXECUTIVE
Permanent:
BLUE-BLACK ★ NAVY BLUE
SUPER BLACK ★ BROWN
Washable:
ROYAL BLUE ★ EMERALD
GREEN ★ SCARLET RED

Sulekha
SPECIAL
Permanent:
BLUE BLACK ★ ROYAL BLUE
BLACK
Washable:
ROYAL BLUE ★ RED ★ GREEN

Sulekha
GENERAL
Permanent:
BLUE-BLACK
Washable:
ROYAL BLUE ★ RED ★ BLACK

మీ అభిరుచికి
సరిపోయే దానిని
దేనినైనా ఎన్నుకోండి

SULEKHA
WORKS
LIMITED
సులేఖా పార్కు
కలకత్తా-32
ఫోను: 46-3411-4
★
[illegible]
సులేఖా గార్డెన్స్
ఘజియాబాద్ (యు. పి.)
ఫోను: 2637
ఢిల్లీ ఆఫీసు:
121, [illegible] రోడ్
న్యూఢిల్లీ-6 ఫోను: 583028

ఆగస్టు 10, 11 తేదీల్లో గుంటూరులో పికెటింగ్

జిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయం

గుంటూరు, ఆగస్టు 8

భూ పరిమితిబిల్లులోని లొసుగులను తొలగించాలని డిమాండు చేస్తూ ఆగస్టు 10న తాలూకా ఆఫీసు ముందు, ఆగస్టు 11న కలెక్టరేట్ ముందు పికెటింగ్ జరపాలని గుంటూరు జిల్లా కమ్యూనిస్టు సమితి నేడు తీర్మానించింది.

సమావేశం శ్రీ వి. శివప్రసాద్ అధ్యక్షతన జరిగింది.

భవనీసేన్ మృతిపట్ల తొలుత సమావేశం సంతాపం ప్రకటించింది

పికెటింగ్‌లో ప్రతీ శాఖ, తాలూకా, జిల్లా సమితి సభ్యులు పాల్గొనాలని సమావేశం తీర్మానించింది

ఆగస్టు 15న జరిగే ప్రదర్శన, బహిరంగ సభ కార్యక్రమాన్ని సమావేశం రూపొందించింది.

భూ పరిమితి బిల్లులోని లొసుగులను తొలగించాలని, ధరల అదుపుకు చర్యలు తీసుకోవాలని. అనావృష్టి పరిస్థితుల నెదుర్కొనేందుకు అత్యవసర ప్రాతిపదికపై చర్యలు తీసుకోవాలని. కరువు పనులు కల్పించాలని, పశుగ్రాసం కొరత నివారణకు చర్యలు తీసుకోవాలని సమావేశం తీర్మానించింది.

భూ పరిమితి బిల్లులోని లొసుగులను, ఆందోళన కార్యక్రమానికి సంబంధించిన అంశాలను కేంద్రపార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ రాజశేఖర్ వివరించారు.

ఆహార పరిస్థితిపై శ్రీ ఫక్రుద్దీన్ హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 8

దేశంలోని వివిధ ప్రాంతాలలో అనావృష్టి పరిస్థితులు ఏర్పడి నప్పటికి, ఆహార పరిస్థితిని గురించి ఆందోళన చెందనవసరం లేదని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గానికి హామీ యిచ్చారు.

ప్రభుత్వంవద్ద ఆహారధాన్యాల నిల్వలు తగినంతగా వున్నాయని, దానితోపాటు ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచటానికి ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకొంటున్నదని చెప్పారు. రాజస్థాన్ మినహా దేశవ్యాపితంగా వర్షాలు కురవటం ప్రారంభించాయని, అందుచేత పరిస్థితి అనుకున్నంత తీవ్రంగా వుండకపోవచ్చునని ఆయన తెలియజేశారు.

ఈ సంవత్సరం ఖరీఫ్‌పంట ఉత్పత్తి 150 లక్షల టన్నులమేరకు తగ్గిపోవచ్చునని తెలిపారు. దీన్ని పూడ్చే నిమిత్తం సకల చర్యలు తీసుకొనడం జరుగుతుందని ఆయన అన్నారు.

అనావృష్టిఫలితంగా తీవ్రపరిస్థితి ఏర్పడినప్పటికి ప్రభుత్వం వద్ద 10 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు మిగిలి పోగలవని తెలిపారు.

అనావృష్టి పరిస్థితి, ధరల పెరుగుదల వల్ల కార్యవర్గ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

పంచదార సంక్షోభాన్నుండి బయటపడే నిమిత్తం సభ్యులు అనేక సూచనలుచేశారు. పంచదార పరిశ్రమను జాతీయంచేయటంతో పహా స్వేచ్ఛా మార్కెట్‌లో పూర్తి పంచదార అమ్మకాలను జరిపించాలని సూచించారు.

విద్యుత్‌ను సరఫరా చేయటంలో వ్యవసాయ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత యివ్వవలసిందిగా రాష్ట్రాలను ఆదేశించడం జరిగిందని జలవిద్యుత్‌శాఖ మంత్రి డాక్టర్ కె. యల్. రావు సమావేశంలో తెలియజేశారు.

రాజస్థాన్, బీహార్, త్రిపుర రాష్ట్రాలు తీవ్ర అనావృష్టికి గురయ్యాయని, ఇతర రాష్ట్రాలలో సమస్య అంత తీవ్రంగా లేదని శ్రీ అహమ్మద్ తెలియజేశారు.

ఐ.రా.స. సభ్యత్వానికి బంగ్లా దరఖాస్తు

ఐ. రా. స, ఆగస్టు 8

ఐ. రా. స. సభ్యత్వానికి బంగ్లాదేశ్ అధికారయుతంగా దరఖాస్తు పెట్టుకున్నట్లు ఐ. రా. స. సెక్రటేరియట్ నేడిక్కడ ప్రకటించింది.

ముట్నూరి వెంకట సోమసుందరంమృతి

రాజమండ్రి, ఆగస్టు 9

జాతీయవాది, వీరేశలింగం టౌనుహాలు కార్యదర్శి, మాజీ మునిసిపల్ కౌన్సిలర్, బార్ అసోసియేషన్ సీనియర్ లాయర్ శ్రీ ముట్నూరి వెంకట సోమసుందరం యీ నెల 8వ తేదీ తన 84వ ఏట మరణించారు. వీరు కొంతకాలంగా అస్వస్థులుగా వున్నారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షులుగా, ఆంధ్ర ప్రదేశ్ జాతీయ ట్రేడ్‌యూనియన్‌కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేశారు.

ఈ పట్టణంలో అనేక సమస్యలమీద ఐక్యకార్యాచరణ కమిటీ సభ్యులుగా కృషి చేసే వారు. వీరికి భార్య, ఇద్దరు మగపిల్లలు ఇద్దరు ఆడపిల్లలూ వున్నారు.

పలువురు పురప్రముఖులు, మిత్రులు సోమసుందరంగారి కుటుంబానికి సంతాప సానుభూతులు అందచేసి, అంత్యక్రియలలో పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా అభ్యుదయ రచయితల ప్రథమ మహాసభ

ఆగస్టు 13న విజయవాడలో

విజయవాడ, ఆగస్టు 8

కృష్ణాజిల్లా అభ్యుదయ రచయితల సంఘం ప్రథమ మహాసభ విజయవాడలో ఆగస్టు 13వ తేదీ ఆదివారంనాడు జరుగుతుంది.

మహాసభ ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ ముక్కామల నాగభూషణం పత్రికా విలేకరులకు నేడీ విషయాన్ని తెలియజేశారు.

మహాసభ నిర్వహణకు 11 మందితో ఆహ్వాన సంఘం ఏర్పడింది. ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ నిడమర్తి ఉమారాజేశ్వరరావు.

బెజవాడ మెడికల్ అసోసియేషన్ హాలులో ఆదివారం ఉదయం 8-30 గంటలకు మహాసభ ప్రారంభమవుతుంది.

ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ చెమ్మల వెంకట్రామయ్య ప్రారంభ సభకు అధ్యక్షత వహిస్తారు. ప్రఖ్యాత సాహితీ విమర్శకులు మార్క్సిస్టు మేధావి శ్రీ రాచమల్లు రామచంద్రారెడ్డి సభను ప్రారంభిస్తారు.

మధ్యాహ్నం ప్రతినిధుల సమావేశం, సాయంత్రం 4 గంటలకు సాహిత్య గోష్ఠి జరుగుతుంది.

సాయంత్రం 6 గంటలకు జరిగే బహిరంగ సభలో శ్రీయుతులు రాంభొట్ల కృష్ణమూర్తి, గజ్జల మల్లారెడ్డి, పెద్దిభొట్ల సుబ్బరామయ్య ప్రభృతులు ప్రసంగిస్తారు. అనంతరం కవితాగోష్ఠి జరుగుతుంది.

ప్రతినిధి రుసుం

మహాసభలో ప్రతినిధులుగా పాల్గొనగోరువారు ఆగస్టు 12వ తేదీ సాయంత్రం లోగా శ్రీ ఉమారాజేశ్వరరావు, ఆహ్వాన సంఘ కార్యదర్శి, విశాలాంధ్ర ప్రచురణాలయం విజయవాడ-2 చిరునామాకు వ్రాసిగాని లేదా స్వయంగా కలుసుకునిగాని తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆహ్వాన సంఘం తెలియజేస్తున్నది. ప్రతినిధి రుసుం ఒక రూపాయి చెల్లించాలి.

సౌహార్ద ప్రతినిధులుగా, పరిశీలకులుగా వివిధ జిల్లాలనుండి అభ్యుదయ రచయితలు సాహిత్యాభిమానులు కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొనాల్సిందిగా ఆహ్వాన సంఘం విజ్ఞప్తి చేస్తున్నది. (వి. వి.)

అలీనదేశాలు

(1 వ పేజీ తరువాయి)

సేకుని స్థాయి యిచ్చినప్పుడు కొన్ని దేశాలు వ్యతిరేకించాయి.

నిన్న ప్రారంభోత్సవ సందర్భంగా గయానా ప్రధాని ఫోర్బెస్ బర్న్‌హామ్, జాంబియా నాయకులు ముదేండా ప్రసంగించారు.

"యూరప్‌లో సమైక్యవైపు ప్రపంచం పెరుగుతున్న పోకడ. ప్రపంచ శాంతి ప్రవాహానికి అనివార్యంగా నాంది పలుకుతుందనుకోవడం తప్పు" అని బర్న్‌హామ్ అన్నారు. జార్జిటౌన్‌లోని యూనివర్సిటీ మెయిన్ ఆడిటోరియంలో బర్న్‌హామ్ ప్రసంగించారు.

వియత్నాం సమస్య కాక ఇంకా పశ్చిమాసియా, హిందూ మహాసముద్రం, వలసవాదం, ఆఫ్రికా విముక్తి ఉద్యమాలకు తోడ్పాటు, జాతివివక్ష, ఆర్థిక సహకారంపై మహాసభ చర్చిస్తుంది

నలుగురునాయకుల విగ్రహావిష్కరణ

జార్జిటౌన్, ఆగస్టు 9

అలీనదేశాల మహానాయకులైన నలుగురి విగ్రహాలను ప్రస్తుతం యిక్కడ జరుగుతున్న 61 అలీనదేశాల మహాసభ సందర్భంగా ఆవిష్కరిస్తారు.

జోసెఫ్ టిటో, జవహర్‌లాల్‌నెహ్రూ, గమాల్ అబ్దుల్‌నాజర్, క్వామేన్క్రుమాల విగ్రహాలను అధికారికంగా ఆవిష్కరిస్తారు.

జార్జిటౌన్ సెంట్రల్ పార్కులో విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని టాంజుగ్ వార్తాసంస్థ తెలిపింది. భారత్, యుగోస్లావియా, ఈజిప్టు, ఘనాల విదేశాంగమంత్రులు ఈ విగ్రహావిష్కరణ చేస్తారు.

పాక్ నిర్ణయంపట్ల భారత్ హర్షం

పౌరుల విడుదల విషయమై

న్యూఢిల్లీ, ఆగస్టు 9

గత సంవత్సరం యుద్ధం సందర్భంగా చిక్కుకుపోయిన భారత పౌరులను విడుదల చేసేందుకు పాక్ తీసుకున్న నిర్ణయంపట్ల భారత అధికార వర్గాలు నేడిక్కడ హర్షం ప్రకటించాయి.

"ఇక్కడ చిక్కుకుపోయిన పాక్ జాతీయులను కూడా భారత ప్రభుత్వం విడుదల చేస్తుంది

ఈ విషయమై ప్రస్తుతం భారత ప్రభుత్వం పాక్‌తో సంప్రదింపులు జరుపుతున్నదని తెలుస్తున్నది.

మొన్న యుద్ధ సందర్భంగా ఇక్కడ చిక్కుకుపోయిన పాక్ జాతీయుల సంఖ్యను గూర్చి భారత ప్రభుత్వం వివరాలు సేకరిస్తున్నది.

ఉభయదేశాల పౌరుల మార్పిడి అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో జరగవచ్చునని తెలుస్తున్నది.

రాష్ట్రంలో అసాధారణ అనావృష్టి పరిస్థితి

కేంద్రమంత్రి షిండే ఒప్పుకోలు

హైదరాబాద్, ఆగస్టు 8

రాష్ట్రంలో అసాధారణమైన అనావృష్టి పరిస్థితులు ఏర్పడ్డాయని కేంద్ర ఆహారశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు యిక్కడ పత్రికా సమావేశంలో అంగీకరించారు. బావులత్రవ్వకం, లిఫ్ట్ యిరిగేషన్ పథకాలకు కేంద్ర సహాయం, లభిస్తుందని, ఇవి ఎంత పెద్ద పథకాలైనా డబ్బు విషయంలో వెనుకాడేదిలేదని ఆయన అన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ యీ సంక్షోభంనుండి బయట పడడానికి కేంద్రం తగు విధంగా సహాయపడగలదని ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావుతో చర్చించిన అనంతరం ఆయన అన్నారు.

రాష్ట్రంలోని 21 జిల్లాలలో 19 జిల్లాలు అనావృష్టికి గురి అయినాయని, ఇతర ప్రాంతాలు, డెల్టాలో కూడా 40 శాతం వరి నాట్లు పడలేదని, జొన్న, వేరుశనగ పంట బాగా దెబ్బతిన్నదని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తనతో చెప్పారని మంత్రి అన్నారు.

వర్షాలు చాలా ఆలస్యంగా కురిసినందువల్ల దేశ వ్యాపితంగా కూడా పరిస్థితి సంతృప్తికరంగా లేదనీ, అయినప్పటికీ, ఆహార ధాన్యాల దిగుమతి చేసుకోకుండానే పరిస్థితిని ఎదుర్కొనడానికి కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నదని శ్రీ షిండే అన్నారు.

వ్యవసాయ ఉత్పత్తులలో 65 శాతం ఖరీఫ్ పంట, 35 శాతం రబీపంట వుంటుందనీ, ఖరీఫ్, రబీ పంటల విస్తృతి సరిసమానంగా వుండాలనేది తన అభిప్రాయమని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు రబీ పంటకు సంబంధించి ఇప్పటి నుండే పథకం వేయడానికి అవకాశం వుందనీ, ఈ పంటను ఒక నెల ముందుగా వేయవచ్చునన్నది సాంకేతిక పరమైన అభిప్రాయమని ఆయన అన్నారు.

సిటీ బస్సుల ఢీ

విజయవాడ, ఆగస్టు 8

విజయవాడ బందరు రోడ్డుపై ఆర్. టి. ఓ. కార్యాలయం ముందు గతరాత్రి 7 గం. లకు రెండు సిటీబస్సులు ఢీ కొన్నాయి.

మార్కెట్‌వైపు వెళ్తున్న 28వ నెంబరు, 7 వ నెంబరు సిటీ బస్సులు ఢీకొన్నాయి. ఒక బస్సు వెనుక భాగాన్ని మరొక బస్సు ఢీకొంది. ఓవర్ టేకింగ్ యత్నంలో యీ ప్రమాదం జరిగిందని తెలుస్తున్నది.

ఈ ప్రమాదం గూర్చి తమకేమీ తెలియదని పోలీసులు తెలియజేశారు.

సిటీబస్సు ప్రమాద నివారణ లక్ష్యంతో పోలీసు భద్రతను ఇటీవల అధికం చేసిన విషయం పాఠకులకు విదితమే.

ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో పరిశ్రమల బంద్

గుంటూరు, ఆగస్టు 8

తీసివేసిన కార్మికులను పనిలో పెట్టాలని, యూనియన్‌నుగుర్తించిసంప్రదింపులుజరపాలని గత 11 రోజులుగా సమ్మె చేస్తున్న హిందూస్తాన్ ప్లాస్టిక్ కంపెనీ కార్మికులకు సంఘీభావంగా నేడు మొత్తం ఇక్కడి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో సమ్మె జరిగింది.

తరువాత గేటు ముందు జరిగిన సభలో కార్మికుల నుద్దేశిస్తూ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. కె. మోహనరావు ప్రసంగించారు.

ప్లాస్టిక్ కార్మికుల సమస్యలు పరిష్కారం కానిపక్షంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని మొత్తం కార్మికులు నిరవధిక సమ్మె చేయగలరని హెచ్చరించారు.

తరువాత కార్మికులు ఊరేగింపుగా లేబరు ఆఫీసుకువెళ్ళి తమ డిమాండ్ల పత్రం సమర్పించారు.

ప్లాస్టిక్ కార్మికులకు సంఘీభావంగా విన్న టాడ్‌మిల్లు, నినీ, కృష్ణాశ్రమం, సైకిల్ నర్స్ కార్మికులు ప్రదర్శన జరిపారు.

వియత్నాంగడ్డపై అమెరికా యుద్ధప్రయోగాలు

ముక్తకంఠంతో ఖండించాలని ప్రపంచ దేశాలకు శ్రీ రమేష్‌చంద్ర విజ్ఞప్తి

కలకత్తా, ఆగస్టు 8

వియత్నాం గడ్డపై అమెరికా సామ్రాజ్యవాదులు కొనసాగిస్తున్న అత్యంత నీచమైన, క్రూరాతిక్రూరమైన యుద్ధప్రయోగాలను ప్రపంచ శక్తులన్నీ ముక్తకంఠంతో ఖండించాలని ప్రపంచ శాంతిసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రమేష్‌చంద్ర నేడు ఉద్ఘాటించారు.

వియత్నాంలోని ఆనకట్టలపై ఉద్దేశపూర్వకంగా జరుపుతున్న అమానుష బాంబుదాడులను తక్షణం నిలిపి వేయవలసిందిగా, అమెరికా ప్రభుత్వంపై తమకు గల పలుకుబడిని వినియోగించవలసిందిగా ప్రపంచంలోని అన్ని దేశాలకు హెల్సింకిలోని ప్రధాన కార్యాలయంనుండి ఇప్పటికే తాను విజ్ఞప్తి చేశానని పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు.

ఆనకట్టలపై అమెరికా సామ్రాజ్యవాదులు జరుపుతున్న బాంబుదాడులు, వర్షాకాలంలో మొత్తం వియత్నాంకే ప్రమాదంగా పరిణమించగలవని ఆయన అన్నారు.

వియత్నాంలో వాతావరణాన్ని కలుషితం చేసే యుద్ధాన్ని ప్రారంభించే విషయాన్ని గురించి 'పెంటగన్' అధికారులు ఆలోచిస్తున్నట్లు, ప్రజలను అంధులను లేక ఉన్మాదులను చేసేందుకు పెంటగన్ పరిశోధనాలయాల్లో ఆధునిక ఆయుధాలను రూపొందిస్తున్నట్లు అమెరికా, తదితర దేశాలనుండి వస్తున్నవార్తలు సూచిస్తున్నాయని ఆయన అన్నారు.

అమెరికా సామ్రాజ్యవాదులు అనుసరిస్తున్న యీ దుష్ట పన్నాగాలు ప్రపంచ రాజ్యాలన్నింటికి-ముఖ్యంగా ఆసియా దేశాలకు తీవ్ర ఆందోళనాకరమైనవని ఆయన అన్నారు.

ఆసియాపై శాంతి విచ్ఛిన్నకుల ప్రత్యేక దృష్టి పడింది. విముక్తిపోరాట కాలంలో బంగ్లాదేశ్‌లో జరిగిన మానవ మారణ హోమం,ఆసియాపై ఆధిపత్యాన్ని సాధించటానికి సామ్రాజ్యవాదులు పన్నుతున్న కుట్రలలో ఒక భాగమని ఆయన అన్నారు.

ఈ తరుణంలో, కలకత్తాలో సెప్టెంబరు 20 నుండి 24 వరకు జరుగనున్న అఖిల భారత శాంతి సంఘం, ఆఫ్రో-ఆసియా సంఘీభావ సమితి మహా సభలకు అత్యంత ప్రాధాన్యత వుందని ఆయన తెలియ జేశారు.

స్వాతంత్ర్య సమర యోధులకు సన్మానం

విశాలాంధ్ర కార్యాలయంలో సభ

విజయవాడ, ఆగస్టు 8

ఢిల్లీలో ఆగస్టు 15న జరుగనున్న స్వాతంత్ర్య సమరయోధుల సన్మాన సభకు ఆహ్వానింపబడిన స్వాతంత్ర్యోద్యమ యోధులు,కమ్యూనిస్టుపార్టీ ప్రముఖులుమైన శ్రీయుతులు మద్దుకూరి చంద్రశేఖరరావు, కంభంపాటి సత్యనారాయణ (సీనియర్), ఎస్. ఆనందరావుగార్లు ఢిల్లీ పయనమై వెడుతున్న సందర్భంలో విశాలాంధ్ర కార్యాలయంలో నేటి సాయంత్రం సన్మానం జరిగింది.

విశాలాంధ్ర సంస్థల పార్టీ యూనిట్ల ఆధ్వర్యాన జరిగిన ఈ సభకు విశాలాంధ్ర సంపాదకులు శ్రీ సి. రాఘవాచారి అధ్యక్షత వహించారు,

స్వాతంత్ర్య పోరాట కాలంనుండి నేటివరకు ఈముగ్గురు ప్రముఖులు చేస్తున్న ప్రజా సేవను శ్రీ పరకాల పట్టాభిరామారావు, శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ గుడివాడ సుబ్బారావుగార్లు ఉగ్గడించారు. తమ పోరాట అనుభవాలను ఈ తరం వారికి అందజేయవలసి ఉన్నదని అన్నారు.

తదనంతరం శ్రీ చంద్రశేఖరరావు, శ్రీ కంభంపాటి సత్యనారాయణ, శ్రీ ఆనందరావుగార్లు స్వాతంత్ర్యోద్యమంలోని వివిధ ఘట్టాలను, అనాటి తమ అనుభవాలను తెలియజేశారు. జాతీయోద్యమ లక్ష్యాల పరిపూర్తికి ఇంకా జరుగవలసిన సమైక్య కృషి గురించి చెప్పారు.

సన్మానసభ సందర్భంలో తేనీటి విందు జరిగింది.

శ్రీ వెంకటపతికి వీడ్కోలు

ఖమ్మం, ఆగస్టు 8

స్వాతంత్ర్య రజతోత్సవ సందర్భంలో ఆగస్టు 15వ తేదీనాడు ఢిల్లీలో జరుగనున్న ఉత్సవాలకు ఖమ్మంజిల్లానుండి ఆహ్వానించబడిన జిల్లా కమ్యూనిస్టుపార్టీ సహాయ కార్యదర్శి శ్రీ వాసిరెడ్డి వెంకటపతికి యీ రోజున ఖమ్మంజిల్లా కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుముందు వీడ్కోలుసభ జరిగింది.

ఈ సందర్భంలో జిల్లా కమ్యూనిస్టు పార్టీ తరఫున సంయుక్త కార్యదర్శి శ్రీ కొండపాటి వెంకయ్య, రైతుసంఘ సహాయ కార్యదర్శి శ్రీ రేగళ్ల చెన్నారెడ్డి, వ్యవసాయ కార్మికసంఘం కార్యదర్శి శ్రీ ఎ. సూర్యనారాయణ, జిల్లా విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వి. కృష్ణమూర్తి జిల్లా గీత పారిశ్రామిక సంఘ అధ్యక్షులు శ్రీ సంపెట రామారావు గారలు పూలమాలలు వేశారు.

సభలో శాసనసభ ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ మహమ్మద్ రజబ్ అలీ, శ్రీ వెంకటపతి సహచరుడుగా పనిచేసిన శ్రీ సూరావజ్ఝల జానకిరామయ్య, శ్రీ దొండపాటి వెంకయ్య, మధిరతాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ నల్లమోతు పిచ్చయ్య, జిల్లా విద్యార్థి ఫెడరేషన్ సహాయ కార్యదర్శి శ్రీ క. ఎ. హోతమరెడ్డి, శ్రీ సంపెట రామారావు ప్రభృతులు శ్రీ వెంకటపతి త్యాగాలను వివరించారు

శ్రీ వెంకటపతి తనకు జరిగిన సన్మానం తనకు వ్యక్తిగతంగా కాకుండా ఇది కమ్యూనిస్టుపార్టీకే ఎక్కుతుందని,తనమిగిలినజీవితాన్నంతా పీడిత ప్రజాసేవకే అంకితం చేస్తానని శపథం చేశారు.

జాతీయ ప్రభుత్వం స్వాతంత్ర్య యోధులకు యిచ్చే రాగి పత్రాన్ని అందుకొనుటకు వీరు ఢిల్లీ వెళుతున్నారు.

నిర్మల్ స్పిన్నింగ్ మిల్లు స్వాధీనం

హైదరాబాద్, ఆగస్టు 9

నిర్మల్‌లోగల నటరాజ్ స్పిన్నింగ్ మిల్లును జాతీయ జౌళి కార్పొరేషన్ త్వరలో స్వాధీనం చేసుకుంటుందని కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య నేడిక్కడ తెలియజేశారు.

నటరాజ్ స్పిన్నింగ్ మిల్లులో 49 శాతం వాటాలను కొనుగోలు చేసేందుకు అవసరమయిన ధనాన్ని ప్రాంతీయ కమిటీ కేటాయించటం జరిగిందని విలేకరులతో మాట్లాడుతూ అంజయ్య తెలియజేశారు. మిగిలిన వాటాలను జౌళి కార్పొరేషన్‌తీసుకుంటుంది

నిర్మల్‌లోని నటరాజ్ స్పిన్నింగ్ మిల్లు 2 సంవత్సరాలుగా మూతపడి వున్నది ఫలితంగా 2 వందల మంది ఉపాధి కోల్పోయారని శ్రీ అంజయ్య అన్నారు.

గత 8 నెలలుగా మూతపడివున్న తిరుపతి మిల్లుకు రు. 14 లక్షలు కేటాయించవలసిందిగా రాయలసీమ అభివృద్ధి బోర్డుకు సూచించటం జరిగిందన్నారు.

లైసెన్సుకి మించి ఉత్పత్తి చేసే పరిశ్రమలు

చర్యలు తీసుకుంటామని లోక్‌సభలో మంత్రి జవాబు

న్యూఢిల్లీ, ఆగస్టు 9

సర్కార్ కమిషన్ నివేదిక అందిన తర్వాత, లైసెన్సులో నిర్ణయించిన దానికంటేఎక్కువ ఉత్పత్తి చేస్తున్నపారిశ్రామిక సంస్థలపై తగు చర్యలు తీసుకుంటామని పారిశ్రామికాభివృద్ధి డిప్యూటీ మంత్రి శ్రీ సిద్ధేశ్వరప్రసాద్ యీ రోజు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ చంద్రప్పన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన పై విషయం తెలిపారు.

ఇటీవలే సర్కార్ కమిషన్ పరిశీలన అంశాలను విస్తరించటం జరిగిందని మంత్రి తెలిపారు.

లైసెన్సుల్లో నిర్ణయించిన దానికంటే కొన్ని పారిశ్రామిక సంస్థలు ఎక్కువ ఉత్పత్తి చేస్తున్నట్లు ప్రభుత్వానికి తెలియదనిమంత్రి చెప్పారు.

లైసెన్సుకిమించి ఉత్పత్తిచేసే పారిశ్రామిక సంస్థలు ఆ అదనపు ఉత్పత్తికి సంబంధించిన వివరాలను ప్రభుత్వానికి అందచేస్తున్నాయా? అలా అందచేయకపోతే ఆ అదనపు ఉత్పత్తి దొంగడబ్బుకు దారితీయదా? అని కమ్యూనిస్టునాయకులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా ప్రశ్నించారు.

వివరాలు అందచేయకపోతే, అదనపు ఉత్పత్తి దొంగడబ్బుకు దారితీసే మాట నిజమేనని పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సమాధాన మిచ్చారు.

నిత్యజీవితావసర వస్తువులపై రేషన్

ప్రతిపక్ష నాయకుల సమావేశంలో కమ్యూనిస్టు నాయకుల సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 8

కరువు, పరిస్థితిని అధిగమించేందుకు తక్షణమే తీవ్రచర్యలను తీసుకోవాలని కోరుతూ కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్ గుప్తా, శ్రీ ఇంద్రజిత్‌గుప్తాలు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి ఒక మెమోరాండం సమర్పించారు.

అరకొర చర్యలద్వారా ఈ సమస్యను పరిష్కరించటం సాధ్యం కాదని ఆ మెమోరాండంలో వారు కోరారు.

ధరల పెరుగుదలపై రాజ్యసభలో జరిగిన చర్చకు ఆర్థికమంత్రి సమాధానం చెప్పబోయేముందుగా ప్రధాని శ్రీమతి గాంధీతో ప్రతిపక్షాల నాయకులు చర్చలు జరిపారు

ధరల పెరుగుదలను అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపట్ల ప్రతిపక్ష నాయకులంతా అసంతృప్తిని వ్యక్తం చేశారు. వినియోగదారులకు సహాయం చేసేందుకు నిత్యజీవితావసరవస్తువులపై రేషనింగ్ విధించవలసిందిగా కమ్యూనిస్టు, సోషలిస్టు పార్టీలు కోరాయి.

ధరల పెరుగుదల ప్రపంచ వ్యాపిత సమస్య అని ప్రభుత్వం వాదించటాన్ని శ్రీ గుప్తా తీవ్రంగా విమర్శించారు. ధరలు పెరుగుదలకు గల కారణాలను తీవ్రంగా పరిశీలించాలని ఆయన కోరారు.

నిత్య జీవితావసర వస్తువులను నిర్ణయించిన ధరలకు ప్రభుత్వం పంపిణీ చేయాలని శ్రీ గుప్తా డిమాండ్ చేశారు.

ఆహార ధాన్యాల నిల్వల గురించి ప్రభుత్వం వద్దనున్న లెక్కలు సక్రమమైనవి కావని స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ పి. కె. దేవ్, శ్రీ లోక్‌నాథ్ మిశ్రాలు అన్నారు. ఒరిస్సాలోని బలాసోర్ జిల్లాలో జరిపిన పర్యటన ఈ విషయాన్ని రుజువు చేసిందన్నారు. ప్రభుత్వ పంపిణీ విధానంకూడా సక్రమంగా లేదని వారు విమర్శించారు.

వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తులు పెరగకుండా విచ్చలవిడిగాడబ్బునుమంజూరు చేయటం ప్రస్తుత ఆర్థిక పరిస్థితికి కారణమని సిండికేట్ నాయకులు శ్యామ్‌నందన్ మిశ్రా అన్నారు.

చక్కెర నిల్వలను పెంచవలసిందిగానూ, తక్కువ వేతనాలు వచ్చేవారికి సబ్సిడీ రేటలో వస్తురూపంలో కొంత వేతనాన్ని చెల్లించవలసిందిగా ఆయన సూచించారు.

చక్కెర విధానాన్ని సమీక్షించనున్నట్లు సమావేశంలో శ్రీ చావన్ చెప్పినట్లు తెలుస్తున్నది.

చక్కెర మిల్లుల వద్ద నున్న చక్కెర నిల్వలను స్వాధీనం చేసుకొని, కంట్రోలు రేటుకు ప్రభుత్వం సరఫరా చేయాలని కమ్యూనిస్టు నాయకులు సూచించారు.

ఉత్పత్తులు పెంచేందుకు నిరంతరం ప్రయత్నిస్తూనే నిత్య జీవితావసర వస్తువులపై కంట్రోలు విధించాలని శ్రీ యన్. జి. గొరె కోరారు.

ధరల పెరుగుదలను అరికట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డి. యం. కె. నాయకులు శ్రీ తిరువిల్లాలన్ కోరారు.

చావన్ సమాధానం

ధరల పెరుగుదలను అరికట్టేందుకుగాను దేశమంతటా పంపిణీ విధానాన్ని ప్రభుత్వం చేపడుతుందని నేడు రాజ్యసభలో ఆర్థిక మంత్రి శ్రీ చావన్ తెలియజేశారు.

ధరల పరిస్థితిపై 5 గంటలపాటు జరిగిన చర్చకు సమాధాన మిస్తూ ఆయన పై విధంగా అన్నారు. అవసరమైతే అపరాలు, ధాన్య తైలాలను దిగుమతి చేసుకునేందుకు ప్రభుత్వం వెనుకాడబోదని ఆయన అన్నారు.

దేశంలో చౌక డిపోలు తగినంతగాలేవని కొన్ని చౌకడిపోలు సక్రమంగా పని చేయటం లేదని చావన్ అంగీకరించారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సక్రమ సమన్వయం వుండేందుకుగాను ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు.

వ్యవసాయ ఉత్పత్తులను పెంచేందుకుగాను నిర్దిష్ట పథకంతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు శ్రీ చావన్ తెలిపారు. అనావృష్టి ఫలితంగా ఏర్పడిన అత్యవసర పరిస్థితిని ఎదుర్కొని, నిత్యజీవితావసరవస్తువుల ధరల పెరుగుదలను నిరోధించాలన్న దీర్ఘకాలిక లక్ష్యాన్ని అందుకోవటానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో వ్యవహరించ గలదని శ్రీ చావన్ తెలిపారు.

ఆహార ధాన్యాలు. బట్టలు, చక్కెర, వంటనూనె తదితర నిత్యజీవితావసర వస్తువుల ధరలు పెరిగేసూచనలు కనిపిస్తున్నవని చావన్ అంగీకరించారు

విదేశీ సహాయం లభించే అవకాశం లేక పోయినప్పటికి, పరిశ్రమల ఉత్పత్తి దెబ్బ తినకుండా కావలసిన విడిభాగాలు, ముడి సరుకుల దిగుమతికి ఏర్పాట్లు చేయగలమన్నారు.

యంగ్‌మెన్స్ రెడ్డి అసోసియేషన్ ఆఫీసు బేరర్ల ఎన్నిక

హైదరాబాద్, ఆగస్టు 8

1972-73 సంవత్సరానికి రెడ్డి హాస్టల్‌కు చెందిన"యంగ్‌మెన్స్‌రెడ్డి అసోసియేషన్"కు ఈ క్రింది ఆఫీసు బేరర్లు ఎన్నికయ్యారు.

ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. ముత్తారెడ్డి జాయింట్ కార్యదర్శిగా శ్రీ పి. ప్రభాకరరెడ్డి (ఎస్. ఎఫ్.) సహాయ కార్యదర్శిగా శ్రీ కె. నరేందర్‌రెడ్డి. కల్చరల్ కార్యదర్శిగా శ్రీ లింగారెడ్డి, ఉపాధ్యక్షునిగా శ్రీ వి. విక్రమ సింహారెడ్డి. ఎస్ ఆర్-హౌ మెంబరుగా శ్రీ యస్. రామచంద్రారెడ్డి ఎన్నికయ్యారు.

రెడ్డి హాస్టల్ గౌరవ కార్యదర్శి శ్రీ కె. సి. రంగారెడ్డి అసోషియేషన్ ఎక్స్ అఫీషియో అధ్యక్షులుగా వుంటారు.

ఫుడ్ కమిటీకి శ్రీ వెంకటరావు, శ్రీ రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పై వారందరూ హైదరాబాద్ విద్యార్థి ఫెడరేషన్ సానుభూతిపరులు.

దుప్పట్లు

(1 వ పేజీ తరువాయి)

వారికి దుప్పట్లను ఆయన అందజేశారు.

పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు ప్రసంగిస్తూ ఎలాంటి రాజకీయ పక్షత లేకుండా అగ్ని ప్రమాదానికి గురైన వారందరికీ సహాయం చేస్తున్నామని వెల్లడించారు.

పట్టణంలో అగ్నిప్రమాదానికి గురైన ప్రతి కుటుంబానికి ఒక్కొక్క దుప్పటిని అందచేయగలమన్నారు అగ్నిబాధితసహాయనిధికి దాదాపు 500 మంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు దాదాపు 50 రోజులపాటు ఇంటింటికి తిరిగి విరాళాలను సేకరించారన్నారు

మురికివాడల నిర్మూలన పథకాల నిధులను వినియోగించాలని కోరారు.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి కార్యదర్శి శ్రీ పొన్నం వీరరాఘవయ్య ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ధనికులకు, పేదవారికి మధ్యగల వ్యత్యాసం అధికమయిందని. ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటని అన్నారు.

శ్రీ తిరుమలరావు ప్రసంగిస్తూ నేలఅద్దెకు తీసుకొని 15, 20 సంవత్సరాలుగా వుంటున్నవారిని. ఆ ప్రాంతాలనుండి తొలగించకూడదని డిమాండ్ చేశారు,

సదస్సు ప్రారంభంలో పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఆంజనేయులు స్వాగతం పలికారు

ఈ సభకు శ్రీ జాస్తి వెంకటేశ్వరరావు, శ్రీ పొట్లూరు కృష్ణారావు ప్రభృతులు హాజరయ్యారు.

సభకుముందు శ్రీ రాజశేఖరరెడ్డి అగ్నిప్రమాద ప్రాంతాలను పరిశీలించారు. పేద ప్రజలకు కమ్యూనిస్టుపార్టీ సర్వవేళలా సహాయ పడగలదని హామీ ఇచ్చారు.

వివిధ వార్డులలో పంపిణీ

నిన్న ఉదయం చుట్టుగుంట ప్రాంతంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.

దాదాపు 400 మందికి దుప్పట్లను అందజేయడం జరిగింది.

విశాలాంధ్ర విజ్ఞానసమితి జనరల్ మేనేజరు శ్రీ టి. వెంకటేశ్వరరావు దుప్పట్లను అందచేశారు. ఈ సందర్భంగాజరిగిన సభకు శ్రీ బెల్లపు శ్రీరాములు అధ్యక్షత వహించారు. శ్రీ దాసరి నాగభూషణరావు ప్రసంగించారు.

నిన్న సాయంత్రం సీతారామపురంలో అగ్నిబాధితులకు దుప్పట్లను అందచేయడం జరిగింది.

శ్రీ పొన్నం వీరరాఘవయ్య దుప్పట్లను అగ్ని ప్రమాద బాధితులకు అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ ఇ. అప్పలనాయుడు అధ్యక్షత వహించారు. పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యుడు శ్రీ పోలుకొండ సుబ్బారావు ప్రసంగించారు

కస్తూరిబాయి పేటలో నేడు దుప్పట్లను పంపిణీచేయటం జరిగింది. శ్రీ పొన్నం వీరరాఘవయ్య దుప్పట్లను అందచేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ టి. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ దాసరి నాగభూషణరావు ప్రసంగించారు.

అగ్ని ప్రమాదానికి గురైన ప్రతికుటుంబానికి ఒక కార్డు అందచేసి, ఆ కార్డు గలవారికి ఒక దుప్పటిని అందచేయటం జరుగుతున్నది

సజీవ దహనం

(1 వ పేజీ తరువాయి)

సమాచారాన్ని అందచేసినవనే సభ్యుల సవాల్‌ను శ్రీ మిర్ధా అంగీకరించలేదు. ఈ ఘటనపై మే 11వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి ఫిర్యాదు అందలేదన్నారు

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ సర్జూపాండే వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ హరిజనులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం కొత్త శాసనాలు చేయటంలేదన్నారు. ప్రస్తుతంవున్న చట్టాలను పటిష్టవంతంగా అమలుపరచవలసిందిగా కేంద్రం పదే పదే రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నదని శ్రీ మిర్ధా అన్నారు.

కొత్త జీవన విధానాన్ని హరిజనులు ఎన్నుకునేటప్పుడు,లేకహామి సమస్యపైనా వారిని యిబ్బంది పెడుతున్నారని శ్రీ నావల్ కిశోర్ శర్మ (కాం) అన్నారు

25 సంవత్సరాల స్వాతంత్ర్య అనంతరం కూడ యిటువంటి ఘటనలు జరగటం విచారకరమని శ్రీ మిర్ధా అంగీకరించారు. కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా మాట్లాడుతూ మంత్రియే యీ ఘటన విచారకమైనదని అంగీకరిస్తున్నారంటే రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన అభూత కల్పన మాత్రమేనని అన్నారు.

అణువిద్యుత్ కేంద్రాల నిర్మాణం వ్యక్తుల ఇష్టాలపై ఉండదు

ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 9

కొంతమంది వ్యక్తుల ఇష్టంపై అణువిద్యుత్ కేంద్రాల నిర్మాణం ఆధారపడి వుండదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు లోక్‌సభలో తెలిపారు.

గుజరాత్ వెలుపల మహా అణువిద్యుత్ కేంద్రాన్ని ప్రధాని నెలకొల్పనున్నట్లు పత్రికలలో వచ్చిన వార్తలపై సిండికేట్ సభ్యులు శ్రీ బాపా ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి సమాధానంగా ప్రధాని పై విషయం తెలియచేశారు.

"నిజం నిరూపిస్తా" చిత్రంలో రాజబాబు, కృష్ణ

చిత్ర సమీక్ష

నిజం నిరూపిస్తా

ఈ చిత్రంలో కథకాలం మహాఘనత వహించిన ఆంగ్లేయ ప్రభుత్వానికి విధేయులమని ప్రకటించుకుని రాజాలు, జమీందారులు తమ పలుకుబడిని సాగించుకునే రోజులనాటిది.

ద్వంద్వ యుద్ధాలు, జ్యోతిలక్ష్మి, విజయలలిత, హెలెన్‌ల నృత్యాలు, గగుర్పాటు కలిగించే ఆశ్విక విన్యాసాలుగల ఈ చిత్ర కథా సారాంశం ఇది:

కృష్ణమోహన్ తల్లి సలహామేరకు ఆవులు కొనుక్కు రావడానికి బయల్దేరి, సూరన్న అనేవాడు దొంగిలించుకు వస్తున్న ఆవుల్ని కొంటాడు. వాటి అసలు యజమాని కృష్ణని దొంగని భ్రమించి కాల్చబోగా ఆత్మరక్షణకోసం కృష్ణ అతన్ని కాల్చిచంపి, అసలు దొంగను పట్టి నిజం నిరూపిస్తానని బయల్దేరుతాడు.

లలిత, గీత అక్కచెల్లెళ్ళు. లలిత లేని సమయంలో వారి తండ్రిని చంపి, గీతను బలాత్కారంగా ఒక దొంగల గుంపు ఎత్తుకుపోతుంది. వారి నాయకుడు రాజు గీతను బెదిరిచి అడవిలో పారవేయగా కృష్ణ ఆమెను కాపాడతాడు. లలిత పరిచయమౌతుంది, ఇద్దరు కలిసి గీతను వైద్యశాలకు తీసుకు వెళతారు.

గీత తమ తండ్రిని హత్యచేసిన దుండగుల పేర్లు చెపుతుంది. వారు కూడా ఆ వూళ్లోని కలాలుకోట అనే ప్రాంతానికి చేరతారని విన్న కృష్ణ, లలిత వెళ్ళి వారిని పట్టుకోబోగా కొత్వాలు న్యాయోల్లంఘన జరగరాదని వారిని పంపించివేస్తాడు.

రాంపల్లి జమీందారుని హత్య చేశావని అభియోగం క్రింద కృష్ణను కొత్వాలు నిర్బంధించుతాడు.

హకీంజీ సలహామేరకు కొత్వాలు, లలిత వెళ్ళి జమీందారుకి అతని కొడుకు రాజు మీద నేరారోపణ చేస్తారు. పుత్రాభిమానంతో జమీందారువాటినినమ్మడు. కొత్వాలు చెప్పినమేరకు ఒంటరిగా బయటికివచ్చిన లలితను దుండగులు బంధిస్తారు. అసలు దోషుల్ని పట్టుకోవాలనే కాంక్షతో రాజు తాణా నుండి పారిపోతాడు.

తర్వాత ఏం జరిగిందో తెరమీద చూస్తేనే బాగుంటుంది.

చిత్రంలో చెప్పుకోదగ్గది ఫొటోగ్రఫీ, ప్రతిఫ్రేమ్‌లోనూ ప్రతిభ వ్యక్తమౌతుంది. ఎన్నుకొన్న లొకేషన్‌కూడా అందమైన ప్రకృతి దృశ్యాలతో మనోజ్ఞంగా వుంది.

కృష్ణమోహన్‌గా కృష్ణ, లతగా విజయలలిత తమపాత్రల్లో రాణించారు. జమీందారుగా నాగయ్య, రాజుగా ప్రభాకరరెడ్డి పాత్రోచితమైన నటన ప్రదర్శించారు. రామదాసు, త్యాగరాజు, రాజబాబు, జూ॥ కాంచన. తదితరులు నటించిన ఈ చిత్రానికి ఆరుద్ర మాటలు నిండుదనం చేకూర్చాయి. సత్యం సమకూర్చిన సంగీతం శ్రవణప్రేయంగా వుంది.

ఛాయాగ్రహణం, నిర్మాణం, దర్శకత్వం జానకిరామ్ నిర్వహించిన యీ చిత్రానికి ఆంధ్రలో లక్ష్మీ పిలింస్‌వారు పంపిణీదారులు

— కె. ఆర్.

శ్రీ పద్మాలయా మూవీస్

మూడవ చిత్రానికి ఆదుర్తి దర్శకత్వం

ప్రస్తుతం కృష్ణ శ్రీ పద్మాలయా మూవీస్ తరపున నిర్మించనున్న మూడవ చిత్రానికి ప్రముఖ దర్శకుడు శ్రీ ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వం వహించేందుకు యిటీవలనే ఒప్పందం జరిగింది.

ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్టు కార్యక్రమాలు చురుకుగా కొనసాగుతున్నాయి. నటీనటులు, తదితర సాంకేతిక నిపుణుల ఎన్నిక పూర్తిచేసుకుని జనవరి 73లో యీ చిత్రం సెట్స్‌కు వెళ్ళనున్నది.

శ్రీ జి. ఆదిశేషగిరిరావు నిర్మించే యీ చిత్రానికి శ్రీ పిలింస్‌వారు పంపిణీదారులు

సినీ కళాకారుల చౌ చౌ ప్రదర్శనలు

కళాసాగర్ అధ్వర్యాన

మనకు మద్రాస్‌లో అనేకమంది కళాకారులూ, టెక్నీషియన్లూ వున్నారు, వారిని సరికొత్త తరహా చక్కని ప్రదర్శనలకు వినియోగించుకోవడంలో వెనుకబడిపోతున్నాం. కాని ఇటీవలనే ఏర్పడిన కళాసాగర్ సంస్థ, వీరందర్నీ వినియోగించుకొని కొత్తతరహా చౌచౌ ప్రదర్శన ఏర్పాటు చేసి ఆ ఘనతను తొలిగా దక్కించుకుంది.

మద్రాస్ పెరియార్ థియేటర్ హాలులో జూలై 16 న జరిగిన ఈ చౌచౌ ప్రదర్శనల్లో "సీతమ్మోరి అడివివనవాసం - అనే డ్రామా స్టేజి రిహార్సలు" ప్రహసనం ప్రేక్షకుల్ని కడుపుబ్బ నవ్వించింది.

ఇది మామూలు నాటక ప్రదర్శనాకాదు. రిహార్సలు అంతకన్నా కాదు. పల్లెల్లో నాటక జనం స్థాయిగల ఆయా ప్రాంతాల్లో పేరున్న నటీనటుల్ని బుక్ చేయించిన కాంట్రాక్టు నాటకాలవాడు ప్రదర్శించే స్టేజి రిహార్సలునే నాటకంగా ప్రదర్శించడం. శ్రీకాకుళం నుంచి, విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, నెల్లూరు వరకూవుండే యాసభాషే ఈ ప్రహసనంలోని డైలాగులకు ప్రాణం. నిత్య జీవితంలోని భార్యభర్తలుకూడానటించడం కద్దు. ఆయా ప్రాంతీయ భాషల్లో యాసగా మాట్లాడ్డం, ఆ ప్రాంతాల వారిని హేళన చేయడం గాక, ప్రేక్షకుల్ని కడుపుబ్బ నవ్వించడమే ఈ ప్రదర్శనల ప్రధానోద్దేశం. ఆ ప్రధానపుద్దేశ్యాన్ని అద్భుతంగా నెరవేర్చుకున్నారు. ఈ ప్రదర్శకులు. ఈ ప్రహసన రచయిత శ్రీ ఎన్. ఆర్. నంది. దర్శకులు శ్రీ తాపీ చాణక్య, ఆ డ్రామా కంట్రాక్టరుగా, కవిగా - ప్రొప్రయిటర్‌గా, దర్శకులు శ్రీ బి. ఏ. సుబ్బారావు రాముడిగా, హాస్యనటి రమాప్రభ సీతగా, హాస్యనటుడు రాజబాబు లక్ష్మణుడిగా, కోళ్ళ సత్యం చాకలి తిప్పడుగా, లీలారాణి, తిప్పడి భార్యగా నటించి ప్రేక్షకుల్ని కడుపుబ్బ నవ్వించారు. హార్మోనిస్టు, తబలిస్టులుగా సంగీత దర్శకులు శ్రీయుతులు శాతినేని చలపతిరావు, జె. కె. వెంకటేష్ నటించారు. ఈ ప్రదర్శనల్లోని పాటలకు నేపథ్య సంగీతం కూర్చిందీ వీరే.

అల్లురామలింగయ్య అంటేనే గొల్లుననవ్వే జనం - ఆయన "నారాయణమ్మ" పాటపాడుతూంటే అందుకు అయిగా స్టేజీపై నటీ నటులంతా డాన్స్ చేస్తుంటే ప్రేక్షకులు విరగబడి నవ్వి నవ్వి అలిసిపోయారు.

అంతకుముందు శ్రీ పేకటం గణేశం, శ్రీ మాడా వెంకటేశ్వరరావు నిర్వహించిన ధ్వన్యనుకరణ కార్యక్రమాలు హాలులోని వారిని అచ్చెరువుపరిచాయి. మేకప్ ఆర్టిస్టు శ్రీ తారారావు భాస్కరరావు కేశాలంకరణను నెరపారు.

ఈ కార్యక్రమాలన్నీ ఒక ఫామిలీ ఫంక్షన్‌గా, పిక్నిక్ వినోదాలుగాజరిగాయన్న ఆనందం, సంతృప్తి ప్రేక్షకుల హృదయాల్లో హత్తుకుపోయాయి

ఈ కార్యక్రమాలకు ముందు సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఎ సుభాన్ స్వాగతం పలికారు. సంస్థ ఉపాధ్యక్షులు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు సంస్థ పురోభివృద్ధికి ప్రోత్సహించవలసిందిగా కోరారు.

ప్రముఖ హాస్యనటి శ్రీమతి సూర్యాకాంతం ప్రహసనంలోని ప్రత్యేకతను వివరించారు.

రేలంగి, శ్రీమతి ఛాయాదేవి. రచయిత్రి కె. రామలక్ష్మి ఏతెంచిన అతిథి ప్రేక్షకుల్లో ప్రముఖులు.

కార్యక్రమానంతరం సంస్థ ఉపాధ్యక్షులు శ్రీ జి. యస్ భూషణ్ ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న నటీనటులకు, దర్శకులకు, ఇతర సాంకేతిక నిపుణులకు కృతజ్ఞతలు తెలిపారు. వారిసందర్భ స్టేజిపై నుంచి ప్రేక్షకులకు పరిచయం చేశారు

ఈ మహానంద సమయంలో బి. సి. ఎస్. ఉద్యోగి శ్రీ సి. రామమోహన్ కళాసాగర్ సంస్థ యావజ్జీవిత సభ్యులుగా చేరుతూ వెయ్యిరూపాల విరాళాన్ని చెక్కురూపంలో అధ్యక్షులు శ్రీ సి. ముద్దు కృష్ణారెడ్డికి యిచ్చారు.

క్షణమైనా తీరికలేని ప్రముఖ దర్శకులను, సినీ నటులను, సాంకేతిక నిపుణులను ఒక చోట చేర్చి ఎన్నో ప్రయాసల కోర్చి, మద్రాసులో ఎన్నడూ జరగని అపూర్వ ప్రదర్శనలు ప్రదర్శించడం "కళాసాగర్ సంస్థ"కు గర్వకారణం. ఇలాగని పెద్దలు, ప్రముఖులు ఆ సంస్థ సభ్యులు ప్రశంసించడం యీ సంస్థ ప్రగతికి పునాది.

'కళాసాగర్' అధ్వర్యాన పెరియార్ థియేటర్‌లో జరిగిన "సీతమ్మోరి వనవాసం" డ్రామా ప్రహసనంలో రాముడుగా దర్శకులు శ్రీ బి. ఏ. సుబ్బారావు, లక్ష్మణుడుగా రాజబాబు

సినిమా

బావ దిద్దిన కాపురం ఆగష్టు 15 విడుదల

త్రిమూర్తి అల్యూమినియం ఫ్యాక్టరీని స్థాపించినవారు ముగ్గురు మిత్రులు. పెట్టుబడిదారు అరుణాచలం (ఎస్. వి. రంగారావు), మేనేజరు రాజారాం (సారంగపాణి), పనివాడు శివరాములు (ముత్తయ్య). ఇద్దరికీ సమాన భాగం యిస్తానని అరుణాచలం మాట తప్పాడు. ధర్మరాజు (ఆయన కుమారుడు) లండన్ వెళ్ళి తిరిగి వస్తూ సీతాపతిని, అతని భార్య ధనాన్ని, నర్తకి రాణిని వెంటబెట్టుకు వచ్చాడు. శివరాములు భార్య మంగమ్మ (కె. మాలతి) పెద్దకూతురు మీనాక్షి (అంజలీదేవి) కొడుకు పదేళ్ళ మోహన్, రెండోకూతురు కమల 4 వ ఏట తప్పిపోయింది. మేనమామ మలయా తీసుకుపోయిన మోహన్ 15 ఏళ్ళకు తిరిగివచ్చారు.

అరుణాచలం కొడుకు ధర్మరాజు (ఎం. ఆర్. రాధా) శివరాములు కూతురు మీనాక్షికి పెళ్ళి నిర్ణయించాడు. ముహూర్త సమయంలో సీతాపతి నర్తకి రాణిని (దేవిక) తీసుకురాగా రాణినే పెళ్ళాడతానన్నాడు ధర్మరాజు. శివరాముల కత్తితో బెదిరించి తాళి కట్టించాడు. ఆస్తి కోడలిపేర రాసి వెళ్ళిపోయాడు. ఆస్తి తనపేర తిరగరాయించుకొని ధర్మరాజు మీనాక్షిని పశువుల పాకలో వుంచి రాణిని, పతి ధనాన్ని భవనంలో ప్రవేశపెట్టాడు. మలయా నుంచి తిరిగి వచ్చిన మోహన్ తన్నెవరూ గుర్తించనందున ధర్మరాజు ఇంట్లో నౌకరుగా చేరి అక్క దుస్థితిని గమనించాడు. రాజారాం కూతురు వాణి (ఇ. వి. సరోజ) ని ప్రేమించాడు. మీనాక్షికి పుట్టిన బిడ్డను పతిధనం చంపబోగా చావగొట్టి చేవులు మూశాడు. ధర్మరాజు ఆస్తి మోసం చేసి వ్రాయించుకొని పతిధనం వెళ్ళగొట్టాడు. భార్యకు చేసిన అన్యాయానికి ధర్మరాజు పశ్చాత్తాపపడ్డాడా? మీనాక్షిని తిరిగి పరిగ్రహించాడా? మీనాక్షి తమ్ముణ్ని గుర్తించిందా? పతి, ధనం ఏమైనారు? అదే బి. ఆర్. ఆర్. పిక్చర్సువారు జి. రామకృష్ణ దర్శకత్వంతో నిర్మించిన 'బావదిద్దిన కాపురం' కథాంశం.

బి.ఎల్.ఎన్. ఆచార్య మాటలు, ఆదార్య, రామ్‌చంద్, మల్లిఖార్జునరావు పాటలు వ్రాయగా పెండ్యాల శ్రీనివాస్ సంగీతం సమకూర్చారు.

శ్రీ కల్యాణీ పిక్చర్స్‌ద్వారా ఈ చిత్రం ఆంధ్రలో అగస్టు 15న విడుదలౌతున్నది.

"హార్ టీత్" చిత్రంలో రాధాసలూజా

బందరులో నాటికల పోటీలు

బందరులోని శ్రీ గణేష్ నాటక కళాసమితి వారి అధ్వర్యాన సెప్టెంబరు 15 నుంచి సాంఘిక నాటికల పోటీలు నిర్వహించబడతాయి. మొదటిబహుమతి రు. 216 నగదు మరియు షీల్డు, రెండవ బహుమతి రు. 116 లు నగదు మరియు షీల్డు. పాల్గొనదలచినవారు వి. వి. రత్నం, ప్రధాన కార్యదర్శి, శ్రీ గణేష్ నాటక కళాసమితి, పార్కు రోడ్, బందరుకు వ్రాయవలెను.

"బావదిద్దిన కాపురం" చిత్రంలో అంజలీదేవి

చిత్ర సమీక్ష

అల్లరి అమ్మాయిలు

సరదాకోసం దొంగతనంచేసి విలువైన వజ్రాలను పోగొట్టుకొని, తిరిగి వజ్రాలతో పాటు తగిన వరులను పొందిన ముగ్గురమ్మాయిల కథ ఈస్టిండియా ఫిలిం కంపెనీ (ప్రై) లిమిటెడ్‌వారు సమర్పించు 'అల్లరి అమ్మాయిలు'.

పులిభద్రయ్య అనేపేరుమోపిన గజదొంగ వచ్చాడని పోలీసులు అతనికొరకుగాలించడం ప్రారంభిస్తారు. జాస్మిన్ అనే పేరుగల నర్తకిని పులిభద్రయ్య ప్రేమిస్తున్నాడని అక్కడ నిఘావేసివుంటే పులిభద్రయ్యను పట్టుకో వచ్చునని పోలీస్ పథకం వేస్తుంది.

నగరంలో ధనవంతుడైన వర్మకు గంగ, యమున, కావేరీ అనే ముగ్గురు కూతుళ్ళు, వీరు అల్లరిలో అందెవేసిన చేతులు సరదా కొరకు తండ్రి వర్మనుండి 30 లక్షల రూపాయల వజ్రాలు దొంగతనం చేసి బయటికి రాగానే రాజేష్ అనే దొంగ కాజేసి పారిపోతాడు. పోలీసు వెంబడించగా వజ్రాల పెట్టెను అమాయకుడైన హోటల్ సర్వర్ అమర్‌నాథ్ నుండి మరో గజదొంగ జూడో వానిని కాజేస్తాడు. జూడోను మోసగించి వానిని ఒకపులి ఎత్తుకపోతుంది. ఈ విధంగా వజ్రాలపెట్టె చేతులు మారుతూ వుంటుంది.

వర్మకు తనగితార్ గురువంటే ఎంతో గౌరవం. వర్మేపులిభద్రయ్య అనే అనుమానం పోలీసులకు కలుగుతుంది.

వజ్రాలను చేజేతులా దొంగలకు అప్పగించిన గంగ, యమున, కావేరీలు గజదొంగలైన రాజేష్, అమర్‌నాథ్, జూడోలను ప్రేమించారు. వజ్రాలు కూడా లభించాయి.

ఇందులో దొంగలెవరో అదే అంతు చిక్కని సస్పెన్స్. సెక్స్‌బాంబ్ పద్మిమ్ శృంగార నాట్యాలు, అడుగడుగునా ముగ్గురమ్మాయిల అల్లరి, ప్రేమ కలాపాలతోనూ, భయంకర స్టంట్లు, ఎన్నో గమ్మత్తులతో చిత్రం చకా చకా సాగుతుంది.

నూతన తారలు విజయగిరిజ, ప్రత్యేకంగా కవిత, జేమ్స్‌బాండ్ జయశంకర్ అద్భుతంగా నటించారు. డైలాగ్స్, పాటలు అనిసెట్టి, సంగీతం చక్రవర్తి, రాఘవనాయుడు రచించారు. డైరెక్షన్ బి. యస్. మూర్తి.

ఆంధ్రలో ఈ చిత్రాన్ని ఈస్టిండియా వారు విడుదల చేశారు.

— జనార్దనరెడ్డి

"మల్లమ్మ కథ"

నిర్మాత బి. శ్రీవెంచురామయ్య 'మల్లమ్మ కథ'ను శరవేగంగా చిత్రీకరిస్తున్నారు. ఇప్పటికప్పుడే 6 రీళ్ళు అయింది.

ప్రసాద్ స్టూడియోస్‌లో భారీ యెత్తున నిర్మించిన రెండు సెట్సు ఈ చిత్రంలో రెండు ప్రత్యేక ఆకర్షణలు. వీటిపై జూలై 11 నుండి 5 రోజులు నిర్విరామంగా షూటింగ్ జరిగింది. డా॥ సి. నారాయణరెడ్డి వ్రాసిన—

"ఎంతటి సరసుడవో రాయ
ఎంతటి చతురుడవో..."

అనేసరసశృంగారయుగళగీతిని నేత్రపర్వమైన ఓపెన్ టెర్రస్‌లో మూన్‌లైట్ సన్నివేశంగా విజయలలిత, రామకృష్ణలపై దర్శకులు శ్రీ సంజీవి అపూర్వంగా సెల్యూలాయిడ్‌పై మలిచారు.

రెండవ సెట్‌పై రామకృష్ణ, విజయలలిత, రాజబాబు, రమాప్రభ, రమాదేవి మొదలగువారు పాల్గొన్న కొన్ని దృశ్యాలను చిత్రీకరించారు.

ఈ చిత్రం అవుట్‌డోర్ షూటింగ్ జులై 27 నుండి జరుగుతున్నది.

శ్రీమతి శారద మల్లమ్మగా అపూర్వంగా నటిస్తున్నారు. జేమ్స్‌బాండ్ హీరోగా ప్రేక్షకుల్లో పేరందిన కృష్ణ ఈ చిత్రంలోని కొత్తతరహా నటన నందిస్తాడు.

ప్రేమ జంటగా విజయలలిత, రామకృష్ణ, మల్లమ్మ తండ్రిగా గుమ్మడి నటిస్తున్న ఈ చిత్రంలో సహతారాగణం - రాజబాబు, రమాప్రభ, ప్రభాకరరెడ్డి, రాధాకుమారి. రమాదేవి. నాగయ్య. హేమలత, లీలారాణి, బాలయ్య, సత్యనారాయణ, ఇందిర, విజయరాధిక, బేబిశ్రీదేవి, బేబి గౌరీ, బేబిసరోజిని.

శ్రీ ఎల్. వి. భుజంగరావు ప్రోత్సాహ సహకారాలతో నిర్మింపబడుతున్న ఈ చిత్రానికి దాసరినారాయణరావు మాటలు, దాశరథి, వీటూరి, నారాయణరెడ్డి, కొసరాజు పాటలు వ్రాశారు. కమ్మనిసంగీతాన్ని ఎస్.పి.కోదండపాణి, నేత్రపర్వమైన ఫొటోగ్రఫీని ఎ ఆర్. కె మూర్తి (కృష్ణ) కన్నుల పండువైన కళను కుదరవల్లి నాగేశ్వరరావు, శాస్త్రీయమైన చక్కని నృత్యాలను వెంపటి సత్యం నిర్వహించుకున్నారు.

కో డైరెక్టరు :: కె. వి. రావు.
కూర్పు - దర్శకత్వం :: ఎ. సంజీవి.

కలవారి కుటుంబం ఆగష్టు విడుదల

ఏడంతస్థుల మేడల్లోను, దివ్యసుందర భవనాలలోను నివసించినా, పూరిళ్ళలోవున్నా మానవులు కష్టసుఖాలకు, చీకటి వెలుగులకు, న్యాయాన్యాయాలకు అతీతులు కారని చాటి చెప్పే ఈ కొత్తతరహా చిత్రంలో కలవారుగానూ, లేనివారుగాను రామకృష్ణ హరనాథ్, చంద్రమోహన్, గుమ్మడి, రేలంగి, రాజబాబు, ప్రభాకరరెడి, రాజశ్రీ, విజయశ్రీ, సుమ, రమాప్రభ, నిర్మల, జ్యోతిలక్ష్మి, జయవిజయ, విజయలక్ష్మి శ్యామల మున్నగువారు నటించారు.

ఇటీవల మహాబలిపురం సముద్రతీరంలో కొన్ని ప్రణయ సన్నివేశాలు చిత్రీకరించబడ్డాయి. శ్రీ దాశరథి వ్రాసిన 'మాధవా రావేలా' యమునాతీరమున - నీకై వేచె రాధనురా" అనే యుగళ గీతాన్ని చంద్రమోహన్, సుమలపై చిత్రీకరించారు.

టి. వి. ప్రభాకర్ కథ, మోదుకూరి జాన్సన్, ఎస్. వి. రామారావు, మాటలు, దాశరథి ఆరుద్ర పాటలు, సత్యం సంగీతం సమకూర్చారు. స్క్రీన్‌ప్లే దర్శకత్వం టి. ప్రభాకర్ సమకూర్చిన ఈ చిత్రాన్ని ఆంధ్రలో శ్రీ కల్యాణి పిక్చర్స్‌వారు అగస్టు 3వ వారంలో విడుదల చెయ్యనున్నారు.

లలిత సంగీతం, సినిమా పాటలపోటీలు

"కళాజ్యోతి సాంస్కృతిక సంఘం, కావలి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సెప్టెంబరు మొదటి వారంలో జిల్లా స్థాయిలో లలిత సంగీతం, సినిమా పాటల పోటీలు నిర్వహించబడును. ప్రముఖ చలనచిత్ర సంగీతదర్శకులు ఈపోటీ న్యాయనిర్ణేతలుగ వ్యవహరిస్తారు. పోటీలలో పాల్గొనదలచిన అభ్యర్థులు "కోసూరు రమణయ్య, ప్రధాన కార్యదర్శి, కళాజ్యోతి సాంస్కృతిక సంఘం, కావలి, నెల్లూరు జిల్లా"కు వ్రాసి పూర్తి వివరములు పొంద వచ్చును.

నిర్మాత మృతి

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం వాస్తవ్యులు, సినీ నిర్మాత శ్రీ సూరవరపు భాస్కరరావు మద్రాస్ హాస్పిటల్‌లో అగస్టు 6 వ తేదీన చనిపోయారు.

"గ్యాన్‌గ్రెన్" అనేవ్యాధితో బాధపడుతూ చనిపోయారు. వీరు "సింగపూర్ సి. ఐ. డి." "నా తమ్ముడు" అనే తెలుగు చిత్రాలను నిర్మించారు.

'వింత దంపతులు' చిత్రంలో చంద్రమోహన్, జయ

కావలిలో తీవ్రరూపం దాల్చిన మంచినీటి కొరత : కాలేజీ నిరవధికంగా మూసివేత

(విశాలాంధ్ర విలేకరి)

కావలి, ఆగస్టు 9

కావలి పట్టణంలో మంచి నీటి కొరత తీవ్రరూపం దాల్చింది. రూములలో అద్దెకు వుంటున్న విద్యార్థులకు, రూములు అద్దెకు యిచ్చిన వారు నీళ్ళు యివ్వడం లేదు. అసలు యిల్లు గల వారికే నీరు చాలడం లేదు.

మున్సిపల్ టాంకులు నీళ్ళు తెచ్చే సమయంలో విద్యార్థులు కాలేజీలకు వెళ్ళి వుంటారు. ఈ కారణం చేత కావలి కళాశాలను విద్యార్థుల కోర్కెలపై నిరవధికంగా మూసివేశారు.

ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టు, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన 7 నీటి టాంకర్లను కావలి పంపించింది. జిల్లా కలెక్టర్ వచ్చి పరిస్థితి పరిశీలించి ప్రతిరోజు రైల్వేటాంకరుద్వారా రామన్నచెరువు నుండి నీటిని పంపే ఏర్పాటు చేశారు. అయినా నీటి సమస్య తీవ్రంగానే వుంది. పట్టణంలో ప్రజలు అపరిశుభ్రమైన నీటిని త్రాగుతున్నందున వివిధ రకాలైన వ్యాధులకు గురవుతున్నారు.

కమిటీ ఏర్పాట్లు

ఈ నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించుటకు పట్టణానికి, రక్షిత నీటి పథకాన్ని సాధించుటకై "కావలి మంచినీటి పథకం సంఘం" పేరుతో ఈ నెల 6 వ తేదీన ఒక కమిటీ ఏర్పడింది.

ఈ కమిటీకి అధ్యక్షులుగా కావలిరెవిన్యూ డివిజనల్ ఆఫీసరు, విశ్వోదయ రెక్టారు శ్రీ దొడ్ల రామచంద్రారెడ్డి కార్యదర్శిగా ఎన్నికయినారు.

రు. $2\frac{1}{2}$ లక్షల ఆస్తి దగ్ధం

బ్రాహ్మణచెరువులో

ఏలూరు, ఆగస్టు 9

పశ్చిమ గోదావరిజిల్లా పెనుగొండ శివారు గ్రామమైన బ్రాహ్మణ చెరువులో ఇటీవల 102 ఇళ్ళు అగ్ని ప్రమాదానికి గురై బుగ్గిపాలైనవి.

క్రైస్తవ దేవాలయం పఠాశ విద్యాలయం కూడా యిందులో వున్నవి. 256 కుటుంబాలవారు నిరాశ్రయులైనారు.

600 బస్తాల బియ్యం కాలిపోయింది. నష్టం రెండున్నరలక్షలరూపాయలు వుంటుందని అంచనా వేయబడింది.

జిల్లాకలెక్టర్. తదితర జిల్లా అధికారులు ఆ ప్రదేశాన్ని దర్శించి అగ్నిబాధితులకు ఒక వారానికి సరిపడే గ్రాసాన్ని ఏర్పాటు చేశారు. 25 వేల రూపాయల సహాయాన్ని, చీరలను బాధితులకు జిల్లా కలెక్టర్ మంజూరు చేశారు. అగ్ని నిరోధక కప్పులు గల నివాసాల నిర్మాణానికి అప్పులు మంజూరు చేస్తారు.

యువతులను దాచినందుకు కఠినశిక్షలు

విజయనగరం కోర్టు తీర్పు

విజయనగరం, ఆగస్టు 9

విజయనగరంలో శ్రీ సూరిశెట్టి రాఘవులు, అతని భార్య శ్రీమతి రాఘవలకు ఇద్దరుపిల్లలను దాచిన నేరానికిగాను భర్తకు 4 నెలలు, భార్యకు ఏండు నెలలు కఠినశిక్ష విధిస్తూ విజయనగరం అడిషనల్ జ్యూడిషియల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేట్ శ్రీ యం. వి. సుబ్బారెడ్డి జూలై 29 న తీర్పు చెప్పారు.

శ్రీ రాఘవులుకు సెక్షన్ 342 (ఐపిసి) క్రింద రెండు నెలలు, సెక్షన్ 365 (ఐపిసి) క్రింద రెండు నెలలు మొత్తం నాలుగు నెలల శిక్ష విధించబడింది. ఈ శిక్ష వేర్వేరుగా అనుభవించాలని కోర్టు తీర్పు చెప్పింది.

ఆదివారం సెలవు ప్రకటించని కొట్లు

రాజమండ్రిలో అధికారుల దాడి

రాజమండ్రి, ఆగస్టు 8

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ లేబరు కమీషనరు శ్రీ ఎస్. ఎ. ఎం. మూసీ, జిల్లా లేబరు ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. కేశవరావు మూర్తి, తదితరులు జూలై 30 వ తేదీన రాజమండ్రిలో ఆదివారం సెలవు ప్రకటించకుండా తెరచి వున్న కొట్లపై దాడిచేశారు.

మెయిన్ రోడ్డులోనూ, యితర ముఖ్య రహదారులలోనూ వున్న యీ కొట్లపై దాడి చేసి బి. వి. కాశీ విశ్వేశ్వరరావు, గాడిపాటి సుబ్బారావు, వత్తిచిన సత్యనారాయణరెడ్డి, బి. పి. వెంకటస్వామిలపై కేసులు పెట్టారు.

షాపులను బైట ప్రదేశంలో వారాంతపు సెలవులలో అమ్మకం సాగిస్తున్న వర్తకులపై నిఘావేసి వుంచాల్సిందిగా ఉద్యోగులను డిప్యూటీ కమిషనరు ఆదేశించారు.

జగ్గయ్యపేట పట్టణ యువజనసంఘం కార్యకర్తలసమావేశం

జగ్గయ్యపేట, ఆగస్టు 9

జగ్గయ్యపేట పట్టణ యువజన సంఘ కార్యకర్తల సమావేశం ఇటీవల జరిగింది. శ్రీ గోలి ముత్తులింగం సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో యువజన నాయకులు శ్రీ జె. వి. జయకుమార్ తాలూకా యువజన సంఘ కోశాధికారి శ్రీ షేక్‌బాబు ప్రసంగించారు.

ఇటీవల కాలంలో జరిగిన అనేక రాజకీయ పరిణామాలను శ్రీ విజయకుమార్ వివరించారు. భూ సంస్కరణలకు వ్యతిరేకిస్తూ భూస్వామ్య వర్గాలు చేస్తున్న విష ప్రచారాన్ని ఖండిస్తూ ప్రసంగించారు.

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని భూ సంస్కరణల దినోత్సవంగా జరపాలనీ పెద్ద ఎత్తున యువజనులను సమీకరించాలని నిర్ణయం తీసుకున్నారు

విద్యుచ్ఛక్తి యూనిట్‌రేటు పెంచడాన్ని ఖండిస్తూ తీర్మానించారు. వియత్నాంలో అమెరికన్ సామ్రాజ్యవాదుల పాశవిక కాండను ఖండిస్తూ మరో తీర్మానం చేశారు.

కోణం రిజర్వాయరు వెంటనే నిర్మించాలి

బీడీకాడ రైతుల సమావేశం డిమాండ్

చోడవరం, ఆగస్టు 9

కోణం రిజర్వాయర్ నిర్మాణం వెంటనే ప్రారంభించాలని చోడవరం తాలూకా బీడికాడలో జరిగిన రైతుల సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

40 గ్రామాల నుండి రైతులు యీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి శ్రీ భూమిరెడ్డి సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

తరచు అనావృష్టికి గురౌతున్న యీ ప్రాంతం అభివృద్ధికి కోణం రిజర్వాయర్ తక్షణం నిర్మించాలని కోరుతూ తీర్మానించారు.

ఈ ప్రాంతంలో తక్షణం కరువుపనులు ప్రారంభించాలనీ, రైతులకు ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలని, సన్నకారు రైతులకు, వ్యవసాయ కార్మికులకు స్వల్పవడీలకు దీర్ఘకాలిక రుణాలు యివ్వాలని, చోడవరంలో మార్కెట్టు నెలకొల్పాలనీ తదితర తీర్మానాలు చేశారు.

తెనాలి విద్యుత్ ఉద్యోగుల సంఘ సమావేశం

తెనాలి, ఆగస్టు 9

తెనాలి విద్యుత్ ఉద్యోగుల యూనియన్ సర్వసభ్య సమావేశం ఈనెల 2 వ తేదీన ఇచ్చట జరిగింది. రాష్ట్ర యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ యం. చంద్రమౌళి అధ్యక్షత వహించారు

ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు శ్రీ యం. సూర్యనారాయణ అధ్యక్షులుగా, శ్రీ కె. యస్. యన్. మూర్తి ఉపాధ్యక్షులుగా శ్రీ అన్నం కేశవరావు కార్యదర్శిగా, శ్రీ ఎ. రవీంద్రం, శ్రీ పి. అంకినీడు సహాయకార్యదర్శులుగా, శ్రీ జి. వెంకటేశ్వర్లు కోశాధికారిగా, మరి 9మంది సభ్యులతో కార్యవర్గం ఎన్నికైంది.

రేడియో

శుక్రవారం ఆగస్టు 11
శక 1894 ⁂ శ్రావణ 20

విజయవాడ

357.1 మీ. (840 కిలో సై.)

ఉదయం: 5-55 వందేమాతరం, భక్తోదయం: 6-02 అం. వా: 6-04 భక్తిరంజని: 6-40 సూక్తిముక్తావళి; 6-45 పొలంపనులు; 6-55 ప్రబోధ గేయాలు; 7-02 అం. వా: 7-04 కార్యక్రమ విశేషాలు; 7-05 తె. వా: 7-15 గాంధీ మార్గము; 7-25 చెంబై వైద్యనాథ భాగవతార్; 8-00 హిం. వా: 8-10 అం. వా: 8-20 హై. వలె; 9-00 హిం. వా: 9-02 అం. వా: 9-04 సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉన్నతర ప్రాథమిక పాఠశాలలకు; 12-05 వేణువు; 12-30 తె. వా: 12-40 కార్మికుల కార్యక్రమం: 1-10 పసిడి పంటలు; 1-20 చిత్రతరంగిణి; 1-30 తరుణీ మండలి; 1-59 వాతావరణ సూచన; 2-00 అం. వా; 2-10 ఉన్నత పాఠశాలలకు; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 వేణువు; 5-55 స్థానిక ప్రకటనలు; 6-00 అం. వా: 6-05 ప్రాం. వా: 6-15 పద్యపఠనం: 6-25 వ్యవసాయదారులకు; 6-30 చిత్రతరంగిణి; 6-55 కబుర్లు; 7-02 అం. వా: 7-04 కార్యక్రమ విశేషాలు; 7-05 తె. వా: 7-15 పంటసీమలు; 7-45 యువభారతి: 8-00 నడుస్తున్న చరిత్ర; 8-10 ఈమాసపు పాట: 8-15 ఉభయ కుశలోపరి; 8-30 విరామ సంగీతం; 8-35 ఈరోజు పార్లమెంటులో; 8-45 హిం. వా: 9-00 అం. వా: 9-15 భారత భారతి; 9-30 ఆంగ్లమున: 10-15 వయొలిన్; 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

ఉదయం: 6-00 వందేమాతరం; 6-02 అం. వా; 6-04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ; 6-10 భక్తిరంజని; 6-40 సూక్తిముక్తావళి; 6-45 వాద్యగోష్ఠి: 6-55 పాడిపంట: 7-02 అం. వా; 7-04 కార్యక్రమ వివరణ: 7-05 తె. వా; 7-15 గాంధీమార్గం 7-25 సంకీర్తనం 7-45 ఎస్ బాలాంబ; 8-00 హిం. వా; 8-10 అం. వా; 8-20 ఎస్. మీనాక్షి - వయొలిన్; 9-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉన్నతర ప్రాథమిక పాఠశాలలకు; 12-05 ఎస్. మీనాక్షి - వయొలిన్; 12-20 హిం. వా. 12-30 తె. వా; 12-40 కార్మికుంకార్యక్రమం: 1-10 చిత్రసీమ; 1-30 తరుణమండలి; 1-59 వాతావరణ సూచన; 2-00 పాఠశాలలకు; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 వి. వలె; 5-55 ప్రసార విశేషాలు: 6-00 అం. వా; 6-05 ప్రాం. వా: 6-15 ఉ. వా; 6-25 వ్యవసాయదారులకు; 6-30 గ్రామలక్ష్మి: 7-00 అనగ అనగ కథానిక; 7-05 తె. వా; 7-15 గ్రామస్థుల రేడియోగోష్ఠి: 7-45 సందికా కార్యక్రమం; 8-00 నడుస్తున్న చరిత్ర; 8-10 విరామ సంగీతం; 8-15 ఎస్. బాలాంబ 8-45 హిం. వా: (కడప మాత్రమే); 9-00 అం. వా: 9-15 భారత్-భారతి; 9-30 సోషల్: 10-15 వాద్య సంగీతం; 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

217.4 మీ. (1380 కిలో సై.)

ఉదయం: 6-30 వందేమాతరం; 6-40 రవీశ్వర అల్లా తేరేనాం: 7-00 హిం. వా; 7-02 కార్యక్రమావళి: 7-05 కర్ణాటక సంగీతం; 7-20 నవ్వులు పువ్వులు: 7-30 ఫిల్మిగానే: 7-50 రేడియో కలాకాల: 8-10 కర్ణాటక సంగీతం; 8-25 చిత్రసీమ; 8-50 ఉ. వా: 9-00 ప్రభా ఆరే: 9-30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2-00 వాద్య సంగీత్; 2-10 హిం. వా: 2-20 ఫిల్మిగానే; 2-30 బహినోన్ కేలియే: 3-00 హిం. వా: 3-02 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 సుగం సంగీత్; 5-45 ఫిల్మిగానే: 6-05 హిం. వా; 6-10 పాశ్చాత్య సంగీతం; 6-40 వైవిధ్య ప్రవంతి; 7-00 హిం. వా: 7-02 కార్యక్రమావళి: 7-05 లలిత సంగీతం: 7-20 కథాగీతిక; 7-50 పరిచయం 8-00 హిం. వా: 8-02 కార్యక్రమాల వివరణ: 8-05 మహిళా కార్యక్రమం; 8-35 ఈరోజు పార్లమెంటులో; 8-45 హిం. వా: 9-00 నైరంగ్: 9-15 ఉ. వా; 9-30 శాస్త్రీయ సంగీత్: 9-45 నైరంగ్ (ఉర్దూలో కార్యక్రమం): 10-30 ప్రసార సమాప్తి.

విశాలాంధ్ర

1972 ఆగస్టు 10 గురువారం

అమెరికా సామ్రాజ్యవాదుల రాక్షసత్వాన్ని ఖండించండి

తాము స్వేచ్ఛా ప్రపంచ అధినాయకులమనీ, తమ దేశం ప్రజా స్వామ్యానికి ఆదిపీఠమని చెప్పుకొనే అమెరికా పాలక వర్గం నేడు ప్రపంచ చరిత్రలోనే ఎన్నడూ కనీవినీ ఎరుగని రాక్షసత్వం మూర్తీభవించిన పాశవిక వర్గంగా తయారవుతూంది.

“ప్రజా స్వామ్యాన్ని రక్షించడం” కోసం 10 వేల కిలో మీటర్ల దూరంనుండి బయలుదేరి లక్షల సైన్యాలను దింపి ఇప్పటికి దాదాపు రెండు దశాబ్దాలుగా ఇండో-చైనాలో వారు చేయని దురాగతం అంటూ లేదు.

వియత్నామ్‌పై వారు జరుపుతున్న భయంకర యుద్ధంలో ఏ అంతర్జాతీయ యుద్ధ సూత్రాన్ని వారు పాటించడం లేదు. శిశువులు, రోగులు, స్త్రీలు అనే విచక్షణ లేకుండా వారు హతమారుస్తున్నారు. ఆస్పత్రులు, విద్యాలయాలు, చివరకు ఆనకట్టలు అనే వివక్ష లేకుండా సర్వం నాశనం చేస్తున్నారు విష వాయువులను, విష క్రిములను సైతం ప్రయోగించి ప్రజలనేగాక పచ్చని చెట్లు పైరు అనేవి లేకుండా మాడ్చి వేస్తున్నారు

ఇప్పుడు అందుతున్న వార్తలను బట్టి వియత్నామ్‌లో వాతావరణాన్నంతా కలుషితం చేయడానికి ప్రజలను అంధులను చేసేందుకు, ఉన్మాదులను చేసేందుకు కొత్తరకం ఆయుధాలను ప్రయోగించేనిమిత్తం సన్నాహాలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది

ఈ కొత్తరకం ఆయుధం-లేజర్ కిరణాల ప్రయోగంతో కూడి కంటిలోపల గల రెటీనా వెంటనే ధ్వంసం చేసి మానవుని కళ్ళు పోగొట్టగలదట దీనిని ఇదివరకే జంతువులపై అమెరికా నిపుణులు ప్రయోగించి చూశారు ఇప్పుడు దీనిని వియత్నామ్ యుద్ధంలో ప్రయోగించడానికి అమెరికా యుద్ధ తంత్రజ్ఞులు ఆలోచన చేస్తున్నారు.

తమ దేశ స్వాతంత్ర్య రక్షణకు దాదాపు రెండు దశాబ్దాలుగా రక్తం ధారపోస్తున్న వీర వియత్నామ్ ప్రజలముందు లక్షలకొలది అమెరికా సైన్యాలు ఏమీ చేయలేక పోయాయి టెలివిజన్, అణు రాకెట వంటి అత్యంతాధునిక ఆయుధాలు కూడా వారి స్వాతంత్ర్య కాంక్షను అణచలేక పోయాయి వీరోచిత వియత్నామ్ ప్రజల ధైర్య, సాహసాలను స్వాతంత్ర్య కాంక్షను మామూలు యుద్ధరంగంలో నాశనం చేయలేక అమెరికా సామ్రాజ్యవాదులు - విష వాయు ప్రయోగాలు, విష క్రిమి ప్రయోగాలు, చివరకు మనుష్యుల కంటిచూపుల్ని కూడా నాశనం చేసే లేజర్ కిరణ ప్రయోగం వరకు నడుస్తున్నారంటే అది అమెరికా పాలకుల అమానుషత్వానికి రాక్షసత్వానికి, నీచత్వానికి, అధఃపతనానికి నిదర్శనమే కాని, ఏ కనీస మానవ విలువలకు కూడా నిదర్శనం కాదు

అమెరికా సామ్రాజ్యవాదులు జరుపతలచిన ఈ అతి క్రూరాతిక్రూర మైన యుద్ధ ప్రయోగాలను వెన్వెంటనే విరమింపజేయమని' ప్రపంచంలో కనీస మానవతా ధర్మాన్ని కోరే ప్రతి ఒక్కరి కర్తవ్యమనీ అమెరికాను ప్రతి ఒక్కరూ ఎలుగెత్తి ఖండించాలని ప్రపంచ శాంతి సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ రమేశ్ చంద్ర విజ్ఞప్తి చేస్తున్నారు

అమెరికా సామ్రాజ్యవాదులు వియత్నామ్‌లో జరుపుతున్న ఘోర మారణహోమాన్ని అమానుష యుద్ధ ప్రయోగాల్ని ఖండించుచూ వియత్నామ్ నుండి తక్షణం అమెరికా వైదొలగాలనికోరుతూ ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయాన్ని ఉత్తరాలతో టెలిగ్రాములతో ముంచెత్తవలసిందిగా ఆంధ్ర ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాం

విజయనగరంలో రిక్షా డ్రైవర్ల సమ్మె

విజయనగరం ఆగస్టు .

విజయనగరంలో సారా వ్యాపారులకు రిక్షాకార్మికులకు ఈ నెల ఒకటవ తేదీ కొట్లాట జరిగింది 2 వ తేదీ రిక్షాకార్మికులు పాక్షిక సమ్మె చేశారు

పోలీసులు 11 మంది సారావ్యాపారులకు చెందినవారిని అరెస్టు చేసి అనంతరం బెయిలుపై విడుదలచేశారు విజయనగరంలో సారా వ్యాపారులు తమ సరిహద్దులో నాటు సారా తయారీనినిరోధించుటకు కొంత మంది కాపలాదారులను నియమించారు వీరు ప్రతి రోజూ విజయనగరం సరిహద్దులలో తిరుగుతూ వుంటారు. వీరితో ఎక్సైజ్ డిపార్టుమెంటు జవాను కూడా వుంటాడు

అదేవిధంగా ఈనెల 1 వ తేదీ రాత్రి విజయనగరానికి సమీపంలో ఒక గ్రామంలో సారాత్రాగి తిరిగి వస్తున్న కొంతమంది కాపలాదారులకు, రిక్షా డ్రైవర్లకు మధ్య ఘర్షణ జరిగింది. ముగ్గురు రిక్షా డ్రైవర్లను సారా వర్తకుల మనుష్యులు కొట్టారు. మరుసటిరోజు ఉదయం రిక్షాలు నడపరాదని పాక్షికమైన సమ్మెను డ్రైవర్లు ప్రారంభించారు. రెండవ పూట యథాప్రకారం రిక్షాలు తిరిగాయి.

సారా వర్తకులకు చెందిన 11 మందిని 2 వ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ అరెస్టు చేసి బెయిలుపై విడిచి పెట్టినట్లు సర్కిల్ ఇన్స్పెక్టరు తెలియజేశారు

రేపల్లెలో వైద్య ఉద్యోగుల సంఘ నిర్మాణం

రేపల్లె, ఆగస్టు 9

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా ప్రభుత్వ ఆసుపత్రి శనివారం సమావేశం ఈనెల 6 వ తేదీన జరిగింది. శ్రీ వై. జె. రామారావు అధ్యక్షత వహించారు

సమావేశ ప్రారంభంలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మేకా రామకోటేశ్వరరావు సంఘ నిర్మాణం ఆవశ్యకత గురించి ప్రసంగించారు అనంతరం జిల్లా వైద్యోద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ అడుసు శివరామకృష్ణయ్య ప్రసంగిస్తూ రాష్ట్ర సంఘం, జిల్లా సంఘాలు సాధించిన విజయాలను వివరించారు ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానం ఇటీవల రాష్ట్ర సంఘానికి ప్రభుత్వానికి మధ్య కుదిరిన ఒప్పందంగురించి శ్రీ శివరామకృష్ణయ్య వివరించారు

అనంతరం రేపల్లెలో బ్రాంచి ఏర్పాటు చేయుటకు అంగీకరించబడింది. ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్‌కు అనుబంధించుటకు నిర్ణయించారు ఈ సమావేశంలోనే కార్యవర్గం ఎన్నికైనది.

శ్రీ అబ్దుల్ జబార్ అధ్యక్షులుగా, శ్రీ పి. జె. రామారావు కార్యదర్శిగా, పి. యూసుఫ్ పీరాసాయి కోశాధికారిగా, శ్రీ పి. పాండురంగారావు షేక్ అబ్దుల్ రహమాన్‌గార్లతోకూడిన కార్యవర్గం ఎన్నికైనది

ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ

అనుబంధ కళాశాలల టీచర్ల సమస్యలు

పరిష్కారానికి ఆందోళనమినహా మార్గంలేనిస్థితిని కల్పిస్తున్న మేనేజిమెంట్ల పెత్తందారీ వైఖరి

శ్రీ ఎం.జె. మాణిక్యరావు

ప్రధాన కార్యదర్శి, అనుబంధ కళాశాలల అధ్యాపకసంఘం (ఆంధ్రప్రాంతం)

ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయాలకు అనుబంధించబడిన ప్రైవేటు కళాశాలల ఉపాధ్యాయుల సమస్యలు నానాటికీ తీవ్ర రూపం దాలుస్తున్నాయి.

ఉపాధ్యాయుల మేనేజిమెంట్లు సాగిస్తున్న నిర్దాక్షిణ్యమైన దాడి, నెలల తరబడి ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించని దురాగతాలు మితిమీరిపోతున్నాయి.

ఏ కొద్ది కళాశాలల్లో తప్ప, మిగిలిన వాటిలో నాలుగు నెలలుగా జీతాలు చెల్లించడంలేనందున ఉపాధ్యాయులు వీధిలో ముఖం చూపలేకపోతున్నారు. ప్రభుత్వం వద్దకి రాయబారం వెళ్ళదలచిన దృష్ట్యా తమ ఆందోళనను కొంతకాలం వాయిదా వేసుకోవడం జరిగింది

మే నుండి జూలై వరకూ యివ్వవలసిన అదనపు యు జి సి స్కేల్ తాలూకు బకాయీలను వెంటనే చెల్లించాలి జీతం తాలూకు ఇదివరకటి బకాయీలనుకూడా వెంటనే చెల్లించాలి

మేనేజిమెంట్లు స్వార్థ ప్రయోజనాలకోసం విద్యా సంస్థలను అధికార చెలాయింపు, దోపిడీ కేంద్రాలుగా మార్చాయి

ఉదాహరణకు నూజివీడులోని డి ఎ ఆర్ కాలేజి మేనేజిమెంటు 1971 లో 5 నెలల జీతాలు చెల్లించలేదు. దానికై గ్రాంటుగా పొందిన 1½ లక్షలను వేరే ప్రయోజనాలకు వినియోగించింది

ఈ విషయమై ప్రభుత్వానికి రిపోర్టు యిచ్చినా, యింతవరకూ అతీగతీ లేదు

3. 1964 నుంచీ ప్రైవేటు కళాశాలల్లోని ఉపాధ్యాయుల, ఇతర ఉద్యోగుల జీతాలను సైతం ప్రభుత్వమే భరిస్తోంది అయినప్పటికీ ప్రభుత్వం ఇచ్చే అడ్వాన్సు మొత్తాల్లో 5 శాతం కోతపెడితేనే జీతాలు చెల్లించలేని దుస్థితిలో కళాశాలలు ఉన్నాయి పూర్తిగా జీతాల చెల్లింపు వాటికే వదిలిపెడితే చెల్లించగలగడం కల్లో మాట!

ఉపాధ్యాయుల జీతాలను ప్రభుత్వమే నేరుగా చెల్లించాలి

కనీసం 1972 అక్టోబరు నాటినుంచైనా ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించే పద్ధతి ప్రారంభించాలి ఇందువల్ల ప్రభుత్వానికి ఆర్థికంగా అదనంగా పడే భారం ఏమీ ఉండదు.

గ్రాంటువాని కాలేజీలకు వెంటనే గ్రాంట్లను ఇవ్వాలి అవి దివాలాతీసే స్థితిలో ఉండి ఏదే ఏదే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదు వాటిలో చాలా కళాశాలలు గ్రాంటుపొందటానికి అర్హతలు ఎప్పుడో సంపాదించుకున్నాయి,

పెత్తందారీ ధోరణులు

జీతాలు చెల్లించలేగిన స్థితిలో వున్నప్పటికీ కళాశాలలు పెత్తందారీ మనస్తత్వంతో ఉపాధ్యాయులను కాల్చుకుతినే పద్ధతు లవలంబిస్తున్నాయి. ఏదో ఒక సాకు చెప్పి, ఉపాధ్యాయులను సర్వీసునుండి తొలగిస్తున్నాయి. జి. వో. 1472 ఉపాధ్యాయుల కిచ్చిన ఉద్యోగ భద్రత నిస్తుంది. అయినప్పటికీ కళాశాలలు ఆ జి వోను మాటవరసకు అంగీకరిస్తున్నా ఆచరణలో దాన్ని ఉల్లంఘిస్తున్నాయి.

ఉదాహరణకు విశాఖలోని ఏ.వి.ఎన్ కాలేజీమేనేజిమెంటు తాను తొలగించిన 31 మంది టీచర్లను తిరిగి చేర్చుకోవడానికి నిరాకరించడంద్వారా ప్రభుత్వ ఉత్తర్వును తోసిరాజంది డైరెక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ పట్టుదలవల్ల మేనేజిమెంటు ఆటలు సాగలేదు కాని, సాధారణంగా మేనేజిమెంటు మాటే నెగ్గడం రివాజు

నర్సాపూర్‌లోని టి. జి. బి. ఎస్ ఉమన్స్ కాలేజి ప్రభుత్వ సాయం పొందే తరుణంలో, ముగ్గురు టీచర్లను తొలగించింది మిగిలిన కొందర్ని డిప్రమోట్ చేసింది

నర్సాపూర్ కాలేజీలో తొలగించిన టీచర్లను చేర్చుకోవాలి డిప్రమోషన్ పొందినవారిని వారి పూర్వ స్థానాల్లో నియమించాలి అది జరిగేవరకూ డి. ఇ వో. ద్వారా కళాశాలకు యిచ్చే గ్రాంట్లన్నీ నిలుపుదల చేయాలి

నిడుదవోలులోని పి బి. ఎన్. కాలేజీకి యీ విషయంలో పెద్ద చరిత్ర వుంది దాని ప్రత్యేకతే వేరు ప్రభుత్వమూ, విశ్వవిద్యాలయమూ కూడా విచారణ జరిపింది అయినప్పటికీ యీ కళాశాల మేనేజిమెంటులో యీషణ్మాత్రమూ మార్పు రాలేదు

ఉదాహరణకు ముగ్గురు టీచర్లను ఒక నెల వాయిదా యిచ్చి తొలగించడం జరిగింది డైరెక్టర్ ఆఫ్ హ్యయర్ ఎడ్యుకేషన్ స్టే ఆర్డర్ యిచ్చారు. అయినా, దాన్ని చిత్తుకాగితంలా తీసివతల పారెయ్యడం జరిగింది, ఆ టీచర్లు యింతవరకూ కాలేజీ ఆవరణలో కాలు పెట్టిన పాపాన పోలేదు

(బి) ముగ్గురు పర్మనెంట్ టీచర్లకు సంజాయిషీ నోటీసులు ఇవ్వబడినవి వీరిని ఏ క్షణంలోనైనా తొలగించే ప్రమాదముంది

ప్రజల నుంచి ప్రభుత్వం నుంచి విరాళాల గ్రాంట్ల రూపంలో వచ్చిన లక్షల రూపాయలతో ఈ కళాశాల అభివృద్ధి చేయబడింది అయితే ఈ కళాశాల కరస్పాండెంట్ తనకు ఇష్టమొచ్చిన వారిని చేర్చుకుంటూ లేని వారిని తొలగిస్తూ, కళాశాలను తన స్వంత ఎస్టేటుగా పరిగణిస్తున్నారు కాలం చెల్లిన విధానాలను అవలంబిస్తూ, టీచర్లను తొలగించటాన్ని గురించి ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని ఈయన చెప్పుకుంటున్నాడు ఈ సంస్థ అభివృద్ధికి ఈయన పెద్ద అటంకంగా తయారయ్యాడు

ఈ సంస్థబాధ్యతలనుకొనసాగించేఅవకాశంయింకా ఈ కరస్పాండెంట్‌కు యిస్తే కళాశాలకు తీవ్ర నష్టం జరుగుతుంది. అందువల్ల ఎటువంటి జాప్యం లేకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి.

సర్వీసు భద్రత:
నేరుగా జీతాలు చెల్లింపు

5. సర్వీసుకు భద్రత లేకపోవటం ఉపాధ్యాయులలో వృత్తిపట్ల గల ఉత్సాహాన్ని చంపివేస్తుంది ఫలితంగా టీచర్లు నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు.

అందువల్ల జి ఓ 1472 ను ధిక్కరించి వ్యవహరిస్తున్న మొండి యాజమాన్యాలపై గట్టి చర్యలు తీసుకొని. డి. ఇ. ఓ ద్వారా టీచర్లకు వేతనాలు చెల్లించే ఏర్పాట్లు చేయాలి.

6. అనేకసార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ జూనియర్ లెక్చరర్లకు 400 - 600 స్కేలును అమలుపరచలేదు. ఈవిషయంలో సత్వరమే చర్యలు తీసుకోవాలి

7. ఎయిడెడ్ కళాశాల టీచర్లకు కూడా పెన్షన్ పథకాన్ని వర్తింపజేయాలి. విద్యకోసం తమ జీవితాలను వెచ్చించిన శ్రీ పెద్దాడ రామస్వామి వంటి ప్రముఖ కాలేజీ టీచర్లు, పెన్షన్ పథకం ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తూ దుర్భర జీవితాలను గడుపుతున్నారు ఇతరచోట్ల పని చేసే టీచర్లకు ఈ పథకాన్ని అమలుపరుస్తూ, కాలేజీ టీచర్లకు అమలుపరచకపోవటంలో గల కారణమేమిటో అర్థంకాకుండా వుంది.

ట్రిపుల్ బెనిఫిట్ పథకాన్ని రిటైర్డు టీచర్లకు వర్తింపజేయటం ద్వారా వారికి న్యాయం చేకూర్చాలి

8 ఇంకా అపరిష్కృతంగావున్న అనేక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి.

పరిస్థితి తీవ్రతను గుర్తించి ప్రైవేట్ కళాశాల టీచర్లకు సహాయం చేసేందుకు సమగ్రమైన చర్యలు తీసుకోవాలి.

ప్రైవేట్ కళాశాలలో ఉద్రిక్త పరిస్థితి నెలకొని వుంది పైన పేర్కొనబడిన కోర్కెల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోకపోయినట్లయితే, టీచర్లకు ఆందోళనను ప్రారంభించటం మినహా మరో ప్రత్యామ్నాయం లేదు.

పాకలపాడు కరణం అక్రమాలు

నర్సీపట్నం తా॥ యువజన నాయకుని హెచ్చరిక

నర్సీపట్నం, ఆగస్టు 8

విశాఖజిల్లా నర్సీపట్నం తాలూకా కృష్ణదేవి పేట ఫిర్కా పాకలపాడు కరణం బంజరు పట్టాలు శిస్తులు, అప్పుల విషయంలో అనేక అక్రమాలు చేస్తున్నారనీ, వాటిపై ప్రభుత్వానికి కొన్నిసార్లు రిపోర్టు చేసినా, పట్టించుకోలేదని తాలూకా యువజన సంఘ కన్వీనరు శ్రీ వి. మాకిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు

ఆ ప్రకటనలో యిలా వుంది

ఈ కరణం అప్పన్నపాలెంలో 20 సంవత్సరాలనుండి బంజరు సాగుచేస్తున్న గిరిజన రైతులకు పట్టాలిస్తానని చెప్పి ప్రతి ఏటా వారినుండి పైసలు, మినుములు పట్టుకుపోతూ ఒక్కొక్కరి నుండి చిక్కినంత వసూలు చేస్తున్నాడు. కానీ వీరికన్నా ఎక్కువ యిచ్చిన వారికి పట్టా లొచ్చాయని, వీరిని వెంటనే సాగు నుండి తొలగి పోవాలనీ, లేనిచో గుడిసెలు పీకి వేయిస్తామని బెదిరించుచున్నారు. అలాగే దిబ్బలపాలెంలో సుమారు 25 సంవత్సరాల నుండి సాగు చేస్తున్న ఒక పేద రైతును ప్రతి ఏటా పట్టా గురించి డబ్బు అడుగుతూ అతనికి పోటీగా మరో ధనిక రైతును నిలబెట్టాడు. ఇదే విధంగా ప్రసవాడ. పుత్రిగనిరంపేటలో వున్న హరిజన, గిరిజన రైతులనుండి పట్టాల పేరుతో డబ్బు వసూలు చేస్తున్నారు.

ఇక శిస్తుల విషయంలో చెల్లించిన శిస్తు కునగానికి రసీదు ఇవ్వటం, కొందరికిఅసలు యివ్వక పోవటం జరుగుతున్నది. అదేమిటని అడిగితే మండిపడటం మామూలైంది

అప్పుల కోసం గిరిజనులు దరఖాస్తుమీద సంతకాలకు వెళితే డబ్బులిస్తేగాని సంతకం పెట్టనని చెపుతూ, రేపు మాపు అని తిప్పు కుంటున్నాడు. అప్పు వచ్చిం తర్వాత నూటి కింతని పుచ్చుకుంటున్నారు.

ఈకరణం అన్యాయాలతో హరిజన గిరిజనులను పెద్దెకాధల పట్ల వారు తమ భయాందోళన వ్యక్తంచేశారు

కనుక పైవిషయాలపై తక్షణం విచారణ జరిపి హరిజన, గిరిజనులకు న్యాయం కలుగచేయనిచో విషమపరిస్థితులేర్పడ గలవని శ్రీ మాకిరెడ్డి తమ ప్రకటనలో ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

శ్రీ నూకరాజు మృతి

యూరు, ఆగస్టు 9

కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు శ్రీ పంది నూకరాజు ఇటీవలపాముకాటువలన మరణించారు

చేనేత కార్మికునిగా వుంటూ వచ్చే ఆదాయంచాలక సమిష్ఠిగామమైన పోడుపు ప్పాడులో వ్యవసాయకార్మికుడుగా పనిచేస్తు వుండేవాడు

ఆయన వయస్సు 36 సంవత్సరాలు భార్య, ముగ్గురు పిల్లలుగలరు. స్థానిక పార్టీ సభ్యులంతా ఆయన కుటుంబానికి సానుభూతి అందచేశారు.

కొవ్వూరుతాలూకాలో పూరిళ్ళ బంకుల పీకివేతకు నిరసన

ప్రత్యామ్నాయ స్థలాలు చూపేందుకు కలెక్టరు హామీ

నెలూరు, ఆగస్టు 8

నెల్లూరుజిల్లా కొవ్వూరు తాలూకాలో గ్రాండ్ ట్రంకురోడ్డుకిరుప్రక్కలవున్న పూరిగుడిసెలు బంకులు తొలగిస్తున్నందుకు నిరసన తెలుపుతూ వందలాది పేదలు జిలాకలెక్టరు దగ్గరకు రాయబారం వెళ్ళారు.

ప్రకాశం శతజయంతి ఉత్సవాలఏర్పాట్లు గురించి ఈ నెల 4 న కొవ్వూరులో జరిగిన సమితి సమావేశానికి జిల్లాకలెక్టరు, జిల్లా పరిషత్ ఛైర్మన్ హాజరయ్యారు ప్రత్యామ్నాయ స్థలాలు చూపకుండా యిళ్ళు తొలగించడం అన్యాయమనీ, అలాంటి పుత్తర్వుపై స్టే యివ్వాలని పేదప్రజలు కోరారు దీర్ఘకాలంగా పెండింగులోవున్న యింకాఅనేకవందలమంది పేదల అర్జీలను కూడా విచారించి వెంటనే వారికి యిళ్ళస్థలాలు యివ్వాలని తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చంద్రమోహన్, తాలూకా వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీ వెంకటసుబ్బయ్య పేదల తరపున అర్జీలిచ్చి విజ్ఞప్తి చేశారు

సమితి సమావేశంలో పాల్గొన్న జిల్లా రైతు సంఘ సహాయ కార్యదర్శి శ్రీ గునుపాటి రామచంద్రయ్య రజతోత్సవాల సందర్భంలో యిళ్ళ స్థలం లేని వారు లేకుండా చేయాలని అఖిల భారత కాంగ్రెసు కమిటీ తీర్మానించిందని, హరిజన, గిరిజనులకే గాక ఆస్తి లేని అన్ని వర్గాల వారికి యిళ్ళ స్థలాలు యిచ్చేందుకు పెద్ద స్కీము తయారు చేస్తున్నట్లు చెప్పే ప్రభుత్వం తల దాచుకొనేందుకు ఎక్కడా జానెడు స్థలం లేక రోడ్లు కిరుప్రక్కలా కాపురాలుంటున్న వారి పూరి గుడిసెలు పీకి పారవేయటం కన్నా అన్యాయం మరొకటి లేదన్నారు.

వెంటనే జిల్లా కలెక్టరు ఇలాంటిచర్యలను ఆపుచేయించాలని, ప్రత్యామ్నాయ స్థలం చూపేవరకు వారు అక్కడే వుండేందుకు అవకాశమివ్వాలని కోరారు సమితి అధ్యక్షులు కూడా యిదే విధంగా విన్నవించారు.

ఇళ్ళు పీకివేయటాన్ని ఆపుచేయించి, ప్రత్యామ్నాయ స్థలం చూపిస్తాననీ, ఇళ్ళ స్థలాలు త్వరలో మంజూరు చేస్తామని జిల్లా కలెక్టరు హామీ యిచ్చారు.

తాలూకాలో సాగుతున్న ఎరువుల బ్లాక్ మార్కెట్, దొంగ వ్యాపారం, గురించి శ్రీ రామచంద్రయ్య వివరించారు. విద్యుత్ రేటు పెంపుదలపై రైతుల ఆందోళనను కలెక్టరు దృష్టికి తెచ్చారు.

సమితి ఉపాధ్యక్షులు శ్రీ కృష్ణప్రసాద్ కరువు నిధులు కెటాయించటంలో మెట్ట మాగాణి తాలూకాలనే విచక్షణ లేకుండా అన్ని ప్రాంతాలలోని కరువు పీడితులకు సహాయం అందించాలని కోరారు

సంజీవయ్య పేరిట స్మారక బహుమతి

న్యూఢిల్లీ ఆగస్టు 4

శ్రీ దామోదరం సంజీవయ్య జ్ఞాపకార్థం రాజధానిలో ప్రతి ఏటా తెలుగుభాషా, సాహిత్యాలలో విశేషంగా కృషి చేసిన వారికి బహుమతి నివ్వాలని, ఢిల్లీ తెలుగు సాహితీ సర్వసభ్య సమావేశం నిన్న సాయంత్రం నిర్ణయించింది

తెలుగు సాహితి ప్రారంభ మైనప్పటి నుండి శ్రీ సంజీవయ్య, అధ్యక్షులు అలాగే అఖిలభారత తెలుగు రచయితల సంఘానికి కూడ వారు అధ్యక్షులుగా వుండేవారు.

ఈ సాహిత్య బహుమతి విధానాలను రూపొందించేటందుకు ఒక ఉపసంఘం నిర్ణయింపబడింది శ్రీ సంజీవయ్య స్మారక ఉపన్యాసాలను ప్రతి ఏటా ఏర్పాటు చేసేందుకు కూడ తెలుగు సాహితి తీర్మానించింది

1972-73 సంవత్సరానికి కార్య నిర్వాహక వర్గాన్ని సర్వసభ్య సమావేశం ఏక గ్రీవంగా ఎన్నిక చేసింది

అధ్యక్షులు: శ్రీ వేమూరి ఆంజనేయ శర్మ, ఉపాధ్యక్షులు: శ్రీ భమిడిపాటి సుబ్బరామేశ్వరరావు, కార్యదర్శి: శ్రీ కె. వి. భాస్కరరావు సహాయ కార్యదర్శి: శ్రీ ఏడిద గోపాలరావు, కోశాధికారి: శ్రీ గరిమెళ్ళ వెంకట సీతారామ్, కార్యవర్గ సభ్యులలో శ్రీ యుతులు మహీధర నళినీమోహన్, వి. కృష్ణమూర్తి, కమూరిలస్వామి, బలివాడ కాంతారావు, విస్సుభట్ల రామచంద్ర, శ్రీమతి వక్కలంక సంకారావు, తలసిల రామచంద్రరావు వాడ్రేవు పతంజలి, ఆర్. సత్యనారాయణ, ఏ. విశ్వనాథరావు వున్నారు.

పాత కార్యనిర్వాహకవర్గం "తెలుగు సాహితి" వికాసానికి జరిపిన కృషికి, సర్వసభ్య సమావేశం ప్రశంసలను తెలియజేసింది.

గుంటూరుజిల్లా గ్రామాలనుగుంటూరు డి ఇ ఆఫీసుకు కలపాలి

మంగళగిరి ఆగస్టు 8

గుంటూరు తెనాలి తాలూకాల లోని కొన్ని గ్రామాలను విద్యుత్ శాఖాపరంగా ఒంగోలు డివిజన్‌కు కలపడంతో ఈ గ్రామాలలోని రైతులు పంచాయితీలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది ప్రతి చిన్నపనికి ఒంగోలు డి ఇ ఆఫీసుకు వెళ్ళవలసి వస్తున్నది

గుంటూరు తాలూకాలోని నూతక్కి, మెల్లెంపూడి చిర్రావూరు, గుండిమెడ, కొంచాయి రామచంద్రపాలెం తెనాలి తాలూకాలోని వీర్లపాలెం శృంగారపురం, రేవేంద్రపాడు మొదలైన గ్రామాలు ఒంగోలు డివిజన్‌కు కలుపబడ్డాయి

ఈ గ్రామాలలో 3 వేల వరకు మోటారు పంపుసెట్లు పనిచేస్తున్నవి. కొత్తగా మోటారు పంపుసెట్లు కొరకు ఎందరైనా అనుమతి కొరకు అర్జీ పెట్టుకుంటే ఈ ప్రాంతానికి వంద మైళ్ళలో వున్న ఒంగోలుకు వెళ్ళవలసి వస్తున్నది కాగా ఒక్కొక్క పంపుసెట్టుకు రు 500 ముడుపు చెల్లించుకొంటేనేగాని డివిజన్ ఆఫీసులో అనుమతి రావడంలేదని రైతులు అంటున్నారు

వీర్లపాలెం గ్రామంనుండి ఇటీవల ఆరు బావులకు మోటారు పంపుసెట్లు బిగించుకొనుటకు రైతులు అర్జీలు పెట్టుకుంటే ముడుపులు చెల్లించిన ముగ్గురు రైతులకు అనుమతి యివ్వబడినది మిగతా ముగ్గురి అర్జీలు తొక్కిపెట్టబడ్డాయని అంటున్నారు

యీ ఆఫీసులో పంచాయితీ సర్పంచ్‌లనుకూడా అసభ్యంగా మాట్లాడటం కూడా జరుగుతున్నదని తెలుస్తున్నది

నూతక్కి గ్రామ పంచాయితీ వీధి లైటు పెంచుతూ 1970 ఆగస్టు 30వ తేదీ తీర్మానంచేసి అనుమతికొరకు పంపితే అంతకన్నా వెనుక తీర్మానం చేసి పంపించిన రేవేంద్రపాడు పంచాయతీకి అనుమతి యిచ్చారు కాని నూతక్కి పంచాయితీకి అనుమతి రాలేదు

ఈ విషయం తెలుసుకొనుటకు నూతక్కి సర్పంచ్ శ్రీ జొన్నలవెంకటరెడ్డి ఒంగోలు డివిజనల్ ఆఫీసుకు వెళ్ళి విచారించగా ఆయనకు సమాధానం చెప్పకపోగా డివిజనల్ ఇంజనీరు శ్రీ ఆర్ వి నాయుడు దుర్భాషలతో కించపరుస్తూ మాట్లాడారు

ఈ ఆఫీసుకు వెళ్ళిన అనేకమంది ఈ విధంగా అవమానంపొందవలసి జరుగుతూ వుంది ఈగ్రామాలకు అయిదుమైళ్ళలోవున్న తాడేపల్లి అసిస్టెంట్ ఇంజనీరు ఆఫీసు 18 మైళ్ళలోవున్న గుంటూరులోని డివిజనల్ ఇంజనీరు ఆఫీసుండగా వందమైళ్ళలో వున్న ఒంగోలు ఆఫీసుకు కలపడం అన్యాయమనీ వెంటనే యీ గ్రామాలను గుంటూరు డి ఇ ఆఫీసుకు కలపాలని రైతులు కోరుతున్నారు. (వి. వి.)



లేఖలు

వర్క్‌చార్జిడ్ ఉద్యోగుల రిట్రెంచ్‌మెంటు సమస్య

మహాశయా,

పోచంపాడు ప్రాజెక్టు కాలువల త్రవ్వకం డివిజన్‌లోని వర్క్‌చార్జిడ్ ఎంప్లాయీస్‌కు ఆగస్టు 31 వ తేదీ వరకు మాత్రమే రిట్రెంచి మెంటు నోటీసులు య్యివబడాయని (శ్రీ వై. ఎల్లారెడ్డి ఎం ఎల్ ఎ. (కమ్యూనిస్టు) సావధాన ప్రశ్నకు మేజర్ ఇరిగేషన్ మంత్రి శ్రీ నరసారెడ్డి సమాధానం చెప్పారు.

కాలువల త్రవ్వకం డివిజన్‌లోను, సబ్ డివిజన్లలోను పనులు కొనసాగుతున్నాయనీ, యీ పరిస్థితిలో, పనులు జరుగుతున్న డివిజన్ లోకి ఉద్యోగుల్ని బదిలీ చెయ్యడానికి బదులు వారిని ఎందుకు రిట్రెంచి చెయ్యాలని ఆయన ప్రశ్నించారు

నైపుణ్యం గల కార్మికుల రిట్రెంచి మెంటు విషయంలో మాట్లాడుతూ, వారు సహకార సంఘాలను ఏర్పాటు చేసుకుని, ప్రాజెక్టులో పనులు వున్నప్పుడు. వాటిని పూర్తిచేసుకోవచ్చునని, అందుకు ప్రభుత్వంవారికి అవసరమైన పరికరాలను, యంత్రాలను యిస్తుందనీ మంత్రి చెప్పారు

ఐదు సంవత్సరాల కంటే ఎక్కువ సర్వీసు గల నిపుణులైన కార్మికులకు ప్రత్యామ్నాయ ఉద్యోగాలివ్వాలి. ఐదు సంవత్సరాల కంటే తక్కువ సర్వీసుగల కార్మికులకు లేబరు సహకారసంఘాల్లో అవకాశం కల్గించాలి.

భవిష్యత్ కార్యక్రమంపైన, శాసనసభలో మంత్రి యిచ్చిన సమాధానంపైన, వ్యక్తిగత సంప్రతింపులలో మంత్రి కార్యదర్శి చెప్పిన అంశాలపైన చర్చించి నిర్ణయం తీసుకోడానికి రిట్రెంచ్ చేయబడిన వర్క్‌చార్జిడ్ ఉద్యోగులందరూ తమ తమ జిల్లా బ్రాంచి సంఘాల కార్యదర్శులను కలుసు కోవలసిందిగాను కోరుతున్నాను

ఇట్లు,
సలాం షాహిబ్,
ప్రధాన కార్యదర్శి,
ప్రదేశ్ ఇంజినీరింగ్ ఎంప్లాయీస్ యూనియన్ (వర్క్‌చార్జిడ్, కంటింజెన్సీ)

పంచాయతీరాజ్ వర్క్సు ఇన్‌స్పెక్టర్ల పరిస్థితి

ఆర్యా!

అనేక సంవత్సరాలుగా పని చేయుచున్న మా ఉద్యోగ స్థితిగతులు, జీతనాలు చాల అసంతృప్తికరంగా వున్నాయి ఏది పన్నెండు సంవత్సరాలు సర్వీసు కలిగి వున్నా ఈనాటివరకు ఇంక్రిమెంట్లు లేవు సర్వీసుకలవారికి, క్రొత్తగా ఉద్యోగాలలో చేరినవారికి, తేడా ఏమీలేదు పర్మనెంట్ అనే సమస్యలేకుండా వుంది

ఆర్ అండ్ బి పి డబ్ల్యు. డివారు మెంబర్లలో ఐదు సంవత్సరాలు సర్వీసుగల వారిని పర్మనెంట్ చేసినట్లు తెలుస్తోంది ఇంక్రిమెంటు కూడా యిస్తున్నారు. ఎన్ జి వోలకు పంచాయితీలలో పనిచేస్తున్న చిన్న ఉద్యోగులకు [illegible] మొదలగు సదుపాయాలు వున్నాయి

మాకు మాత్రం ఈనాటి వరకు ఏవిధమైన అవకాశాలులేవు అనేక పర్యాయాలు మా [illegible] ప్రభుత్వానికి విన్నవించుట జరిగింది. కాని ఫలితం శూన్యం

ఇటీవల తరుణంలో వర్క్‌చార్జిడ్‌గా సంవత్సరాల తరబడి పనిచేస్తున్న మా యిబ్బందులను పరిశీలించి, కనీసం ఐదు సంవత్సరాల సర్వీసు గల వారినందరిని పర్మనెంట్ చేయవలసిందిగా కోరుతున్నాను

ఇట్లు
యస్. హెచ్. సన్యాసిరావు
ప్రెసిడెంటు
పాలకొల్లు సబ్ డివిజన్ పంచాయత్ రాజ్ వర్క్సు ఇన్‌స్పెక్టర్సు అండ్ గ్యాంగ్‌మజ్దూర్స్ యూనియన్ ఆకివీడు

ఆర్. టి. సి. టి.టి.ఐ. అక్రమం

మహాశయా,

ఈ నెల 3 వ తేదీన ఉ॥ 9 గంటలకు కురిచేడు, వినుకొండ బస్సులో బసవోలు వద్ద ఆ గ్రామ సర్పంచ్, మరో వ్యక్తి ఎక్కారు ఆ ఇద్దరికి కండక్టరు టిక్కెట్టు కొట్టారు. ఇంతలో యిద్దరు టి టి ఐ లు బస్ ఆపి ప్రయాణీకుల వద్ద టిక్కెట్లు వసూలుచేసి. వినుకొండ వచ్చి, కండక్టరుపై ఏదో నేరం మోపాలనే దురుద్దేశంతో మళ్ళా సర్పంచ్‌ని, మరో వ్యక్తిని టిక్కెట్లు అడుగగా వారు "మేరే యిచ్చామని" టి టి ఐ తో చెప్పి బస్ దిగి వెళ్ళారు వారు వెళ్ళినతర్వాత టి టి ఐ రత్తయ్య 'ఎస్ ఆర్ ' లో తన యిష్టం వచ్చినట్లు వ్రాస్తుండగా "ఏమిటండి" వ్రాస్తున్నారని కండక్టరు అడుగగా "నీ అంతు తేలుస్తాను. టూ దుర్భాషలాడాడు అప్పుడు అక్కడే వున్న నేను, మరికొందరు బస్సువద్దకు వెళ్ళి ఆ సర్పంచ్, ప్రయాణీకులనుండి వాస్తవం తెలుసుకుని ఆ టి టి. ఐ తో మాట్లాడుచుండగా ఆయన వచ్చి నన్నుకూడా తూలనాడాడు ఆ సమయంలో ఆయన తాగివుండటం నేను గమనించాను బస్సులో వారు కూడా ఆయన ఏమి మాట్లాడుతున్నారో ఆయన తెలియని స్థితిలో వున్నారన్నారు. ఈ ఘటన వినుకొండ పాత బస్‌స్టాండ్‌లో జరిగింది.

కనుక కండక్టరు తప్పులేకపోయినా, యిలా ప్రవర్తించిన యీ టి. టి. ఐ ప్రవర్తనపై విచారించి తగినచర్య తీసుకోవాలని కండక్టరు, ప్రయాణీకులు కూడా ఆఫీసరుకు రిపోర్టు చేశారు.

ఇట్లు,
వి. శివప్రసాద్,
తాలూకా కమ్యూనిస్టు సమితి
కార్యదర్శి, వినుకొండ

పోతునూరు కాల్వక్రింద రైతుల యిబ్బందులు

మహాశయా!

గోదావరి నుండి ఏలూరుకు వచ్చే కాల్వకు చివరలో పోతునూరు గ్రామముంది. కాల్వక్రింద పోతునూరు, దోసపాడు. కొవ్వలి గ్రామాల భూములే చివరన సాగవుతాయి.

వర్షాలులేని, కాల్వనీరు సప్లయికాని యీ పరిస్థితిలో పోతునూరు కాల్వకు వచ్చే నీటికి కొందరు ధనిక రైతులు గండ్లు కట్టి, అడ్డాలువేసి, ఇంజన్లతో అనధికారికంగా వారి భూములు తడుపుకుంటున్నారు. ఇందుకు కారణం రెవిన్యూ ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యమే. ఆ కాల్వక్రింద నీటిహక్కుగల చిన్న రైతులకు ఆ కాస్త నీరు కూడా రాక యిబ్బందిపడుతున్నారు.

కనుక అధికారులు వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాం.

ఇట్లు
కొమ్మారెడ్డి నరేంద్రబాబు,
వీరమాచనేని గోపాలకృష్ణారావు
పోతునూరు

శాసనసభలో పౌర సరఫరాల మంత్రి అవాస్తవ ప్రకటన

మహాశయా!

ఇటీవల శాసనసభలో ఉభయ గోదావరి జిల్లాలలో కిలో బియ్యం ఒకరూపాయి కంటే ఎక్కువ అమ్మటంలేదని పౌర సరఫరాలమంత్రి సెలవిచ్చారు ఇది కేవలం మంత్రిగారి ఊహాగానం. వాస్తవంమాత్రం కాదు

ఇప్పుడు పశ్చిమగోదావరిజిల్లాలో ఎక్కడైనాసరే కిలో బియ్యం రు. 1.25 పైసలు నుంచి రు. 1.40 వరకు అమ్ముతున్నారు అంతకు తక్కువగా ఎక్కడా బియ్యం దొరకటంలేదు ఇదీవాస్తవపరిస్థితి జూలై నెలలోనే ఇలావుంటే ముందు ముందు ఎలావుంటుందో ప్రజలకు ఆందోళనగావుంది

కాని ప్రభుత్వం వెంటనే చౌకబియ్యం డిపోలు తెరిచే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ఇట్లు
ఈదుపల్లి లక్ష్మీనారాయణ,
ఏలూరు.

శ్రీకాకుళంప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంటు నిరంకుశ వైఖరి

మహాశయా!

శ్రీకాకుళంలోని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఉద్యోగులసర్వీసులతోచెలగాట మాడుతూవున్నాడు. తనకు కావలసినవారికి సీనియారిటీతో నిమిత్తంలేకుండా ప్రమోషన్లు యిస్తున్నాడు ఆసుపత్రిని తన స్వంత ఎస్టేటుగా వాడుకుంటూ వున్నాడు.

ఆసుపత్రి వ్యవహారాలలో అవినీతి రాజ్యమేలుతూవుంది ఆసుపత్రిలోని ఈ విషయాలను గురించి చర్చించుటకు నేను సూపరింటెండెంట్‌ను కలుసుకోవడానికి ప్రయత్నించాను నాతో ఏ విషయమూ చర్చించడానికి నిరాకరించారు పైగా ఆసుపత్రికి పోలీసులను పిలిపించి నానా హంగామా చేయించారు. ఈ సంఘటనను తీవ్రంగా గర్హిస్తున్నాను. ఈ సంఘటన జూలై 20 న జరిగింది.

సూపరింటెండెంటు నిరంకుశ, కార్మిక వ్యతిరేక చర్యలపై తక్షణమే విచారణచేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇట్లు,
పి రామారావు,
కార్యదర్శి,
ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్,
క్యాంపు - నర్సీపట్నం.

జాతీయ పతాక, గీతాలపై బాల బాలికలకు పోటీ

విజయవాడ, ఆగస్టు 7

స్వాతంత్ర్య దిన రజతోత్సవాల సందర్భంగా విజయవాడలోని బాల బాలికలకు జాతీయ పతాకం, జాతీయగీతాలపై స్థానిక శ్రీనివాస బాలవిద్యాలయంవారు పోటీ పరీక్ష నిర్వహిస్తారు

పరీక్షకు హాజరౌను విద్యార్థులు ఈ నెల 12 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలలోగా తమ పేర్లు నమోదు చేయించుకోవలెను.

సభలు-సమావేశాలు

తెనాలి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యకర్తల అత్యవసర సమావేశం ఈనెల 12వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు తెనాలి పార్టీ ఆఫీసులో జరుగుతుంది

మార్కెట్ ధరలు

విజయవాడ, ఆగస్టు 9

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందజేసిన 8-8-72 నాటి టోకు ధరలు (క్వింటాలొకు పంచి ఖర్చులు పన్నులు మినహా).

ధాన్యం

	సెంబప్లు	అక్కుళ్ళు
విజయవాడ	96.00	80.00

బియ్యం

విజయవాడ	150.00	120.00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	140.00	228.00
రాజమండ్రి	140.00	215.00
	పెసలు	శనగలు
విజయవాడ	165.00	145.00
రాజమండ్రి	160.00	

వేరుశనగ

	కాయలు	పప్పు	నూనె
విజయవాడ			450.00
నంద్యాల	155.50	210.00	420.00

బెల్లం

	1వ రకం	2వ రకం	3వ రకం
అనకాపల్లి	200.00	184.60	170.00

ధనియాలు

విజయవాడ	163.00

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	236.00	197.00
కడప	195.00	184.00

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	300.00	280.00

ప్రత్తి

	పారం	లక్ష్మి
ఆదోని (ప్రత్తి)		
ఆదోని (దూది)		

చింతపండు

	1వ రకం,	2వ రకం
మదనపల్లి		

కొబ్బరికాయలు

(1000)	కొత్తవి,	పాతవి
విజయవాడ	400.00	450.00
రాజమండ్రి	300.00	360.00

	బంగారం	వెండి
విజయవాడ		

వనస్పతి ధర హెచ్చింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 8

వనస్పతిధరను దేశంలోని నాలుగుమండలాలలో కిలోకు 20పైసలచొప్పున పెంచినట్లు ప్రభుత్వప్రకటనలో తెలియచేశారు.

ధర హెచ్చింపు యీరోజునుండే అమలులోకి వస్తుంది. వేరుశెనగనూనెధర ఉత్పత్తి వ్యయం పెరుగుదలదృష్ట్యా యీ నిర్ణయం తీసుకున్నట్లు తెలియచేశారు.

బంగ్లాదేశ్‌కు పెరు గుర్తింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 8

బంగ్లాదేశ్‌ను పెరు గుర్తించింది.

పెరు రాజధాని లిమాలో విదేశాంగ మంత్రిత్వశాఖ యీమేరకుచేసిన ప్రకటనను ఢిల్లీలో పెరు రాయబార కార్యాలయం విడుదల చేసింది.

దుర్భిక్ష పరిస్థితులను తట్టుకోవడం ఎలా?

రైతులకువ్యవసాయశాఖడైరెక్టర్‌సూచనలు

హైదరాబాద్, ఆగస్టు 8

దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొనడానికి రైతులకు వ్యవసాయశాఖ డైరెక్టర్ కొన్ని సూచనలు చేశారు.

విత్తనంవేసిన చేనులో కలుపుతీస్తూ, మధ్య దున్నడం సాగిస్తే, వర్షం కురవగానే మొక్క బాగా పెరుగుతుందని ఆయన చెప్పారు. వాటితోపాటు మొక్కలకు చీడ పురుగు పట్టకుండా చర్యలు గైకొనాలని ఆయన అన్నారు.

ఒక్కొక్క సంవత్సరంలో ఎంతకృషిచేసినప్పటికి మొక్కలు దెబ్బతినవచ్చునని, అటువంటప్పుడు కొన్ని మొదలైన వాటికి తిరిగి అదే విత్తనం వేయడానికిబదులు సజ్జవేస్తే దుర్భిక్ష పరిస్థితులకు బాగా నిలిచి వుండగలదని ఆయన చెప్పారు.

అయితే, వేరుసెనగవిత్తనం వేసినచోట అదే విత్తనం తిరిగి వేయడం కుదరదని, అటువంటి పరిస్థితులలో ప్రొద్దు తిరుగుడు పంట వేయడం మంచిదని ఆయన సలహా ఇచ్చారు.

చాలచోట్ల రైతులు దున్నడం, విత్తనం వేయడం ప్రారంభించలేదని, అటువంటి సందర్భంలో వర్షాలువచ్చే లోపల దున్నడం పూర్తిచేయడం మంచిదని ఆయన చెప్పారు. వారు విత్తనంతోపాటు ఎరువులు వేయడం మంచిదని కూడా ఆయన వివరించారు.

ఆంధ్రప్రదేశ్ భూములలో ఫాస్ఫేట్ తక్కువ. అందువల్ల యూరియా, సల్ఫేట్‌తో తృప్తిచెందక నైట్రోజన్ ఫాస్ఫరస్, అవసరమైనచోట పొటాష్ వాడడం అవసరమని ఆయన అన్నారు.

విత్తనంతో ఎరువులు వేసిన భూములలోని పంట ఎరువులు వేయని భూములలో కంటె బాగున్నదని ఆయన అన్నారు.

సాయంత్రం మొక్క వడిలిపోయినట్లు కనపడితే ఫరవాలేదు కాని ఉదయం వడిలిపోతే ఈ పంట దెబ్బతింటుందని ఆయన చెప్పారు. అందువల్ల చీడపట్టకుండా చూడడం చాల అవసరమని ఆయన అన్నారు. కొద్దిగా వ్యయమయినా ఇలా చేయడం చాలా మంచిదని డైరెక్టరు చెప్పారు,

కొన్ని ప్రాంతాలలో ఆకు తెగులు, చీడపురుగులు వేరుసెనగ పంటలకు పట్టవచ్చు. అటువంటివికషమైనా మొక్కరక్షణకు చర్యలు గైకొనడం అవసరం. ఇతర పురుగులకు సంబంధించికూడా ఇలానే చేయాలి.

భూసారం లోతుగా లేనిచోట మొక్కలు త్వరగా ఎండిపోతాయి. అటువంటి సందర్భంలో తిరిగి విత్తనం వేయడం అవసరం. అటువంటి అవసరాలకు యిప్పటినుంచే సిద్ధపడి వుండడం ప్రధానం.

విత్తనం సరిగా నాటి మొక్కలను సరిగా పెంచడం ముఖ్యమని ఆయన అన్నారు.

ప్రొద్దుతిరుగుడు పూవు, సజ్జ పశుగ్రాసానికి పనికిరాదని అంటారు. అయితే ఇప్పుడు రైతులు పశుగ్రాసం కోసమే చూడరాదు. ఆదాయం, ఎక్కువ దిగుబడికోసం చూడాలి. పచ్చగడ్డి మేతగా ఉపయోగించవచ్చునని ఆయన చెప్పారు. ప్రొద్దు తిరుగుడు మొక్క పైభాగంకూడా పశుగ్రాసానికి పనికివస్తుంది.

తిరిగి విత్తనం వేయడానికి, అవసరమైనవిత్తనాలను సిద్ధంగా వుంచుకొనడంలో రైతులు కొంత వ్యయానికి వెనుదీయరాదు. ఈ సందర్భంలో విత్తనాలకోసం డిపార్టుమెంటువారు ఇచ్చే ఋణాలనుపయోగించుకొనవచ్చు.

ఇప్పటికే విత్తనం వేసి, ఎరువులు వేసివున్న ప్రాంతాలలో మొక్కలకు ఎరువు అందించడం అవసరం. ఎరువులు ఎక్కువ వేయడం మంచిది.

అరుణ ఆముదం విత్తనాలు వర్షాలు లేకపోయినా వేయవచ్చు. వర్షాలు పడిన తరువాత మొక్క దానంతట అదే పుట్టుక వస్తుంది. దీనివల్ల రైతుకు సమయం కలిసి వస్తుంది.

రైతులు వర్షపు నీరు నిలవ చేయడానికి తమ పొలాలలో చిన్న చిన్న కట్టలు వేయవచ్చు. ఇప్పటికే విత్తనం వేసిన పొలాలలో కూడా ఈ పని చేయవచ్చు.

బావుల క్రింద వ్యవసాయం జరిగే ప్రాంతాలలో బావులలో నీరు వుండక పోవచ్చు. నీటి కొరతవల్ల మొత్తం పంట దెబ్బతినకుండా చూడాలి. మొత్తం పంటకోసం ఆశ పెట్టుకొనకుండా నీరు అందగలవరకు పంట పండించడానికి ప్రయత్నించాలి

వర్షాలు పడేవరకు మాత్రమే సరిపోయే నీరు వున్నచోట మొక్కలు ఎండిపోతున్న తరుణంలో నీరు సప్లయి చేయడం ప్రారంభించాలి. నీరు వృథాకాకుండా కంట్రోలు చేయడం మంచిది.

వరి సాగు చేసే రైతులు నాట్లు వేయక ముందే పొలాన్ని సమతలం చేసి నాట్లు వేసి వుంచే నీరు ఎక్కువ వృథా కాకుండా వుండవచ్చు. వరి పైరుకు రెండు నుంచి మూడు అంగుళాల నీరు వుంచే చాలు. కొన్ని సందర్భాలలో నీరు ఎల్లప్పుడు వుండడం కూడా మంచిదికాదు. ఒకటి రెండు అంగుళాల కంటె నీరు వుండడం వృథాయే అవుతుంది.

నీరు తక్కువగావున్న చెరువుల కింద భూములలో ముందుగా గొర్రుతో దున్నడం మంచిది. మొక్కలు పెకల్పుగా వేయాలి.

ప్రస్తుత పరిస్థితులలో స్థానిక రకం విత్తనాలు బాగా పనిచేయవు. అందువల్ల అవి ఎక్కువ దిగుబడి నియ్యవు. అటువంటప్పుడు ఒక నిర్ణీత వ్యవధిలోపెరిగే అధికోత్పత్తి విత్తనాలను వాడడం మంచిది.

ఆలస్యంగా నాట్లువేసిన చోట్ల అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎరువులు వేయడం పూర్తిగా మొక్కలరక్షణకు చాలా అవసరం. దానిమీద ఖర్చుపెట్టినదానికి తగిన ఫలితం వస్తుంది.

ఇటువంటి పరిస్థితులలో అందరు నారు పెంచడం సాధ్యం కాకపోవచ్చు. అటువంటప్పుడు సమిష్టి ఏర్పాటు చేసుకొనడం అవసరం.

నాట్లు సక్రమంగా ఒక పద్ధతి ప్రకారం వుండాలి.

కొన్ని సందర్భాలలో రైతులు ఒకభాగంలోనే నాట్లుపోసి వుండవచ్చు. మిగిలిన ప్రాంతాలలో నాట్లు వేయడానికి నీరుచాలక పోవచ్చు. అటువంటపుడు మొత్తంభూమిలో నాటిన మొక్కలలో కొన్నిటిని పీకివేసి తిరిగి నాటవచ్చు.

బావులక్రింద మెట్టపంటలు వేసేటప్పుడు మొత్తం సాగుచేయడానికి మూడు నాలుగు రోజులుపట్టవచ్చు. అటువంటప్పుడుప్లాటుగా తీసుకొని ఒకప్లాటు తరువాత ప్లాటు విత్తనం వేసుకొంటూ పోవాలి. ఇది పద్ధతి ప్రకారం జరగకపోతే ముందు వేసినపంట ఎండిపోయే ప్రమాదం వుంటుంది. అందువల్ల తడి సరిగా వుండేటట్లు చూడాలి.

బావిలో తగినంత నీరులేనప్పుడు అవసరమైనంత వరకే నీరు సరఫరా చేయాలి. వర్షాలు లేనప్పుడు ఎక్కువ నీరు వినియోగించుకొనడానికి అవకాశం ఏర్పడుతుంది.

నీరు అనవసరంగా వృథా కాకుండా జాగ్రత్తగా చేసుకోవాలి.

నీరు తక్కువగావున్న చెరువుల క్రింద పొలాల విషయంలో నీరు ఎక్కువగా వృథా కానివ్వరాదు. అటువంటి సందర్భాలలో స్లూయిస్ తెరవడం మూయడం జాగ్రత్తగా చేయాలి. రాత్రిపూట నీరు పోనివ్వకూడదు. స్లూయిస్‌లకు దగ్గరగా నారు వేయాలి. ఒక కాలక్రమాన్ని అనుసరించి నాటు వేయాలి. చెరువులకు దూరంగావుండే భూములలో తక్కువ వ్యవధిలో కోతకు వచ్చే పైరు వేయాలి.

సాగునీటికి, మురుగునీటికి వేరు వేరు కాలువలుండాలి. మురుగు నీటికింద ఎక్కువగా పోకుండా చూడాలి. పదిశాతం నీరు పొదుపుచేసిన దానివల్ల మంచి ఫలితాలు ఉంటాయి.

గట్లమీద కంది, ఆముదం సంటి మొక్కలు వేయాలి. గట్లు పెద్దవయితే కొబ్బరి మొక్కలు కూడా వేయవచ్చు

చెరువు దూరంగా భూములు గల రైతులకు దావులుండడం అవసరం. సమయానికి ఉపయోగపడతాయి.

టెండరు ప్రకటన

1. టౌనులు పంచాయితీలు - సర్వే పని, గ్రామాలు, టౌనులు, పంచాయితీల నిర్వహణకు మరియు వారికి సంబంధించి తీసుకున్న అన్ని రకాల సర్వేలకు మరియు ప్రకాశం జిల్లాలోని అద్దంకి, మార్కాపురం, గిద్దలూరు తాలూకాలలో భూమి కొలతల పనులకు కావలసిన సర్వే డిమార్కేషన్ రాళ్ళను కాంట్రాక్టు తీసుకున్న దగ్గర నుండి 5 సంవత్సరాలు సప్లయి చేయుటకు టెండర్లు అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే అండ్ లాండ్ రికార్డ్స్, ఒంగోలు వారిచే కోరబడుచున్నవి.

2. టెండర్లు అసిస్టెంటు డైరెక్టర్. సర్వే అండ్ లాండ్ రికార్డ్స్, ఒంగోలు వారి వద్ద నుండి అభ్యర్థన ద్వారా ఉచితంగా పొందిన నిర్ణీతఫారము లోనే పెట్టుకోవాలి.

3. టెండర్లు సీలువేసిన కవరులలోనే పెట్టి పంపాలి. సీలువేసిన కవరు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సర్వే అండ్ లాండ్‌రికార్డ్స్ మరియు ఎక్స్‌ఆఫీసు పి.ఎ. టు కలెక్టర్, ఒంగోలు వారికి ఎకనాలెడ్జిమెంటు ఫారముతో రిజిస్టరు పోస్టులో 1-2-72 సాయంత్రము 2-00 గంటల లోపల చేరునట్లు పంపాలి. టెండర్లుమీద "టెండర్స్ ఫర్ సప్లయి ఆఫ్ సర్వే డిమార్కేషన్ స్టోన్స్ ఇన్ తాలూక్ ఆఫ్ ప్రకాశం డిస్ట్రిక్ట్" అని వ్రాసి పంపాలి. టెండరుదారు పేరు కవరుపై వ్రాయాలి. అద్దంకి, మార్కాపురం, గిద్దలూరు మూడు తాలూకాలకు టెండర్లు అసిస్టెంటు డైరెక్టర్, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ వారిచే ఒంగోలు ఆఫీసులో వరుసగా సాయంత్రము 2-30, 3-30 ,4-30 గంటలకు తెరువబడును.

4. ఒక్కొక్క తాలూకాకు విడివిడిగా టెండరు పెట్టుకోవాలి. అన్ని తాలూకాల టెండర్లు ఒకే కవరులో పంపిన నిరాకరించబడును.

5. టెండరు ఫారముల, కాంట్రాక్టుకు సంబంధించిన షరతులు నిబంధనలు అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే అండ్ లాండ్‌రికార్డ్స్, ఒంగోలు వారి నుండి అభ్యర్థన ద్వారా ఉచితంగా పొందవచ్చును.

అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సర్వే &
లాండ్ రికార్డ్స్ & ఎక్స్-ఆఫీస్
పి. ఎ. టు కలెక్టరు - ఒంగోలు.

కిలా నిజామత్ ప్యాలెస్ స్వాధీనం

ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 9

ప్రాచీన చిహ్నాలను భద్రపరచి వాటికి రక్షణ కల్పించేందుకుగాను ముర్షిదాబాద్‌లోని "కిలా నిజామత్" ప్యాలెస్‌ను స్వాధీనపరచుకునే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు రాజ్యసభలో విద్యామంత్రి శ్రీ నూరుల్ హసన్ తెలియచేశారు.

ఈ ప్యాలెస్‌ను స్వాధీనం చేసుకునే ముందు కొన్ని న్యాయసంబంధమైన చిక్కులను పరిష్కరించవలసి వుందని ఆయన అన్నారు.

ప్యాలెస్‌ను స్వాధీనం చేసుకున్న అనంతరం దానినిమ్యూజియంగా మార్చటం జరుగుతుందని ఆయన చెప్పారు.

చలన చిత్రాల్లో 'కొత్త కెరటాలు'

న్యూఢిల్లీ, ఆగస్టు 9

ఫిల్మ్ ఫైనాన్స్ కార్పొరేషన్ సాయంతో నిర్మించబడిన చిత్రాలు భారత సినీ రంగంలో "కొత్త కెరటా"లను సృష్టించడంలో విజయవంత మయ్యాయని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ యస్. యం. బెనర్జీ, సోషలిస్టుపార్టీ సభ్యులు శ్రీసమరగుహాలకు సమాచారప్రసారశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడు లోక్‌సభలో చెప్పారు.

వీటిలో అనేక చిత్రాలు జాతీయఅవార్డులు గెలుచుకున్నాయి. 97 చిత్రాలకు రు. 47.41 లక్షల సాయాన్ని కార్పొరేషన్‌అందించింది. దురదృష్టవశాత్తూ బెంగాలీ చిత్రపరిశ్రమ ఇబ్బందుల పాలయింది.

స్కూటర్లు

ప్రైవేటు రంగంలో స్కూటర్ ఫ్యాక్టరీలకై ప్రభుత్వం 23 అనుమతి పత్రాలను పారిశ్రామిక లైసెన్సులను ఇచ్చింది.

దీనివలన సాలీనా 517,200 స్కూటర్లు ఉత్పత్తి అవుతాయని పారిశ్రామికాభివృద్ధి డిప్యూటీ మంత్రి శ్రీ సిద్ధేశ్వర ప్రసాద్ చెప్పారు.

కులకర్ణి విజ్ఞప్తి

బ్రిటిష్ పాస్‌పోర్టులున్న ఆసియావారు మూడు నెలల్లోగా దేశంవదిలి వెళ్ళాలని ఉగాండా అధ్యక్షుడు అమిన్ చేసిన ఉత్తర్వుపై చర్చించేందుకు ఏర్పాటు చేయబడిన దౌత్యవ్యవహారాల సమావేశానికి భారత్ హాజరుకారాదని కాంగ్రెస్‌సభ్యులు శ్రీ ఎ. జి. కులకర్ణి రాజ్యసభలో విజ్ఞప్తి చేశారు.

భారత దౌత్యాధికారి ఆ సమావేశానికి హాజరయినప్పటికీ అక్కడి ఆసియన్లకు భారత్ బాధ్యత వహించరాదన్నారు. దాని పూర్తి బాధ్యత బ్రిటన్‌దేనని చెప్పాలి అని శ్రీ కులకర్ణి అన్నారు.

డి. డి. టి. బదులు వెల్లుల్లి?

భాభాఅణు పరిశోధన కేంద్రంలో వెల్లుల్లి రసంపై ప్రయోగంజరిపారు. రిపోయదోమలు, ఈగల గుడ్లు, బంగాళాదుంప తెగులు, నల్లులపై దీనిని ప్రయోగించారు. డి. డి. టి కి బదులు దీనిని ఉపయోగించవచ్చునో లేదో అన్న దానిపై ఇంకాప్రయోగాలుసాగించాల్సిఉంది.

అణు శాఖామంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు లోక్‌సభలో ఈ విషయం తెలిపారు.

సైగాన్ చేరువలో పోరాటం

100 మంది హతం: కాంపాంగ్ ట్రాబేక్‌లో విముక్తిసేన ప్రవేశం

సైగాన్, ఆగస్టు 9

రాజధాని సైగాన్‌కు కేవలం 27 కిలో మీటర్ల దూరాన రబ్బరు తోటల్లో విముక్తి సేనను అడ్డుకున్న కీలుబొమ్మ పదాతిదళానికి చెందిన వందమంది హతమవడం, గాయపడటం జరిగిందని ఎ. పి. వార్తాసంస్థ తెలుపుతూంది.

నాలుగు నెలలక్రితం దాడి ప్రారంభమైన తర్వాత సైగాన్‌కు ఇంత చేరువలో పోరాటం జరగడం ఇదే ప్రథమం. హతమైన అనేక మంది కీలుబొమ్మ సైనికులన్ని హెలికాప్టర్లలో తరలించుకుపోయారు.

ఉత్తరాన క్వాంగ్‌ట్రి నగరం వద్ద విముక్తిసేన టాంకు దళాలు ప్రత్యక్షమవడంతో కీలుబొమ్మ సైన్యాధికార్లు విస్తుపోయారు. క్వాంగ్‌ట్రివద్ద విముక్తి సేన టాంకులన్నింటినీ అమెరికా విమానాలు ధ్వంసం చేసినట్లు కీలుబొమ్మసేన చెప్పుకున్న విషయం పాఠకులకు విదితమే.

కాంబోడియాలోని కాంపాంగ్ ట్రాబేక్ పట్టణంలోకి విముక్తి సేన టాంకులు ప్రవేశించడంతో లాన్‌నాల్ కీలుబొమ్మ సేన పరారీ అయింది. పట్టణంలోకి పారాట్రూపర్లను దింపడానికి కీలుబొమ్మ ప్రభుత్వం యత్నిస్తోంది. కాంపాంగ్ ట్రాబేక్‌కు పశ్చిమానగల నదీ మార్గంద్వారా 8 మైళ్ళ దూరానికి కీలుబొమ్మ సేన పారిపోయింది. రాజధాని నాంఫెన్‌కు ఆగ్నేయంగా 75 కిలో మీటర్ల దూరంలో ట్రాబేక్ ఉంటుంది.

ఇలా వుండగా దక్షిణ వియత్నాంలోకి చిలక ముక్కు లాగా చొచ్చుకు వచ్చే పారట్స్‌బీక్ ప్రాంతంలోని 2 కీలకమైన పట్టణాలలోకి విముక్తిసేన ప్రవేశించిందని యు. పి. ఐ. తెలిపింది.

మాజీ రాజులకు ఎక్స్‌గ్రేషియో

ప్రభుత్వ ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 9

మారిన పరిస్థితుల కనుగుణంగా మాజీ రాజులు వ్యవహరించేట్లు చేసేందుకుగాను వారికి కొంత ఎక్స్‌గ్రేషియో నివ్వాలని ప్రభుత్వం తలపెట్టిందని నేడు లోక్‌సభలో హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె. సి. పంత్ తెలియచేశారు.

కమ్యూనిస్టుసభ్యులు శ్రీ యస్. యం. బెనర్జీ ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పైవిధంగా అన్నారు. రాజభరణాలకు నష్టపరిహారం చెల్లించే సమస్య ఉత్పన్నం కాదని అయనన్నారు.

సభలో చర్చ జరిగిన అనంతరం మాత్రమే ఎక్స్‌గ్రేషియో ఎంత చెల్లించాలి అనేవిషయం నిర్ణయించాలని శ్రీయస్. యం. బెనర్జీ, శ్రీ సర్జూపాండేలుడిమాండ్ చేశారు.

ఈ విషయాన్ని గురించి చర్చించేందుకు ప్రభుత్వం, ప్రతిపక్ష నాయకుల సమావేశం ఏర్పాటు చేయాలన్న శ్రీ బెనర్జీ సూచనను మంత్రి తిరస్కరించారు.

భూగరిష్టపరిమితి బిల్లుకు తూట్లుపొడిచే యత్నాలు

కృష్ణాజిల్లాకు చెందిన ఒక మంత్రి చర్యలపై శ్రీ బాలభాస్కరరావు విమర్శ

విజయవాడ, ఆగస్టు 9

కృష్ణాజిల్లాకు చెందిన ఒక మంత్రి విజయవాడలో మకాంవేసి తన భూస్వామ్య అనుచర వర్గాన్ని పిలిపించుకొని భూపరిమితి బిల్లుకు వ్యతిరేకంగా హైదరాబాద్ వచ్చి తమ గోడును ముఖ్యమంత్రికి వినిపించుకోవలసిందిగా ప్రోత్సహిస్తూ బిల్లును తూట్లు పొడిచేందుకు ప్రయత్నిస్తున్నాడని కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మాలెంపాటి బాలభాస్కర రావు నేడొక ప్రకటనలో తెలియచేశారు.

ఇప్పటికే లొసుగులతో కూడుకొని వున్న బిల్లును మరింత ప్రజానుకూలంగా వుండేట్లు సవరించాలని డిమాండ్‌చేశారు. బిల్లును ఇంకా తూట్లు పొడిచేందుకు భూస్వామ్య వర్గాలు చేసే యత్నాలను త్రిప్పి కొట్టాల్సిన అవసరం ఎక్కువగా వుంది అని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆయన తన ప్రకటనలో ఇంకా యిలా తెలియచేశారు:

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి పిలుపు మేరకు బిల్లులోని లొసుగులను తొలగించాలని డిమాండ్‌చేస్తూ ఈ నెల 15వ తేదీన విజయవాడలో జరిగే ప్రజా ప్రదర్శనలో వేలాది మంది వ్యవసాయ కార్మికులను పేద రైతులను జిల్లా నలుమూలలనుంచి సమీకరించి ప్రజాభిప్రాయాన్ని ముఖ్యమంత్రికి, శాసనసభకు వినిపించవలసిన అవసరం వున్నది.

అందువల్ల 15వ తేదీ ప్రజా ప్రదర్శనను జయప్రదం చేసేందుకు వ్యయ ప్రయాసలను లెక్కచేయకుండా పార్టీ యూనిట్లన్నీ కృషి చేయాలి.

కృష్ణాజిల్లాలోని మాగాణి భూములను రెండు పంటల భూములుగా పరిగణించాలని ప్రైవేట్ జలాధారాలైన కరెంటు బావులు, కుంటలు క్రింద సాగయ్యే భూములను రెండు పంటల భూములతో సమానంగా వర్గీకరించి, ఇటువంటి భూములకు కొద్దిపాటి వెయిటేజ్ ఇవ్వాలని, 1970 జనవరి నుంచి బిల్లును అమలు పరచాలని, దేవాదాయ, ధర్మాదాయ భూములకు యిచ్చిన మినహాయింపులను రద్దు చేయాలని, ప్రజాకమిటీల ద్వారా భూములు పంపిణీ చేయాలని కోరుతూ సెలక్టు కమిటీ అధ్యక్షునికి ఉత్తరాలు, టెలిగ్రామ్‌లు పంపండి.

పికెటింగ్ కార్యక్రమంలో స్వల్ప మార్పు

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి అధ్వర్యాన విజయవాడలో ప్రభుత్వ కార్యాలయం ఎదుట జరిగే సత్యాగ్రహం యీ నెల 10, 11 తేదీలలో మాత్రమే జరుగుతుంది. 12వ తేదీ ప్రభుత్వ కార్యాలయములకు సెలవు అయినందునఆరోజు సత్యాగ్రహంవుండదు. అందువలన 12వ తేదీన సత్యాగ్రహంలో పాల్గొనవలసిన దళాలు 11వ తేదీన జరిగే సత్యాగ్రహంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

సత్యాగ్రహం ఉదయం గం 10-30 ల మొదలు సాయంత్రం గం|| 5 ల వరకు జరుగుతుంది. అందుకు సత్యాగ్రహంలో పాల్గొనే దళాలు ఉదయం గం 9-30 లకల్లా అరండల్‌పేటలోని పార్టీ కార్యాలయానికి చేరుకోవలయునని కోరుతున్నాను.

ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ సోవియట్ పర్యటన

రాజమండ్రి, ఆగస్టు 9

రచయిత్రి శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ సోవియట్ యూనియన్ తూర్పు జర్మనీలు పర్యటించుటకు వెళ్ళుచున్న సందర్భంగా ఆంధ్ర యువతీ సంస్కృత కళాశాలలో యీ నెల 8వ తేదీ సాయంత్రం శ్రీ నాళం జగ్గారావు అధ్యక్షతను అభినందన సభ జరిగింది,

కళాశాల కరస్పాండెంటు శ్రీ అప్పన సుబ్రహ్మణ్యేశ్వరరావు స్వాగతం చెప్పారు

శ్రీయుతులు ఎస్. టి. వి. కోనప్పాచారి కళాశాల ప్రిన్సిపాల్, యరసూరి మల్లికార్జునుడు, గ్రంథి సుబ్రహ్మణ్యం, చేబోలు చిన్మయ్యబ్రహ్మం, నార్ని కేదారేశ్వరుడు, పి. సూర్యారావు, శ్రీమతి నాళం కమలమ్మ గారలు ప్రసంగిస్తూ వారి యాత్ర విజయవంతం కావాలని కోరారు

ఈ సందర్భంగా తేనీటివిందు చేయబడింది.

సింధ్‌లో ప్రతిపక్ష నాయకుల అరెస్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 9

ప్రముఖ సింధ్ నాయకుడు జి. యం. సయ్యద్‌తో పాటు అనేక మంది నేషనల్ అవామీ పార్టీ, జమైత్-ఐ-ఇస్లాం నాయకులను పాకిస్తాన్ రక్షణ నిబంధనల క్రింద డిటెయిన్ చేయటం ప్రారంభించారు.

డిటెయిన్ చేయబడినవారిలో నేషనల్ అవామీపార్టీ ప్రధానకార్యదర్శి మహ్మదూల్ హక్‌ఉస్మానీ, జాతీయ అసెంబ్లీ సభ్యులు ముజఫర్ హుస్సేన్‌ఖాన్, జమైత్-ఎ ఇస్లాం పార్టీకి చెందిన ప్రాంతీయ అసెంబ్లీ సభ్యుడు ఉస్మాన్ కెన్నెడీ ప్రభృతు లున్నారని పాకిస్తాన్ రేడియో తెలిపింది.

డిటెయిన్ చేయబడిన నాయకులు ప్రజావ్యతిరేక, దేశ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నారని సింధ్ ప్రజలను ఉద్దేశించి రేడియోలో ప్రసంగిస్తూముఖ్యమంత్రిముంతాజ్ అలీ భుట్టో విమర్శించారు.

గత నెలలో భాష అల్లర్ల అనంతరం మామూలు పరిస్థితులు ఏర్పడకపోవటం ఆందోళనకర విషయమన్నారు. భద్రతా చట్టాల క్రింద సింధ్ రాష్ట్రంలో అనేక అరెస్టులు చేసినట్లు ముంతాజ్ అలీ భుట్టో చెప్పారు.

సింధ్‌కు స్వయం ప్రతిపత్తి సాధించేందుకు ఐమౌసింట్ మహాజ్‌ను ఏర్పాటు చేసిన సయ్యద్ రాష్ట్రంలో పర్యటనను రద్దు చేసుకోవాలని ప్రభుత్వం చేసిన ఉత్తర్వును ధిక్కరించారని ముంతాజ్ అలీ భుట్టో చెప్పారు.

యూత్ కాంగ్రెసు ముఠాల ఘర్షణ

హైదరాబాద్, ఆగస్టు 9

యూత్ కాంగ్రెసులోని రెండు ముఠాల సంఘర్షణ ఫలితంగా స్వాతంత్ర్యదిన రజితోత్సవం సందర్భంగా తలపెట్టిన యువజనోత్సవాల ప్రారంభం దాదాపు అర్ధగంట నిలిచిపోయింది.

ఈ ఉత్సవాలను యూత్ కాంగ్రెస్ కమిటీ నిర్వహించ తలపెట్టింది.

రజితోత్సవాల నిర్వహణకు యూత్ కాంగ్రెస్ కమిటీని నామినేట్ చేయటాన్ని ఒక ముఠా ప్రశ్నించింది. యూత్ కాంగ్రెస్‌లోని అన్ని సెక్షన్‌లకు కమిటీలో ప్రాతినిధ్యం యివ్వలేదని, ముఠా పక్షపాతంతో కనపడుతున్నదని ఆరోపించింది.

దీనితో రెండు ముఠాల మధ్య ఘర్షణ ప్రారంభమయింది. ముఖ్యమంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం అర్ధగంటకు పైగా నిలిచిపోయింది. ఈ గందరగోళం జరుగుతున్నంతసేపు ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు అక్కడే వున్నారు.

పరిస్థితిని అదుపులో పెట్టేందుకు పి.సి.సి. అధ్యక్షులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ ప్రయత్నిస్తున్న సమయంలో కొంతమంది కొట్టుకోవటం, వాదించుకోవటం కనపడింది.

లోక్ సభలో కరపత్రాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 9

ప్రేక్షకుల గ్యాలరీనుండి లోక్‌సభలో ముద్రితకరపత్రాలను ఈరోజు మధ్యాహ్నం కొంతమంది విసిరివేశారు.

కరపత్రాలు విసిరి వేసిన ఇద్దరు వ్యక్తులను లోక్‌సభ సిబ్బంది బయటకు పంపించి వేసింది.

జపాన్ ప్రధాని చైనా పర్యటనకు

అధికారపార్టీఆమోదం

టోక్యో, ఆగస్టు 9

జపాన్ ప్రధానమంత్రి టానాకా పెకింగ్ వెళ్ళేందుకు అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ కౌన్సిల్ నేడు ఆమోదాన్ని తెలియచేసింది,

చైనా-జపాన్‌లమధ్య మామూలు సంబంధాల ఏర్పాటుకు ఉద్దేశించిపార్టీ నాయకులు తయారుచేసిన విధానానికి తోడ్పాటునివ్వాలని కూడకౌన్సిల్ నిర్ణయించింది.

సింప్సన్ కంపెనీల స్వాధీనానికి డిమాండ్

మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 9

మద్రాసులోని సింప్సన్ గ్రూపు కంపెనీలను కేంద్రం స్వాధీనం చేసుకోవాలని శ్రీయుతులు శశిభూషణ్, లక్కప్ప నేడు లోక్‌సభలో చేసిన డిమాండ్‌ను మంత్రి తిరస్కరించారు.

తమిళనాడులోని డి.ఎం.కె ప్రభుత్వాన్ని కూలదోసేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నదంటూ ఇప్పటికే ప్రచారం జరుగుతూంది. ఈ సందర్భంలో సభ్యుల సూచనను ఆమోదిస్తే అది అపార్థానికి దారితీస్తుందని పరిశ్రమలమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సమాధాన మిచ్చారు.

మూసివేసిన కొన్ని ఫ్యాక్టరీలను వెంటనే తెరిపించే విషయమై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరపవలసిందిగా సింప్సన్ గ్రూపు కంపెనీల యాజమాన్యాన్ని కేంద్రంకోరింది

కమ్యూనిస్టుసభ్యులు శ్రీ కళ్యాణసుందరం అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి పై విషయం తెలిపారు.

ప్రపంచ చదరంగ పోటీలు

40 ఎత్తుల తరువాత 12 వ గేమ్ వాయిదా

ఆటడ్రా అయ్యేందుకు ఎక్కువఅవకాశాలు

రెక్‌జవిక్, ఆగస్టు 9

ప్రపంచ చదరంగం ఛాంపియన్ బోరిస్ స్పాస్కీ, అమెరికా ఛాలెంజర్ బాబీఫిషర్‌ల మధ్య జరిగిన ప్రపంచ చదరంగ చాంపియన్‌షిప్ 12వ గేమ్ నిన్నరాత్రి 40 ఎత్తుల తరువాత నేటికి వాయిదా పడింది.

ఆట తిరిగి యీరోజు 10-30 గంటలకు ప్రారంభమయినప్పుడు "డ్రా" అనివార్యంగా జరుగుతుందని యుగోస్లావియా గ్రాండ్ మాస్టర్ అన్నారు.

తెల్ల పిక్కలతో ఆడిన ఫిషర్‌కు విజయం లభించకుండా బోరిస్ స్పాస్కీ మొదటి నుండి జాగ్రత్తగా ఆడారు.

ఫిషర్ తన 41వ ఎత్తును చాలాసేపు ఆలోచించివేసి కవరులో జాగ్రత్త పరిచారు. ఆట ఆఖరు నిముషం దగ్గరపడే కొద్దీ ఫిషర్ చలించిపోయినట్లుగా కనపడ్డారు.

నిన్న ఆట ప్రారంభానికి ఆరునిమిషాలు ఆలస్యంగా వచ్చిన ఫిషర్ క్వీన్ వైపువున్న బిషప్ పావును రెండు గళ్ళు ముందుకునడిపి ఆట ప్రారంభించారు. స్పాస్కీ ఆరు నిమిషాలతరువాత కింగ్ పావును కదిపి తనఆట ప్రారంభించారు.

ఆట వాయిదా సమయానికి ఫిషర్‌కు కొద్దిగా అనుకూల పరిస్థితి వున్నదని అమెరికా నిపుణులు భావిస్తున్నారు. అయితే ఆట విషయంలో బాగా తెలిసిన సోవియట్ గ్రాండ్ మాస్టర్ పరిస్థితి కొంచెం స్పాస్కీకి అనుకూలంగా వుందన్నారు.

ఆదివారంనాడు జరిగిన 11వ గేమ్‌లో స్పాస్కీ చేతిలో ఓడిపోయిన ఫిషర్ పరిస్థితి కొంత గందరగోళంగా వుంది. ఆట జరుగుతున్న సమయంలో ఫిషర్ రెండు సార్లు మనస్సుమార్చుకుని ఎత్తులు వేసినట్లు కనపడుతున్నదని డెన్మార్కు గ్రాండ్‌మాస్టర్ బెంట్‌లార్సెన్ అన్నారు. బహుశా 11వ గేమ్ ఓటమి ఫలితమే యిదని ఆయన అన్నాడు.

భారత్ జట్టు విజయం

అలెగ్జాండ్రియా, ఆగస్టు 8

భారత్ ఒలింపిక్ హాకీ జట్టు-ఈజిప్టు జట్ల మధ్య జరిగిన స్నేహపోటీలో 4.0 స్కోరుతో భారత్ జట్టు గెలిచింది.

ఆట మొదటి భాగంలో భారత్‌జట్టు రెండు గోలులు చేసింది. ఆట రెండవ భాగంలో ఈజిప్టు జట్టు చక్కగా ఆడినప్పటికి భారత్ జట్టును గోలు చేయకుండా నివారించటంలో విఫలమైంది.

పాక్ విజయం

పాపెండెల్, ఆగస్టు 9

ఒలింపిక్ హాకీ విజేతలైన పాకిస్తాన్ జట్టు 3-0 స్కోరుతో హాలెండ్ జట్టునునిన్న ఓడించింది.

ఆట జరుగుతున్న సమయంలో వర్షం పడినందువల్ల గంటసేపే ఆట జరిగింది.

అమృత్‌రాజ్ గెలుపు

ఇండియనాపోలిస్, ఆగస్టు 9

నిన్నఇక్కడ ప్రారంభమైన జాతీయ క్లేకోర్టు ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ మొదటి రౌండులో భారత్‌కు చెందిన విజయ అమృత్‌రాజ్ 4-6, 6-2, 6-2 స్కోరుతో అమెరికాకు చెందిన బాబ్‌క్రిస్‌ను ఓడించారు.

మరొక పోటీలో న్యూజిలాండ్‌కు చెందిన ఆన్‌సింప్సన్ 6-4, 2-6, 6-4 స్కోరుతో 1968 చాంపియన్ క్లార్క్ గ్రాబ్నెర్‌ను ఓడించారు.

విజయవాడలో దక్షిణ భారత వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

విజయవాడ, ఆగస్టు 9

స్వాతంత్ర్యదిన రజతోత్సవాల సందర్భంగా ఈనెల 12-13 తేదీలలో విజయవాడ మున్సిపల్ స్టేడియంలో దక్షిణ భారత

ఒలింపిక్ జట్టు ప్రయాణం వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 9

మ్యూనిచ్ ఒలింపిక్‌పోటీలలో రొడీషియా పాల్గొనటంపై ప్రారంభమయిన వివాదం దృష్ట్యా భారత్ ఒలింపిక్ జట్టు ప్రయాణాన్ని వాయిదా వేయవలసిందిగా భారత్ ఒలింపిక్ అసోసియేషన్‌ను ప్రభుత్వం కోరినట్లుగా నేడిక్కడ తెలియవచ్చింది.

సభలు-సమావేశాలు

కృష్ణాజిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తల సమావేశం యీ నెల 10వ తేదీ సాయంత్రం 6 గం||లకు విజయవాడ అరండల్‌పేటలోని విద్యార్థి ఫెడరేషన్ కార్యాలయంలో జరుగుతుంది.

సినిమా ప్రకటనలు

తప్పక చూడండి!

కృష్ణ సమర్పించు
జయప్రద పిక్చర్స్ వారి
పండంటి కాపురం
కృష్ణ, రంగారావు, గుమ్మడి,
ప్రభాకరరెడ్డి, జమున, దేవిక,
విజయనిర్మల, బి. సరోజాదేవి.

లాల్ పత్థర్
(ఈస్ట్మన్ కలర్)
* రాజకుమార్ * హేమమాలిని
* వినోద్‌మెహ్రా * రాఖీ
మ్యూజిక్: శంకర్ జైకిషన్

విజయవాడ-అలంకార్‌లో
అందాజ్
* రాజేష్ ఖన్నా, * హేమమాలిని,
* షమ్మీ కపూర్
సంగీతం: శంకర్ జైకిషన్

విజయవాడ-వెంకటేశ్వర
[ఎ. సి.] లో
లల్‌కార్
ధర్మేంద్ర, మాలాసిన్హా,
రాజేంద్రకుమార్.
సంగీతం: కల్యాణ్‌జీఆనంద్‌జీ

రవిశంకర్ పిక్చర్స్‌వారి
మేనకోడలు

జెమినివారి
మంచిరోజులు
వచ్చాయి

ఉషశ్రీవారి
మానవుడు-
దానవుడు

రేపే విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం

అలంకార్ - విజయవాడ
శ్రీలక్ష్మీపిక్చర్‌ప్యాలెస్ - గుంటూరు
నవరంగ్ థియేటర్ - విశాఖపట్నం
శ్రీనివాస మహల్ - నెల్లూరు
మినర్వా టాకీస్ - కాకినాడ
కుమారి పిక్చర్‌ప్యాలెస్ - రాజమండ్రి
వెంకటేశ్వర టాకీస్ - విజయనగరం
శ్రీ కేసరిపిక్చర్‌ప్యాలెస్ - ఏలూరు
వెంకట్రామా టాకీస్ - భీమవరం
మినర్వా టాకీస్ - మచిలీపట్నం
రత్నా టాకీస్ - తెనాలి
వెంకటేశ్వరథియేటర్స్ - గుడివాడ
మురళీ టాకీస్ - శ్రీకాకుళం
వెంకటేశ్వర టాకీస్ - అమలాపురం
డీలక్స్ థియేటర్
పద్మశ్రీ పిక్చర్‌ప్యాలెస్ - తణుకు
ప్రభాత్ టాకీస్ - తాడేపల్లిగూడెం
ప్రతాప్ టాకీస్ - తిరుపతి
రమేష్ థియేటర్ - కడప
అలంకార్ టాకీస్ - కర్నూలు
రఘువీర టాకీస్ - అనంతపురం
సంగమ్ థియేటర్ - బళ్లారి
బసంత్ టాకీస్ - హైదరాబాద్
రీగల్ సినిమా - హైదరాబాద్
అలంకార్ - సికిందరాబాద్
లక్ష్మీ టాకీస్ - వరంగల్
సుందర్ టాకీస్ - ఖమ్మంమెట్టు



ఆంధ్ర యూనివర్సిటీ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, ఆగస్టు 8

[1972 మే, జూన్ లలో ఆంధ్ర యూనివర్సిటీ వారు నిర్వహించిన యం. ఎ; ఎం. ఎస్. సి; ఫైనల్ బి. యల్; బి. ఇ. III; బి. ఇ. II. పరీక్షలలో కృతార్థులైనవారి నెంబరు దిగువ యిస్తున్నాం సం.]

యం. ఏ. డిగ్రీ పరీక్ష

ఆంత్రోపాలజీ

ఫైనల్

ప్రథమ శ్రేణి: 2831 36 37 39 59.

ద్వితీయ శ్రేణి: 2820 30 32 33 34 54 56 57

తృతీయ శ్రేణి: 2855

2822 28 35 38 58 నంబర్ల ఫలితాలు మరియు సోషియల్ ఆంత్రోపాలజీ ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

ఎం. యస్‌సి. డిగ్రీ పరీక్ష

(బ్రాంచి IV జూఆలజీ ఫైనల్ వార్టెబ్రేట్ స్పెషలైజేషన్)

ప్రథమ శ్రేణి: 630 31 32 33 34 35 36 37 38 39 41 నుండి 48

ద్వితీయ శ్రేణి: లేదు

40 నెంబరు ఫలితం తర్వాత ప్రకటించబడును

ఫైనల్ బి. ఎల్. డిగ్రీ పరీక్ష

ప్రథమ శ్రేణి: 233 244

ద్వితీయ శ్రేణి: 221 22 23 25 27 28 29 30 31 34 36 40 42 43 45 49 51 53 54 57 58 59 66 67 68 69 72

డివిజన్ I: లేదు

డివిజన్ II: లేదు

226 32 33 47 48 50 56 61 63 65 70 నంబరు ఫలితాలు తర్వాత ప్రకటించబడును

బి. ఇ. III (ఐయన్‌టి) పరీక్ష

మెకానికల్ ఇంజనీరింగ్

మొత్తం పరీక్ష: 570 80 97 600 24 26 27 28 30 31 33 36 37 41 42 44 45 49 50 52 55 56 57 58 59 60

థియరీ

ఎకనామిక్స్: 559 601 04 11 32 39 48 51 54 62 66

మేథమేటిక్స్ V: 559 602 04 11 14 19 32 39 48 51 54 62 66 67 72

మేథమేటిక్స్ VI: 559 602 11 21 32 39 48 51 54 62 66 69 70

ఫిజిక్స్ III: 559 602 04 11 32 39 48 51 54 62 66 71

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్ అండ్ థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్: 559 604 12 14 16 18 23 66 69

ఫ్లూయిడ్ మెకానిక్స్: 559 602 04 14 32 39 51 54 62 66

అప్లయిడ్ థెర్మోడైనమిక్స్ I: 559 604 19 39 48 51 54 70

ఎలక్ట్రికల్ టెక్నాలజీ: 602 11 17 51 54 62

మెషీన్ డిజైన్ అండ్ డ్రాయింగ్: 559 79 602 04 11 20 21 23 32 39 46 48 51 54 61 62 66 6

ప్రాక్టికల్స్

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్: 559 79 602 04 11 32 39 46 48 51 54 61 62 66

అప్లయిడ్ థెర్మోడైనమిక్స్ I: 559 79 602 04 11 32 39 46 48 51 54 61 62 66 67

ఫ్లూయిడ్ మెకానిక్స్: 559 79 602 04 11 14 21 32 39 46 48 51 54 61 62 66 67

వర్క్‌షాప్ ప్రాక్టీస్ II: 559 79 602 04 11 32 39 46 48 51 54 61 62 66 67

567 605 606 610 622 668-ఎ 670-ఎ ఈ నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడును

564 65 నంబరు ఫలితాలు నిలిపివేయడమైంది

బి. ఇ. II (ఐయన్‌టి) పరీక్ష

మొత్తం పరీక్ష: 51 56 59 66 69 73 74 75 79 82 83 91 96 98 99 102 04 05 07 16 17 23 25 29 33 36 37 39 49 50 61 63 65 66 73 74 224 25 26 30 31 32 34 36 39 41 42 43 44 46 48 52 53 54 55 56 57 59 63 64 67 68 82 83 84 85 87 92 93 94 95 99 301 02 04 06 11.

థియరీ

ఇంగ్లీష్ II: 52 54 57 58 61 63 64 67 72 76 77 80 84 87 88 89 95 97 100 01 03 08 11 12 13 14 19 22 24 27 31 32 35 42 45 46 47 48 52 53 54 55 56 57 58 60 67 68 69 70 72 76 78 80 227 33 37 38 45 49 51 58 65 66 73 76 77 78 80 81 86 89 96 97 98 300 05 07 08 09 13 19 41

మేథమేటిక్స్ III: 52 54 57 58 61 63 64 67 77 84 87 88 89 95 100 01 03 08 12 13 14 19 22 24 27 31 32 35 46 47 48 52 53 55 58 67 68 69 70 83 91 92 96 97 201 02 04 12 13 33 37 38 45 49 51 58 61 65 66 73 76 77 80 81 86 89 96 300 05 07 08 09 13 25 47 51

మేథమేటిక్స్ IV: 52 54 57 58 61 63 64 67 76 77 80 84 87 88 89 95 97 100 01 03 08 11 12 13 14 19 22 24 27 31 32 35 42 45 46 47 48 52 53 57 58 60 67 68 69 70 78 80 205 07 17 20 27 33 37 38 45 49 51 58 61 65 66 73 76 77 80 81 89 96 97 98 305 07 08 09 13 17 28 33 53

ఫిజిక్స్ II: 52 54 57 58 61 63 64 67 72 76 77 80 84 87 88 89 95 97 100 01 03 08 11 12 13 14 19 22 24 27 31 32 35 42 45 46 47 48 52 53 55 56 57 58 60 67 68 69 70 76 78 213 17 33 37 38 45 49 51 61 65 66 73 77 78 80 81 86 89 96 98 305 08 13 29 35 37 38 47

కెమిస్ట్రీ II: 52 54 58 61 63 67 72 76 77 87 88 89 95 97 100 01 03 08 11 19 22 24 32 35 42 45 47 48 52 53 56 60 67 68 69 70 95 208 27 33 37 38 45 49 58 61 65 66 73 76 77 78 80 81 86 96 98 300 05 09 26 30 31 32 34 38 49 51

(ఎ) బిల్డింగ్ డ్రాయింగ్: 52 54 57 58 61 63 64 67 72 76 77 80 84 87 88 89 95 97 100 01 03 08 11 12 13 14 19 22 24 27 31 32 35 42 45 46 47 48 52 53 54 55 56 57 58 60 67 68 69 70 72 76 78 80 227 33 37 38 45 49 51 58 61 65 69 76 77 78 80 81 86 88 89 96 300 05 07 08 09 19 39 43

(బి) మెషీన్ డ్రాయింగ్: 52 57 61 67 72 77 80 84 88 89 97 100 01 03 08 11 12 13 14 19 22 31 42 45 47 48 52 53 54 55 57 58 60 68 69 72 76 80 23 45 49 51 58 61 65 69 76 77 78 86 88 89 96 97 98 300 05 07 08 09

సర్వేయింగ్ I: 52 54 57 58 61 63 67 72 76 77 80 84 87 88 89 95 97 100 101 03 08 11 12 13 14 19 22 24 31 35 42 45 46 47 48 52 53 54 55 56 58 60 67 68 69 70 72 75 80 208 16 27 33 37 38 45 49 51 58 61 65 66 73 76 77 78 80 81 86 88 89 96 97 98 300 05 07 08 09 13 17 19

స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్ అండ్ గ్రాఫిక్ స్టాటిక్స్: 52 54 57 58 63 64 67 72 77 84 87 88 89 95 97 124 31 35 42 45 52 60 70 233 37 38 61 65 66 76 77 78 80 89 300 07 08 09 17 25-ఎ

ఎలిమెంట్స్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్: 52 54 57 58 61 63 67 72 76 77 80 84 87 88 89 95 97 100 01 03 08 11 13 14 19 22 24 31 32 35 42 45 46 47 48 52 53 54 55 56 57 58 60 67 68 69 70 72 76 78 227 33 37 38 45 49 51 58 61 65 69 73 76 77 78 80 81 86 88 89 96 300 05 07 08 09 13 19

ఎలిమెంట్స్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్: 54 57 58 61 63 64 67 80 84 88 89 95 97 100 01 03 08 11 12 13 19 22 31 32 35 45 47 53 64 68 69 70 72 211 13 18 27 33 37 38 45 49 51 58 61 65 66 76 77 78 80 81 86 88 89 96 300 05 08 09 17 19 23 27 42 51 53

ప్రాక్టికల్స్

ఫిజిక్స్ II: 52 54 57 61 63 64 67 76 77 80 84 87 95 97 100 01 03 08 11 12 13 14 19 22 24 31 32 35 42 45 46 47 48 53 54 55 56 57 58 67 68 69 70 76 78 80 227 33 37 38 45 49 51 58 61 65 66 73 76 80 81 86 89 96 98 305 07 08 13 17 19

కెమిస్ట్రీ II: 52 54 57 58 61 64 72 76 77 80 84 87 88 89 95 97 100 01 03 08 11 12 13 14 19 22 24 27 31 32 35 42 45 46 47 48 53 54 55 57 58 60 67 68 69 70 72 76 78 80 227 33 37 38 45 49 51 58 61 65 66 69 73 76 77 78 80 81 86 88 89 96 97 98 300 05 07 08 09 13 17 19

సర్వేయింగ్ I: 52 54 57 58 63 64 67 72 76 77 80 84 87 88 89 95 97 100 01 03 08 11 12 13 14 19 22 24 27 31 32 35 42 45 46 47 48 52 53 54 55 56 57 58 60 67 68 69 70 72 76 78 80 227 33 37 45 49 51 58 61 66 76 77 78 80 86 88 89 96 97 98 300 05 07 08 09 13 17 19

వర్క్‌షాప్ ప్రాక్టీస్: 52 54 57 58 61 63 64 67 72 76 77 80 84 87 88 89 95 97 100 01 03 08 11 12 13 14 19 22 24 27 31 32 35 42 45 నుండి 48 52 నుండి 58 60 67 68 69 70 72 76 78 80 227 33 37 38 45 49 51 58 61 65 66 69 73 76 77 78 80 81 86 88 89 96 97 98 300 05 07 08 09 13 17 19

క్రింది నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

55 60 62 65 68 71 85 86 90 92 93 109 10 18 20 21 34 38 41 43 44 51 62 64 71 81 84 86 87 88 90 93 94 98 99 200 10 14 15 19 21 22 50 310 48 50

లా: ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు ఫారాలు పంపుటకు, ఫీజు చెల్లించుటకు 21-8-72 తేదీ ఆఖరు తేదీగా నిర్ణయించబడినది.

ఆర్థిక, సాంఘిక స్వాతంత్ర్యాల సాధనకు తోడ్పడండి

స్వాతంత్ర్య యోధులకు ఉపరాష్ట్రపతి పిలుపు

న్యూఢిల్లీ, ఆగస్టు 8

ఆర్థిక, సాంఘిక స్వాతంత్ర్య సాధనకై చేస్తున్న పోరాటంలో ప్రభుత్వానికి చేయూత నివ్వవలసిందిగా స్వాతంత్ర్య యోధులకు ఉపరాష్ట్రపతి శ్రీ జి. యస్. పథక్ నేడు పిలుపు యిచ్చారు.

భారత స్వాతంత్ర్య రజతోత్సవాల సందర్భంగా స్వాతంత్ర్య యోధులకు ఢిల్లీ నగర పాలనా వ్యవస్థ ఏర్పాటు చేసిన సన్మానసభలో ఆయన ప్రసంగించారు.

"ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నప్పటికీ అనేక రంగాలలో వెనుకబడి ఉన్నాం. ఎంతో సాధించాం. సాధించవలసిందియింకా ఎంతోవుంది. ఇందుకు ప్రభుత్వానికి ప్రజల పూర్తి సహకారం కావాలి" అని ఆయన అన్నారు.

అంతకుముందు చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ శ్రీ రాధారమణ్ ప్రసంగిస్తూ స్వాతంత్ర్య యోధుల యిబ్బందులను నగరపాలనావ్యవస్థ మనస్సులో వుంచుకొంటుందని అన్నారు. వారికి తగు సహాయం చేయడం గర్వకారణమని అన్నారు.

"సాంఘిక దుర్మతలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో స్వాతంత్ర్య యోధులు మనకు ఉత్తేజాన్ని కల్పించగలరు" అని ఆయన ఉద్ఘాటించారు.

నర్సాపురం టీచర్ల బైఠాయింపు సమ్మె

8 నెలల జీతాల సొమ్ము బకాయి

నర్సాపురం, ఆగస్టు 8

ప. గో. జిల్లా నర్సాపురం మునిసిపల్ టీచర్లు 140 మంది మునిసిపల్ ఆఫీసు ఎదుట ఆగస్టు 8వ తేదీ ఉదయం నుండి బైఠాయింపు సమ్మె ప్రారంభించారు.

25వ స్వాతంత్ర్య దినోత్సవ సన్నాహములలోను కుటుంబ నియంత్రణ కార్యక్రమములోను పాల్గొనవలసిందని మునిసిపల్ కమిషనర్‌గారు టీచర్లను కోరారు.

జీతాల బకాయిలవలన అనేక అప్పులతో దినదినగండంతో బాధపడుతూవున్న టీచర్లు గత్యంతరంలేక ఈ "బైఠాయింపు సమ్మె" కార్యక్రమం చేపట్టవలసి వచ్చిందని కార్యాచరణ కమిటీ కన్వీనర్ శ్రీ ఎస్. సూర్యనారాయణగారు తెలియజేశారు.

1972 ఏప్రిల్, మే, జూన్, జూలై నెలల జీతములు 1971 రాష్ట్రవ్యాపిత సమ్మె సందర్భమున 56 రోజుల జీతములు ఇంక్రిమెంటుబాకీలు, మరొక రెండు నెలల జీతముల బాకీ సొమ్ము. మొత్తం 8 నెలల జీతముల సొమ్ము బకాయివున్నది.

ఈ "బైఠాయింపు సమ్మె" ప్రతిరోజు మునిసిపల్ ఆఫీసు వద్ద జరపడానికి కార్యాచరణ కమిటీ నిర్ణయించింది.

టీచర్ల జీతాల సమస్య శాశ్వతంగా పరిష్కారానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతూ పట్టణ కాంగ్రెసు సంఘం వారు టెలిగ్రామ్ ఇచ్చారు.

పార్టీలన్నీ [illegible] పట్టణ పౌరులు [illegible] తెలుపుతున్నారు.

కడప జిల్లా అభ్యుదయ రచయితల సభ

కడప, ఆగస్టు 9

కడప జిల్లా అభ్యుదయ రచయితల సంఘ ప్రథమ మహాసభ ఈ నెల 10వ తేదీ సాయంత్రం కడప వివేకానంద అడిటోరియంలో జరుగుతుంది.

శ్రీ రాచమల్లు రామచంద్రారెడ్డి సభకు అధ్యక్షత వహిస్తారు.

కేంద్ర సాయానికై భగవంతరావు విజ్ఞప్తి

సాగర్ కాల్వ త్రవ్వకానికి

గుంటూరు, ఆగస్టు 8

అగ్నిగుండాల వరకు నాగార్జున సాగర్ ఎడమ కాల్వ త్రవ్వకాన్ని పూర్తి చేసేందుకు అదనంగా కోటి రూపాయలు కేటాయించవలసిందిగా కేంద్రానికి ఆర్థిక మంత్రి శ్రీ భగవంతరావు నేడు విజ్ఞప్తి చేశారు.

వినుకొండ తాలూకాలో తీవ్రమైన కరువు పరిస్థితుల నెదుర్కొనేందుకు కాలువ త్రవ్వకం పూర్తిచేయుటం చాలఅవసరమని విలేకరులతో మాట్లాడుతూ శ్రీ భగవంతరావు అన్నారు.

అగ్నిగుండాల రాగిగనుల ప్రాజెక్టు త్వరితంగా అభివృద్ధి చెందేందుకు, వినుకొండ పట్టణానికి మంచినీటివసతి కల్పించేందుకు సాగర్‌జలాలు అవసరమని తెలియచేశారు.

నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతం లోకలైజేషన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని ప్రకటించారు.

జిల్లాలో కరువు పరిస్థితిపై శ్రీ భగవంతరావు కలెక్టర్‌తో సంప్రదించారు. చౌకడిపోలు ఎక్కువగా ఏర్పాటు చేయవలసిందిగా, గ్రామాలలో వెంటనే కరువు పనులు ప్రారంభించవలసిందిగా కలెక్టర్‌కు శ్రీ భగవంతరావు సూచించారు.

ఏజంట్లు కావలెను

ఈ క్రింది సెంటర్లలో తమ స్వంత బాధ్యతపై విశాలాంధ్ర దినపత్రిక విక్రయించుటకు ఏజంట్లు కావలెను

1) సామర్లకోట — తూర్పుగోదావరిజిల్లా
2) ద్రాక్షారం — "
3) ఏలేశ్వరం — "
4) జగ్గంపేట — "
5) ఆలమూరు — "
6) అంగర — "
7 అన్నవరం — "
8) కత్తిపూడి — "

వివరములకు:

మేనేజరు
విశాలాంధ్ర
విజయవాడ — 4

మిలిటరీ ఇంజనీర్ సర్వీసులు

గోల్కొండ వద్ద ఒక ఫీల్డు వర్క్‌షాపుకు చెందిన జె సి ఒ లు/ ఒ ఆర్ లు/ యన్. సి యస్ ఇ. లకు నివాసవసతి ఏర్పాటు చేయుటకు టెండరు ఫారములు జారీ చేయుటకు దరఖాస్తులు కమాండర్ వర్క్స్ ఇంజనీర్స్ హెడ్‌క్వార్టర్స్, సికింద్రాబాదు-3 వారిచే 17-8-1972 వరకు కోరబడుచున్నవి. ఎస్టిమేషన్ మొత్తం రు 6.22 లక్షలు. వివరాలకు 9-8-1972 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp—683 (527)/72.





ఎందుకంటే, తెగుళ్ళు, క్రిమికీటకాదులు మీ పంటను పాడుచేసి ఊహించరాని నష్టం కలిగించే ముందే, మీ పంట రక్షణకు కావలసిన ముఖ్యావసరాలను థైమెట్ 10-జి సాధ్యం చేయగలదు గనుక.

థైమెట్ 10-జి క్రమమైన స్పర్శలో ఉధృతపరచగల అసాధారణ సంయోగ చర్యతో ఎంతో కాలం అవిచ్ఛిన్నంగా నిలవగలిగే శక్తివంతమైన త్రివిధ రక్షణ సమకూరుస్తుంది. అందువల్లే థైమెట్ 10-జి ఒక్కసారి చల్లితే చాలు, సామాన్య క్రిమిసంహారిణులు ఎన్నోసార్లు చల్లిన ఫలితాల్ని అందచేస్తుంది.

దాని సక్రమమైన చర్యవలన, థైమెట్ 10-జి గాలిపాటు వలన మార్పుచెందదు మరియు పరిపూర్ణంగా పెరిగిన మొక్కలకు ఏమాత్రం హానికలిగించదు. సుమారు 60 దేశాలలో ఫలితాలను సాధించిన థైమెట్ 10-జి ప్రతి వ్యవసాయదారుడు ఎదుర్కొనే తెగుళ్ళ సమస్యలకు మితవ్యయంతో లభ్యమయే పరిష్కారం.

సయానమిడ్ ప్రపంచమంతా వ్యవసాయ వ్యవస్థకు సేవచేస్తోంది.

వ్యవసాయ విభాగం:
సయానమిడ్ ఇండియా లిమిటెడ్,
పి. ఒ. బాక్స్ నెం. 9109, బొంబాయి-26.

CYANAMID

ప్రపంచమంతా వ్యవసాయరంగానికి సేవచేస్తుం!



ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు:

ఇన్‌ఫర్ ఏజెన్సీస్, 3-5 922, హైదర్‌గూడ, హైదరాబాద్-1.
రామమోహన్ ఎంటర్‌ప్రైజెస్, పోస్టుబాక్సు నెం 384. ఏలూరురోడ్ విజయవాడ-2.

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్ వి. వెంకటేశ్వరరావు. ఎడిటర్ సి. రాఘవాచారి ముద్రణ స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్ విజయవాడ-4 R. No. 1138/57